ఉపనిషత్తులు

ఉపనిషత్ పాటములు

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org　Mobile App: Free Gurukul　email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul　Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి.

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఉపనిషత్సారములు

Lessons From The Upanishads

తొలిపలుకు

శ్రీ వినోబా భావే

గ్రంథకర్త:

అయ్యదేవర కాళేశ్వరరావు

వెల రు. 1—0—0

విషయసూచిక

ప్రథమ పాఠము	సత్యాన్వేషణము
రెండవ ,,	సృష్టికి కారణము
మూడవ ,,	పరమాత్మ
నాలుగవ ,,	జీవాత్మ
అయిదవ ,,	పరమాత్మను పొందుట
ఆరవ ,,	మానవధర్మములు
మొదటి అనుబంధము	స్త్రీల యున్నతస్థితి
రెండవ ,,	పాతంక్వర్ణములు

శాంతిమంత్రము

హరిః ఓం

అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ

బృహదారణ్యక. 1 అ. 3 బ్రా 28 మం.

ఓ పరమేశ్వరా! నన్ను అసత్యమునుండి సత్యమునకు, అంధకారము (అజ్ఞానము) నుండి వెలుతురు (జ్ఞానము) లోనికి, మరణమునుండి శాశ్వతానందమయ జీవనమునకు గొనిపొమ్ము.

O Lord, Lead me from Untruth to Truth,
From ignorance to Knowledge and
From death to Eternal Bliss.

ఉపనిషత్సారములు

మొదటి పాఠము

సత్యాన్వేషణము

(The search for Truth)

పా॥ ౬౦.

1. బ్రహ్మవాదినో వదన్తి
కిం కారణం బ్రహ్మ కుతః స్మ జాతాః
జీవామ కేన క్వచ సంప్రతిష్ఠా
అధిష్ఠితాః కేన సుఖేతరేషు
వర్తామహే బ్రహ్మవిదో వ్యవస్థామ్.

శ్వేతాశ్వతరోపనిషత్. ప్రథమాధ్యాయః 1.

సత్యాన్వేషులగువారు కొందరు గూడి తమలోతాము ఇట్టుల చర్చించిరి. ఈమహాసృష్టికి కారణమేమి? ఎచటనుండి ఎందుకు మనము పుట్టినాము? దేనివలన మనము బ్రతుకుచున్నాము? తుదకు మనకు విశ్రాంతిస్థల మెక్కడ? మన సుఖదుఃఖములన్నియు ఎవరివలన, లేక దేనివలన నిర్ణయింపబడు చున్నవి? ఏ శాసనములు మనలను నడపుచున్నవి? పరబ్రహ్మ మని చెప్పుదురే, అది ఎట్టిది?

Seekers of truth discuss among themselves-what is the cause of this creation? Whence are we born? Why do we live? Where is our final rest? Under whose or what laws are we subject to happiness and misery? What laws are controlling us? Some say, it is Parabrahma. Is it the cause? What is its nature?

[వ్యా:— మన చుట్టునున్న విశ్వము అనంతముగా నున్నది. ఈ విశ్వమునందు మానవుడు అణువువలె నున్నాడు.

కాలము అనంతమైనది. దీనిలో ఏ మనుజుడును నూరు సంవత్స రములకన్న జీవించుటలేదు. జన్మించిన ప్రతిమనుజునికిని జంతువునకును మరణము తప్పదు. గనుక ఈ అద్భుతమై అనంతమైన మహాసృష్టికి కారణమేమి? మానవు డెటుల జీవించుచున్నాడు? మరణించిన పిమ్మట స్థితి ఏమి? మొదలై పై సత్యాన్వేషుల ప్రశ్నలే ఆలోచనకలవారందరును వేసికొ యున్నారు. ఈ ప్రశ్నలకు సహేతుకమైన సత్యమైన జవా లను ఇచ్చునవే ఉపనిషత్తులు.]

2. కాలః స్వభావో నియతి ర్యదృచ్ఛా
భూతాని యోనిః పురుష ఇతి చిన్త్యా
సంయోగ ఏషాం నత్వాత్మభావా
దాత్మాప్యనీశః సుఖదుఃఖహేతోః॥

శ్వేతాశ్వతర. ప్రథమ.

కాలము, స్వభావము, శాసనము, అదృష్టము, పదార్థము, భౌతికశక్తి, తెలివి - ఇవిగాని, వీటియొక్క యికగాని ఈ మహాసృష్టికి కారణము కాదు. పైన చె బడిన ప్రతిదానియొక్క స్వభావమును బట్టియు, పుట్టుక బట్టియు సృష్టికి కారణము కాగల అర్హత దానికి లేదు మనుష్యునిలోనున్న జీవాత్మకూడ సుఖదుఃఖములకు లో యుండి స్వాతంత్ర్యము లేనిదై యున్నందున సృష్టినిచేయు స ర్థత కలదికాదు, అని వారు నిర్ణయించిరి.

They came to the conclusion that Time, Nature, La Chance, Matter, Energy, Intelligence-neither these nor a com bination of these can bear examination, because of th own nature and origin. The self (Individual Self) also is

it to be the cause of the creation, itself not being a free agent nd being under the sway of happiness and misery.

3. తే ధ్యానయోగానుగతా అపశ్యన్
దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢామ్
యః కారణాని నిఖిలాని తాని
కాలాత్మయుక్తాన్యధితిష్ఠత్యేకః॥

శ్వేతాశ్వతర. ప్రథమ. ౩.

(చర్చ సలిపి బాగుగా యోచించి తుదకు) ధ్యాన యోగము గావించి మరియొక విధమున పూర్తిగ తెలియక దాగియుండెడి సత్యమును తమ ఆత్మశక్తివలన కనుగొనిరి. ఆ కనుగొనినది యేమనగా - అద్వితీయుడై జ్ఞానమునకు స్థానమై పైన చెప్పబడిన కాలము, స్వభావము, జీవాత్మ మొదలగు వాటి కన్నిటికి నియామకుడై యున్న పరమాత్మ ఈ సృష్టికి కారణమని కనుగొనిరి.

(After full discussion and consideration) they practised Dhyaanayoga (concentrated meditation) and discovered the truth, which could not be fully known by any other method, by self intuition and power of Self. They realised that it is Paramaalhma, who is one without a second, who is the seat of intelligence and wisdom and who controls all the above mentioned causes beginning with time and ending with individual soul, that is the cause of this creation.

4 ఈ విధముగనే సుకేశుడు, సత్యకాము, గార్గ్య, కౌసల్య, భార్గవ, కబంధి అను సత్యాన్వేషులు బయలుదేరి జ్ఞానమును పొందుటకు పిప్పలాదఋషివద్దకు వచ్చి అడుగగా, ఆయన వారినందరిని మరి యొక సంవత్సరము బ్రహ్మచర్యవ్రత మనుష్ఠించి పిదప వారికి కావలసిన ప్రశ్నల నడుగవచ్చునని

చెప్పెను. వారటులనే మరియొక సంవత్సరము బ్రహ్మచర్య వ్రతమును చక్కగా ననుష్ఠించి, సృష్టికి కారణమును గూర్చియు, పరబ్రహ్మమును గూర్చియు ప్రశ్నల నడిగిరి. వా రడిగిన ప్రశ్నలును ఆ పిప్పలాదఋషి వారికి యిచ్చిన సమాధానములును, ప్రశ్నోపనిషత్తయి యున్నవి.

ప్రశ్న. ప్రథమ. 1

Similarly Sukesan, Gaargya, Kowsalya, Bhaargava, and Kavandhin-all these devoted to the discovery of Truth approached the adorable Rishi Pippalada, and requested him to explain to them about the cause of creation and about Parabrahma. The Rishi asked all of them to pass another year of Brahmacharya and then ask any question which they liked. Accordingly they observed one year of Brahmacharya again and approached him with all their questions to find out the Truth. Their questions and his answers constitute the Prasnopanishad.

5. ఛాందోగ్యోపనిషత్తుయొక్క అష్టమ ప్రపాఠకములో దేవేంద్రుడు బ్రహ్మజ్ఞానమును పొందుటకై చతుర్ముఖబ్రహ్మవద్దకు పోయినట్లును చతుర్ముఖబ్రహ్మ మొదటి పర్యాయము 32 సంవత్సరములు బ్రహ్మచర్యవ్రతము ఇంద్రునిచే అనుష్ఠింపజేసి కొంతభాగ ముపదేశించినట్లును మరల 32 సంవత్సరములు బ్రహ్మచర్యవ్రత మనుష్ఠింపజేసి మరికొంతభాగ ముపదేశించినట్లును, మూడవ పర్యాయము 5 సంవత్సరములు ఇంద్రునిచేత బ్రహ్మచర్యవ్రత మనుష్ఠింపజేసి పూర్తిగా బ్రహ్మవిద్యయొక్క రహస్యము నతనికి బోధించెననియు చెప్పబడియున్నది. ఇందువలన ఉపనిషత్తులలోని సత్యములను ఎంత కష్టపడినమీదట, ఎంతకఠినమైన నియమములను జరిపి, ఆత్మశక్తిని విజృంభింపజేసినమీదట కనుగొనిరో తేటతెల్లమగుచున్నది.

6. [పై విధముననే నచికేతుడు యమధర్మరాజును ప్రశ్నించెను]

యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే
ఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే
ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహం
వరాణామేష వరస్తృతీయః॥

కఠోపనిషత్, ప్రథమాధ్యాయం. ప్రథమవల్లి. 20

మనుష్యుడు మరణించిన పిదప అతని ఆత్మ (జీవాత్మ) చావకుండునని కొందరును, శరీరముతోనే అంతయు నశించును గాని వేరు ఆత్మ అనునది మిగిలియుండదని మరి కొందరును, చెప్పెదరు. ఈ సందేహనివృత్తి నాకు చేయవలసినది. నేను దీనిని తెలిసికొనగోరుచున్నాను. నీవు నాకిత్తునన్న వరములలో ఇది ఆఖరు వరముగా భావించి నాకు ఈ విషయమైన సత్యము బోధించుము, అని నచికేతుడు యమధర్మరాజు నడిగెను.

(Similarly Nachiketa asked Yama thus.)

When man dies, there is this doubt, Some say "He exists afterwards also". Some others say "He does not." This I desire to know, namely, whether his Soul continues to exist after the death of the body. Please instruct me about this. This is my final boon that you promised to grant me.

7. ఈ ప్రశ్న ఆలోచన గలవారందరును వేయు ప్రశ్నయే. ఇందుకు

"నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే"

కఠ. ప్రథమ. ద్వితీయ. 18

మనుష్యుని శరీరము చంపబడినను లోపలి జీవాత్మ చంపబడదు. ఆ జీవాత్మ శరీరమును వదలిపోవుటయే శరీరము:

నకు మరణము. జీవాత్మ ఎల్లప్పుడును ఉండునది, శాశ్వ
మైనది, సనాతనమైనది, అని యమధర్మరాజు జవాబు
చెప్పెను.

Yama replied as follows:—

Even when the body is destroyed, the Soul which i eternal, everlasting, and ancient does not die. Death onl pertains to the body but not to the Jeevatma (individual Sou within. When the Soul leaves the body, the body dies.

8. ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు
బుద్ధింతు సారథిం విద్ధి, మనః ప్రగ్రహమేవచ.

కఠ. ప్ర. తృ.

(ఈజీవయాత్ర చేయుటలో) శరీరము అను రథము
మీద జీవాత్మ అను రథికుడు ఎక్కి ఇంద్రియములనెడి గుఱ్ఱ
ములను రథమునకు కట్టి తన మనస్సనెడి పగ్గముతో వాటి
లాగుచు తనబుద్ధి అనెడి సారథితో రథమును తోలించు
చున్నాడు, అని తెలిసికొనవలెను (అని యమధర్మరాజు జవాబు
చెప్పెను.)

Know that the (Jeevatma) soul is the master of the chari and sits within it and that the body is the chariot (in th soul's pilgrimage of life). He uses his own intellect as th driver of the chariot and his own mind as the rein (th directs and controls the senses which are the horses of th chariot)

[వరా:— ఈ జీవాత్మనుగూర్చి విపులముగ 4
పాఠములో చెప్పెదము. సృష్టినిగూర్చి ఉపనిషత్తులు ఏమి
చెప్పుచున్నవో తెలిసికొందము.]

రెండవ పాఠము

సృష్టికి కారణము

(The cause of the creation)

హరిః ఓం

1. ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ ।
నాన్యత్కించన మిషత్, స ఈక్షత లోకాన్నుసృజా ఇతి॥
[ఐతరేయోపనిషత్, ప్రథమ అధ్యాయము, ప్రథమఖండము. 1]
స ఇమాఁల్లోకా నసృజత [డిటో 2]

సృష్టికి పూర్వము ఇది యావత్తు ఒక్కడైన పరమాత్మ లో నుండెను. ఆ పరమాత్మకన్న వేరేమియు లేకుండెను. ఆయన లోకములను సృష్టిచేయ సంకల్పించెను.

ఆయన ఈలోకములను అన్నిటిని సృష్టించెను.

Before creation, this whole was (in) Paramatma who was one without a second. There was nothing else. He desired to create the worlds.

He created all these worlds.

[వరా:—ఆకాశమున కనబడు అనేక సహస్ర సంఖ్య గల నక్షత్రము లన్నియు లోకములే. మన భూమిచుట్టు తిరుగుచున్న చంద్రుడు భూమికి రెండులక్షల ముప్పది తొమ్మిదివే మైళ్ళదూరమున నున్నాడు. మన భూమి సంవత్సరమున కొక సారి దేనిచుట్టు తిరిగివచ్చుచున్నదో, ఆ సూర్యుడు (సూర్య గోళము) భూమికి తొమ్మిదికోట్ల యేబదిలక్షల మైళ్ళ దూరమున నున్నాడు. ఇవి మనకు చాల సమీపమున నున్న గోళములు. మనకు కనపడు నక్షత్రములు మనకు లెక్కపెట్ట నలవి

కానంత దూరమున నున్నవి. కొన్ని నక్షత్రములు సూర్యు కన్న నూరు రెట్లు పెద్దవి. ఒక్కొక్క నక్షత్రముల గుం యొక్క వెలుతురు సూర్యుని వెలుతురుకన్న మూడులక్ష రెట్లున్నది. వాటిలో దేనికదక (గతు)లు చాలకి గలవు. వే కిని ప్రత్యేక ఆధారములు లేకుండ ఆకాశములో నిలచి తమ తమ గతులను నిర్వహించుచున్నవి. ఇందువలన, ఈ మహ విశ్వము ఎంత అనంతమైనదో, దీనియొక్క సృష్టికర్త ఎ అనంతశక్తి, అనంతజ్ఞానము కలవాడో మనకు గోచరించగలదు.

2. అసద్వా - ఇదమగ్ర ఆసీత్, తతో వై సదజాయత,
తదాత్మానగ్ం స్వయమకురుత.

తైత్తిరీయోపనిషత్. బ్రహ్మవల్లి. సప్తమ.

ఈ స్థూలరూపమగు చేతనాచేతనజగత్తు సృష్టి పూర్వము అవ్యక్తముగ, అనగ నామరూపభేదములు లే బ్రహ్మములో నుండెను. ఆ పరమాత్మనుండియే ఈ వ్యక్త మైన ప్రపంచము పుట్టెను. పరమాత్మ స్వయముగ తన నుండియే ఈ సృష్టిని చేసెను.

In the beginning this was non-Being i. e. without name nd form. From Paramaatma verily this universe with mani old forms and names was born. Paramatma created all this rom Himself.

3. స్వయంభూః......... ఈశావాస్య ఉపనిషత్ 8
ఆయనను ఎవరు సృష్టించలేదు. ఆయన స్వయంభువు

He is Self existant.

[వరా:— ఉపనిషత్తులకు శ్రీ వేదవ్యాసుల వా వ్యాఖ్యానమని చెప్పదగిన బ్రహ్మసూత్రములలో నిటులున్నది.

'ఆత్మకృతేః పరిణామాత్.' బ్రహ్మసూత్రములు 1-4-26.

అనగ పరమాత్మ తానే సృష్టిగా మార్పును జెంది ఈ సృష్టిని చేసెను. (సృష్టిని చేసిన నిమిత్తకారణమే కాకుండ సృష్టికి ఉపాదానకారణము కూడ భగవంతుడే అయి యున్నాడు.)]

4. పూర్ణమదః పూర్ణమిదం, పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమేవావశిష్యతే.

బృహదారణ్య. 5-1-1

పరమాత్మ అనంతమైనది. (సృష్టి) విశ్వము అనంత మైనది. అనంతమైన పరమాత్మలోనుండి అనంతమైన విశ్వము వచ్చినది. మిగిలినది కూడ అనంతమే.

Paramaatma is Infinite. The Universe is Infinite. From the infinite Paramaatma the Infinite Universe has emanated. What remains also is Infinite.

5. యథోర్ణనాభి స్సృజతే గృహ్ణతే చ
తథాక్షరాత్సంభవతీహ విశ్వం

ముండకోపనిషత్, ప్రథమ ముండకం-ప్రథమ ఖండః.

ఏవిధముగా సాలెపురుగు తనలోపలనుండి తంతు వులను (దారములను) సృజించుచున్నదో మరల వాటిని తన లోపలికి గుంజుకొనుచున్నదో, అవిధముగానే నాశరహితమైన పరమాత్మయందుండి ఈ నిఖిలజగత్తు పుట్టుచున్నది.

As the spider creates (projects) threads of silk from within itself and takes them back again unto itself, so from the imperishable Paramaatma, the Universe comes out.

6. తదేతత్సత్యం

యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులింగాః
సహస్రశః ప్రభవన్తే సరూపాః
తథాఽక్షరా ద్వివిధా సోమ్య భావాః
ప్రజాయన్తే తత్ర చైవాపియన్తి.

ముండక. ద్వితీయముండకము. ప్రథమఖండం. 1.

ఈ విషయము సత్యము ఏప్రకారము బాగుగా మండుచున్న అగ్నినుండి దానితో సమానరూపముగల నిప్పు రవ్వలు వేలకొలది పుట్టుచున్నవో అవిధముగానే నాశరహిత మైన పరమాత్మనుండి వివిధములగు జీవులు పుట్టుచున్నవి మరల ఆ పరమాత్మనే చేరుచున్నవి.

This is the truth. As from a blazing fire thousands of sparks, similar to it in form spring out, so my young friend, manifold beings originate from the Imperishable Paramatma and they verily go back into Him again.

7. యతో వా ఇమాని భూతాని జాయన్తే
యేన జాతాని జీవన్తి
యత్ప్రయన్త్యభిసంవిశన్తి
తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి.

తైత్తిరీయోపనిషత్. భృగువల్లి ప్ర.

ఈ భూతములన్నియు దేనినుండి పుట్టుచున్నవో, పుట్టి నవి దేనివలన జీవించుచున్నవో, లయమునుపొంది మరల దేనిని ప్రవేశించుచున్నవో దానినిగూర్చి తెలుసుకొనుము. అదియే పరబ్రహ్మము.

Seek to know that from which all beings here are born having been born by which they remain alive and into which on departing they enter - That is Paramaatma.

8. సన్మూలాః సోమ్యేమాః స్సర్వాః ప్రజా
స్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః.

ఛాందోగ్యోపనిషత్, షష్ఠ, అష్టమ 6

ఈ సమస్త చేతనాచేతనసృష్టి పరమాత్మయే కారణముగా గలది. ఆ పరమాత్మయే ఆధారముగా గలది. ఆ పరమాత్మయందే లయస్థితిగలది.

All this Universe has Paramaatma as its cause and support. It dissolves again unto Him.

9. ఏకో హి రుద్రో న ద్వితీయాయ తస్థు
ర్య ఇమాంల్లోకా నీశత ఈశనీభిః
ప్రత్యఙ్ జనా స్తిష్ఠతి సఞ్చుకోచా న్తకాలే
సంసృజ్య విశ్వా భువనాని గోపాః.

శ్వేతాశ్వతర. 3 వ అధ్యాయం. 2

ఎవరైతే ఈ లోకములను తన సర్వశక్తిత్వమువలన సంరక్షించుచు నడుపుచున్నాడో, అట్టి రుద్రుడు (పరమేశ్వరుడు) ఒక్కడే. అనగ అద్వితీయుడు. అట్టివాడు రెండవవా డెవడును లేడు. మానవులారా! మీలో ప్రతివాని హృదయమునందును ఆయన ఉన్నాడు. ఆయన ఈ సర్వలోకములను తనలోనుండి బయటికి తీసి రక్షించుచు తుదకు వాటి నశింపచేసి మరల తనలోనికి గుంజుకొనును.

He who protects and controls the worlds by his own powers, He — Rudra (Supreme Soul) is indeed one only. There is no one beside him who can make Him the second. O! men! He is present inside the hearts of every one of you. After projecting and maintaining all the worlds, He again withdraws them unto Himself.

10. ఐతదాత్మ్య మిదగ్ సర్వం
తత్సత్యగ్ స ఆత్మా.

ఛాందోగ్య; షష్ఠ, అష్టమ 7

ఈ సమస్త జగత్తు ఆ పరమాత్మయే ఆత్మగా గలది. ఈ విషయము సత్యము. ఆ పరమాత్మ ఈ సర్వవిశ్వమునకు ఆత్మ.

The whole Universe has Paramaatma as its Soul. This is the Truth. Paramaatma is the Soul of all this Universe.

11. మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంచ మహేశ్వరం
తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్.

శ్వేతాశ్వతర. 4 అధ్యాయం. 10

మాయ అనునది ప్రకృతియే యని తెలుసుకొనుము. మాయకు ప్రభువు పరమేశ్వరుడే నని తెలిసికొనుము. ఆయనలో భాగమైన జీవసంఘముతో ఈ సృష్టి యావత్తు నిండి యున్నది.

Know then that Maaya is the same as Prakriti and know at the great God is its Lord. The whole creation is filled by eevas (Individual Souls) who are part of Him.

[వి:— ఈ మహావిశ్వమునందు పరమేశ్వరుడు, అసంఖ్యాకములగు జీవాత్మలు, ప్రకృతి అనగా జడప్రపంచము అను మూడు తత్త్వములు కనబడుచున్నవి. ఈమూటి సంబంధమును తెలిసికొనుటయే జ్ఞానము. పై మంత్రముల అర్థమేమనగా, ప్రకృతి జీవాత్మలు కలిసిన విశ్వమునకు పరమేశ్వరుడు ఆత్మగా నున్నాడు. ప్రకృతి జీవాత్మలు కలిసిన విశ్వము పరమేశ్వరునికి శరీరముగ నున్నది. మానవశరీరమునకు జీవాత్మ

ఎటుల ఆత్మగా నున్నాడో, అటులనే ప్రకృతిజీవులు కలిసిన విశ్వమునకు పరమాత్మ ఆత్మగా నున్నాడు. పరమాత్మ ఈ విశ్వములోని ప్రతిభాగమునందును వ్యాపించియుండి మానవుని హృదయములోకూడ నున్నాడు. ప్రకృతికి మాయ యనికూడ పేరు. జగత్తుయొక్క సృష్టి, మరల దాని లయము మరల సృష్టి, మరల లయము, ఎల్లప్పుడును జరుగుచునే యుండును.]

12. య ఏకో జాలవా నీశత ఈశనీభిః
సర్వాం ల్లోకా నీశత ఈశనీభిః
య ఏవైక ఉద్భవే సంభవే చ
య ఏతద్ విదు రమృతాస్తే భవన్తి.

శ్వేతాశ్వతర. 3 వ అధ్యాయం. 1.

ఆయన సృష్టిలయకాలములయందు ఒక్కడుగనే యుండును. తనయొక్క అనిర్వచనీయమైన శక్తివలన ఈ సృష్టికర్తకును ప్రభువుగ నున్నాడు. ఆయనయే ఈలోకముల న్నిటిని రక్షించుచు వాటిలో పని చేయుచున్న శక్తుల నన్నిటిని, శాసనముల నన్నింటిని నడుపుచున్నాడు. ఆయనను తెలిసికొన్నవారు అమృతత్వమును పొందుదురు.

It is the self same one, who exists alone at the time of creation and dissolution of the Universe, and who assumes manifold powers and appears as the Divine Lord by virtue of His inscrutable power. He it is that protects all the worlds and controls all the various forces working therein. Those who realise this Being become immortal.

మొదటి పాఠము

పరమాత్మ (God)

i

సర్వవ్యాపి (Omnipresent)

1. ఈశావాస్య మిదగ్ం సర్వం
   యత్కించ జగత్యాం జగత్. ఈశావాస్య

ఈ మారిపోవుచుండెడి సర్వజగత్తు, దానికి నియా కుడును ప్రభువును అయిన ఈశ్వరునిచేత వ్యాపింప యున్నది. జగత్తుయొక్క ప్రతి చిన్నభాగముకూడ అయ వ్యాపించబడి యున్నది.

This whole changing universe is pervaded by Es who is its Lord and controller, and every small part of pervaded by Him.

2. తదన్తరస్య సర్వస్య, తదు సర్వస్యాస్య బాహ్యతః
   ఈశావా

ఈశ్వరుడు ఈ సమస్తజగత్తునకును లోపలను వె లను వ్యాపించి యున్నాడు.

Eswara pervades both inside as well as outside creation.

3. బ్రహ్మైవేద మమృతం పురస్తా
   ద్బ్రహ్మ పశ్చాద్ బ్రహ్మ దక్షిణతశ్చోత్తరేణ
   అధశ్చోర్ధ్వం చ ప్రసృతం
   బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠం. ముండక ద్వి.

Verily all this is Immortal Brahman. He is in fr us, behind us, on our right side, on our left side, bel and above us. He exists everywhere. The Supreme Lor vardes this whole universe.

నాశరహితమగు పరమాత్మ మనకు ఎదురుగాను, వెనుకను, కుడిప్రక్కను, ఎడమప్రక్కను, క్రిందివైపునను పైవైపునను అన్నివైపులను వ్యాపించియున్నది. ఈజగత్తు సర్వమును పరమాత్మమయమై యున్నది.

12

మానవుని హృదయములోకూడ నున్నాడు.

He also exists in the heart of man.

4. ఏకోవశీ సర్వభూతాన్తరాత్మా
ఏకం రూపం బహుధా యః కరోతి
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరా
స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషాం.

కఠ. ద్వి. ద్వి. 12

అనమానుడును సర్వజగత్తును తన అధికారముక్రింద (వశమందు) గలవాడును, సర్వభూతములకును అంతరాత్మగా నున్నవాడును అగు ఏ పరమాత్మ ఒక్కరూపమును అనేక నామరూపభేదములు గలదానినిగా చేయుచున్నాడో, అట్టి పరమాత్మను తమ ఆత్మయందు వసించుచున్నటుల చూచెడి జ్ఞానులకు శాశ్వతసుఖము కలదు. ఇతరులకు కలుగదు.

The one without the second, the ruler of the universe, the soul of the creation, who makes his one form mainfold— Him the wise men (devotees) percieve as indwelling in their own selves (souls) and to them belongs eternal happiness (bliss) and to none else.

5. నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానా
మేకో బహూనాం యో విదధాతి కామాన్

తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరా
స్తేషాం శాన్తి శ్శాశ్వతీ నేతరేషామ్.

కఠ. ద్వి. ద్వి. 13.

శాశ్వతుడును జ్ఞానమునకు స్థానమును ఒక్కడును అగు పరమేశ్వరుడే అందరియొక్క (న్యాయమైన) కోరికలను తీర్చుచున్నాడు. ఆయనను తమ ఆత్మలయందు వసించుచున్నటుల ఏభక్తులు చూచుచున్నారో వారికే శాంతికలుగును. ఇతరులకు కలుగదు.

He, the one enternal Being and the seat of Intelligence, who though one fulfils the (proper) desires of all – Him the wise men (devotees) perceive as indwelling in their own selves (Souls) and to them belongs eternal peace and to none else.

6. అపి సన్నిహితం గుహాచరం
నామ మహత్పదం

ముణ్డక. ద్వి. ద్వి. 1

ఆ పరబ్రహ్మము యోగులకు (భక్తులకు) ప్రత్యక్షమైనది. హృదయగుహయం దున్నదగుటచే మిక్కిలి సమీపమున నున్నది. సుప్రసిద్ధమై మహత్తరమైనది. సర్వమునకాధారమైనది.

Parabrahma is realised by (Yogis) devotees. He is very close, being in the cavity of the heart of men. He is glorious and is the support of the universe.

[ప్ర:—"ఈశ్వరుని ఆరాధించుటకు మక్కాకుగాని కాశికిగాని యేల పోవలెను. నీహృదయగుహయందుండు వానినే నీవు ఆరాధించుము" అని భక్తాగ్రేసరుడగు కబీరు బోధించి హిందూముసల్మానుభేదములు కల్పితములని ప్రక

టించెను. ప్రతివాని హృదయగుహాయందును ఈశ్వరు డున్నందున మానవులలో నెక్కువవారని, తక్కువవారని భేదము లుండజాలవు. సమస్త మానవులును సమానులు, సోదరులు]

iii

విజ్ఞానఘనుడు (Intelligence)

7. ఏవం వా అరఇదం మహద్భూత మనన్త
మపారం విజ్ఞానఘన ఏవ.

బృహదారణ్యక. 2-4-12.

ఈ మహా అపారమైన అనంతమైన సత్యస్వరూపుడు విజ్ఞానఘనుడై యున్నాడు.

This great endless Infinite Reality is but pure Intelligence

సర్వజ్ఞుడు (Omniscient)

8. ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽన్తర్యామ్యేష
యోనిః సర్వస్య ప్రభవాప్యయౌహి భూతానాం.

మాండూక్య

ఈ పరమేశ్వరుడే సర్వమునకు నియామకుడు. ఇతడు సర్వజ్ఞుడు, సర్వము తెలిసినవాడు. ఇతడు యావత్తు విశ్వమునందు వ్యాపించి యున్నాడు. సర్వజగత్తునకు ఉత్పత్తిస్థానము. సర్వభూతముల సృష్టికిని, లయమునకును కారకుడు.

This is the Lord and controller of all. He is omniscient and knows everything. He pervades the whole universe and is its source. He is the cause of the creation and its dissolution.

౮

అశరీరుడు (Formless)

9. అశరీరం శరీరే, ష్వనవస్థే ష్వవస్థితమ్
మహాన్తం విభు మాత్మానం, మత్వాధీరో నశోచతి.

కఠ. ప్ర. ద్వి. ౨౨

పరమాత్మను శరీరము లేనివానిగను అనిత్యములగు అన్నిశరీరములందును ఉన్నవానిగను అతి గొప్పవానిగను సర్వవ్యాపిగను తెలిసికొన్నజ్ఞాని దుఃఖమును పొందనేరడు.

That wise man will not have any grief who realises Paramaatma as bodiless but existing in all bodies, which are impermanent, and as supreme and all pervading.

10. అచక్షుశ్శ్రోత్రం తదపాణి పాదం
నిత్యం విభు సర్వగతం.

ముండక. ప్ర. ప్ర. ౬.

పరమాత్మ కన్నులు, చెవులు, కాళ్లు, చేతులు లేనిది శాశ్వతమైనది. అన్నిచోట్ల నున్నది సర్వత్రవ్యాపించియున్నది.

Paramaatma has neither eyes nor ears nor feet nor hands. is eternal and pervading everywhere.

౯

శాసనకర్త (Law giver)

1. భీషాఽస్మా ద్వాతః పవతే భీషోదేతి
సూర్యః భీషాఽస్మాదగ్ని శ్చేన్ద్రశ్చ
మృత్యుర్ధావతి పఞ్చమఇతి.

తైత్తిరీయ. బ్రహ్మా. అష్ట. 1

ఈ పరమాత్మయొక్క భయముచేత వాయువు వీచుచున్నది. ఆయన భయముచేతనే సూర్యు డుదయించు

చున్నాడు. ఆయన భయము చేతనే అగ్ని మండుచున్నది. వర్షము కురియుచున్నది. ఆయన భయముచేతనే అయిదవదగు మృత్యువు తన మారణవిధులను వేగముగా నిర్వర్తించుచున్నది.

Out of fear for Him, the wind blows, through fear of Him the sun rises, through fear of Him Agni (Fire) and Indra (rain) and Death the fifth, speed in their duties.

12. ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి
సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః
ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి
ద్యావా పృథివ్యౌ విధృతే తిష్ఠతః.
ఏతస్యవా అక్షరస్య ప్రశాసనేగార్గి నిమేషా ముహూర్తా
అహోరాత్రాణ్యర్ధమాసా మాసా ఋతవః
సంవత్సరా ఇతి విధృతా స్తిష్ఠన్తి.
ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గి ప్రాచ్యోఽన్యా
నద్యః స్యన్దన్తే శ్వేతేభ్యః పర్వతేభ్యః
ప్రతీచ్యోఽన్యాః యాంయాంచ దిశమను.

బృహదారణ్యక. అ. 3-8-

ఓగార్గి! అక్షరుడైన పరమాత్మయొక్క ప్రచండమై శాసనము వలననే సూర్యుడు, చంద్రుడు తమ తమ స్థానములలో నున్నారు; ఓగార్గి! అక్షరుడైన పరమాత్మ యొక్క ప్రచండమైన శాసనము వలననే ఆకసము, భూమి తమ స్థానములలో నుంచి పడిపోకుండ నిలచియున్నవి; ఓగార్గి! అక్షరుడైన పరమాత్మయొక్క ప్రచండమైన శాసనమువలననే, నిమిషములు, ముహూర్తములు, రాత్రింబగళ్ళు, పక్షములు,

మాసములు, ఋతువులు, సంవత్సరములు వరుస తప్పకుండ తమ తమ కాలములలో వచ్చుచున్నవి; ఓగార్గి! అక్షరుడైన పరమాత్మయొక్క వ్రచండమైన శాసనము వలననే కొన్ని నదులు, శ్వేతపర్వతములనుండి తూర్పుగా ప్రవహించుచున్నవి. మరి కొన్ని నదులు పశ్చిమముగా ప్రవహించుచు అటులనే పోవుచున్నవి. ఇతరనదులు తమ పోకడలలో ఆగకున్నవి.

Under the Mighty Law of this Immutable (Paramapurusha) O Gargi! the Sun and Moon are held in their positions; under the Mighty Law of this Immutable, O Gargi! Heaven and Earth maintain their positions; under the inexorable Law of this Paramapurusha, O Gargi! Moments, Muhurtams, days and nights, fortnights, months, seasons and years are held in their respective places; under the inexorable Law of the Immutable, O Gargi! some rivers flow eastward from the white mountains, others flowing westward continue in that direction and still others keep to their respective courses.

13. యతశ్చోదేతి సూర్యో
అస్తం యత్రచ గచ్ఛతి
తం దేవా స్సర్వేఽర్పితా
స్తదు నాత్యేతి కశ్చన; ఏతద్వై తత్.

కఠ. ద్వి. ప్ర. 9.

సూర్యు డెవనివలన ఉదయించుచున్నాడో ఎవనివలన అస్తమించుచున్నాడో, ఎవనికి సమస్త దేవతలును అధీనులై యున్నారో, ఎవనిని ఎవ్వరును అతిక్రమించలేరో, ఆయనయే పరబ్రహ్మము.

Under whose law the Sun rises and sets, under whose control all the Gods are, and who has no equal—That is Parabrahma.

vi

తే జ స్సు న కు స్థా న ము

Source of Light

14. న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం
నేమా విద్యుతో భాన్తి కుతోఽయ మగ్నిః
త మేవ భాన్త మనుభాతి సర్వం
తస్య భాసా సర్వ మిదం విభాతి.

కఠ. ద్వి. ద్వి. 15.

పరమాత్మ ఎదుట సూర్యుడు ప్రకాశింపడు. చంద్రుడు, నక్షత్రములు ప్రకాశింపరు. ఈ విద్యుచ్ఛక్తికి ప్రకాశము లేదు. అగ్నికి ప్రకాశ మెక్కడిది? స్వయంప్రకాశమాన మగు పరమాత్మయొక్క కాంతిని ప్రతిబింబించియే వీరందరును ప్రకాశించుచున్నారు. ఆ పరమాత్మయొక్క కాంతివల్లనే ఈ సూర్యచంద్రాదిజ్యోతిస్సమూహమున కంతకును ప్రకాశము కలుగుచున్నది.

Before the Paramaathma the Sun does not shine nor the moon and the stars nor these electric lightings and much less the fire, all these shine reflecting His light. By His light all these become illuminated.

vii

ప్రా ణ ము న కు ప్రా ణ ము

Life of Life

15. శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో
యద్వాచో హ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః
చక్షుషః చక్షు రతిముచ్య ధీరాః
ప్రేత్యాస్మా ల్లోకాదమృతా భవన్తి.

కేన. ప్రథమఖండం.

ఈశ్వరుడు శ్రోత్రమునకు శ్రోత్రము, మనస్సునకు మనస్సు, వాక్కునకు వాక్కు, ప్రాణమునకు ప్రాణము, కన్నులకు కన్ను, అయి యున్నాడు. దీనిని జ్ఞానులు తెలిసికొని ఈ శరీరాంతరము మోక్షమును పొందుచున్నారు.

It is by the power of Easwara that the ear hears. So He is the ear of the ear. It is by His power that the eye sees. So He is the eye of the eye. It is by His power that the tongue speaks, life functions and mind understands. So, He is the tongue of the tongue, life of life, and mind of the mind. The wise man realises this and attains immortality after death.

16. యచ్చక్షుషా న పశ్యతి
యేన చక్షూంసి పశ్యతి
తదేవ బ్రహ్మ త్వం విద్ధి.

కేన. ప్ర. 1.

ఏది కనులకు కనబడదో, దేనివలన కన్నులు చూచుచున్నవో, అదియే పరబ్రహ్మమని తెలిసికొనుము.

Know that alone to be Parabrahma whom the eye cannot see, but by whose grace the eyes possess the power of sight.

17. ప్రాణ శరీర నేతా.

ముండక. ద్వి. ద్వి. 8

ప్రాణమునకును శరీరమునకును ప్రభువు.

He is the Lord of both life and body.

viii

ప్రేమస్వరూపుడు (God is Love)

18. ప్రియ మిత్యేన దుపాసీత.

బృహదారణ్యక. 4-1-4

ఆయనను ప్రేమస్వరూపు డని యుపాసించవలెను.

He should be worshipped as Love,

19. ప్రపంచోపశమం శాన్తం శివ మద్వైతం.

మాండూక్య. 7.

ఆ పరమాత్మ జగత్తునకు అంతటికి లయస్థానము. రాగ ద్వేషాదులు లేని శాన్తస్వరూపుడు, మంగళకరుడు, అద్వితీయుడు.

Paramaatma is the place of rest after dissolution. He is Peace and Bliss. He is Benevolence. He is one without a second.

ix

సత్యస్వరూపము

He is Truth Himself

20. సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ.

తైత్తిరీయ. బ్రహ్మవల్లి. ప్ర. 1

ఆ పరమాత్మ సత్యస్వరూపము, జ్ఞానము, అనన్తము అయి యున్నది.

Paramaatma is Truth, Intelligence and Infinitude.

21. తస్యోపనిషత్ సత్యస్య సత్యమ్.

బృహదారణ్యక. 2-1-20

పరమాత్మకు ఉపనిషత్తులలో నివ్వబడిన పేరు "కేవలము సత్యము" అని.

The name given to God by the Upanishads is "Truth o: Truth, ie. Absolute Truth."

22. యత్ర తత్సత్యస్య పరమం నిధానమ్.

ముండక. తృం. ప్ర. 6

పరమాత్మయే సత్యమునకు స్థానము.

God is the seat of Truth.

23. తదమృత మభయ మేత ద్బ్రహ్మేతి తస్యహవా ఏ
ఏతస్య బ్రహ్మణోనామ సత్యమితి.
ఛాందోగ్య. అష్ట. తృతీయ

ఇదియే అమృతము, అభయప్రదము. ఇదియే ప
బ్రహ్మ మనబడుచున్నది. అట్టి యీ పరబ్రహ్మమునకు స
మని పేరు.

This alone is immortal and gives protection from
This alone is called Parabrahma. Truth is the name
Parabrahma.

[ప్రశ్న:— మహమ్మదు ప్రవక్త ఏకేశ్వరోపా
బోధించుచుండగా బహుదేవతార్చనపరులును, విగ్రహ
లను పూజించువారలు నగు ఆయన దేశీయులు ఆయ
చంపుటకై యత్నించిరి. ఆయన తన ముఖ్యశిష్యు
"అబూబకర్"తో కూడ శత్రువులనుండి తప్పించుకొను
పారిపోయి ఒక కొండగుహలో దాగుకొనెను. శత్రువులు వా
వెంబడించి తరుముకొని వచ్చుచుండిరి. వారా కొండగుహ
నున్నటుల వారికి తెలియదు. ఆ కొండగుహ ముందున
అనేక పర్యాయములు శత్రువులు అటు నిటు పోయిరి. లో
నున్న 'అబూబకర్'కు కంపమెత్తెను. 'మనమిద్దరమే యుంటిమి
వారు లోపలికి వచ్చినచో మన గతి ఏమగును,' అని ఆయ
ప్రశ్నించెను. అందుపైన ప్రవక్తమహమ్మద్ "మనమి
ముందులేమి? మనము ముగ్గురమున్నాము. మూడవవా
సర్వశక్తిమంతుడును, మనకు తండ్రియు నగు పరమేశ్వరుడు
ఆయన మనవద్ద నున్నాడు. నిర్భయముగా నుండుము" అ
అబూబకర్‌ను మందలించెను. అబూబకర్ మనశ్శాంతి

పొంది ధైర్యముగా నుండెను. శత్రువులు గుహలోనికి రాకుండనే వారి త్రోవను పోయిరి. ముహమ్మద్ ప్రవక్త, అబూబకర్ ఉభయులును అచటినుండి వెళ్ళి మరియొక సురక్షితమైన ప్రదేశమును చేరిరి. ఈశ్వరభక్తులకు ఈశ్వరుడు తమతో కూడ నున్నాడని తెలియుటవలన ఎంత నిర్భయత్వము కలుగునో దాని కిది యుదాహరణము.]

24. సత్య మేవ జయతే, నానృతం.

ముండక. 3. 1. 6.

సత్యమే జయమును పొందును. అసత్యము జయించదు.

Truth alone will triumph. Untruth will not succeed.

x

ధర్మనిలయం (Seat of Virtue and Dharma)

25. శుద్ధ మపాపవిద్ధమ్.

ఈశావాస్య. 8.

ఆయన పాపరహితుడు, పరిశుద్ధుడు, పవిత్రుడు.

He is untainted by sin. He is pure and holy.

26. న వృక్షకాలాకృతిభిః పరోఽన్యో
యస్మాత్ ప్రపఞ్చః పరివర్తతేఽయం
ధర్మావహం పాపనుదం భగేశం
జ్ఞాత్వాఽత్మస్థ మమృతం విశ్వధామ.

శ్వేతాశ్వతర. 6-6.

ఈ విశ్వముయొక్క పుట్టుకకు లయమునకు కారకు డెవరో, యావత్తు ధర్మమునకు మూలస్థాన మెవరో, పాపముల

నశింపు చేయువాడును, సుగుణములకెల్ల నిలయమును, శా
తుడును, విశ్వమునకు ఉనికి పట్టు నెవరో, అట్టి పరమాత్మ
తన లోపలనే యున్నట్లును, సంసారవృక్షమునకును, కా
నకును, రూపమునకును అతీతుడుగను భక్తులు దర్శిం
చున్నారు.

Knowing Him, who is the origin and dissolution of Universe — the source of all Dharma (righteousness), destroyer of all sin, the source of all Virtue, the imm and the abode of the Universe — as seated in one's self, He is perceived as different from and transcending tree of Samsaara as well as time and form.

27. పరాత్పరం పురుష ముపైతి దివ్యమ్.

ముండక. తృ. ద్వి

(ఆత్మవేత్తలు) ప్రకాశమానుడును అన్నిటికన్న శ్రే
నగు పరమపురుషుని పొందుచున్నారు.

Seekers of Paramaatma attain Him, who is the s of light and the highest, noblest and supreme personality.

28. తచ్ఛ్రేయో రూప మత్యసృజత ధర్మం;
తస్మా ద్ధర్మా త్పరం నాస్తి
అథో అబలీయాన్ బలీయాంసమాశంసతే
ధర్మేణ, యో వై స ధర్మః సత్యం వై తత్.

బృహదారణ్య. 1-4

ధర్మము అను ఉత్కృష్టరూపమును ఆయన దా
ధర్మముకన్న గొప్పది లేనేలేదు. తన పక్షమున ధర్మము
బలహీనుడు ఎంతటి బలవంతునైన నోడించగలడు. ధ
సత్యము.

He projected that excellent form (of His) namely Dharma [illegible]hteousness and Justice). There is nothing higher than [illegible]rma. Even a weak person can defeat a mighty person [illegible]the weapon of Dharma. Dharma is Truth.

వ్యా:—పై 20 మొదలు 28 వరకు చెప్పబడిన శ్లోకములు అతిప్రాముఖ్యమైనవి. "పరమేశ్వరుడు పాపరహి[illegible], పరిశుద్ధుడు, ధర్మస్వరూపుడు; సత్యమని ఆయనపేరు. [illegible]మే సత్యము" అని వీటిలో చెప్పబడినవి. సృష్టిచేయుటలో [illegible]గుని యుద్దేశ్యము ధర్మసంస్థాపనమై యున్నది. అధర్మము[illegible] ధర్మమునకు నిరంతరము పోరాటము జరుగుచు ధర్మమే [illegible]చుచు మానవకోటిలో ధర్మముయొక్క అభివృద్ధి జరుగు[illegible]ను. ఇది మానవకోటియొక్క నైతిక అభివృద్ధి (Moral [illegible]lution). ధర్మపక్షమున నున్నవాడు కడు బలహీనుడైనను [illegible]టి బలవంతు డెదుర్కొనినను ఆ బలవంతు నోడించగలడు, [illegible]మే జయించి తీరు ననునది యీశ్వరశాసన మని పై [illegible]శ్లోకములు చెప్పుచున్నవి. హిందూదేశములోని పురాణము[illegible]టిలోను ధర్మమునకు ప్రతినిధులగు దేవతలకును, అధర్మ[illegible]నకు ప్రతినిధులగు రాక్షసులకును ఎల్లప్పుడును పోరాట[illegible] జరుగుచున్నటులను తాత్కాలికముగా దేవతలోడి[illegible] కష్టముల పాలగుచున్నటులను, కాని ధర్మస్వరూపుడగు [illegible]వంతుని సహాయము వారికి గలిగి వారు విజయముపొంది, [illegible]వంతు లయినటులను అనేక కథలను ఇచ్చి ప్రజల [illegible]స్సులకు ఈ సత్యమును బాగుగా నాటజేసి యున్నారు.

ధర్మమునకు ప్రతినిధులయిన దేవతలకే భగవంతుడు [illegible]తము నిచ్చినటుల కూడ వర్ణించబడినది. అమృత

మనగా జరామరణముల నుండియు, దుఃఖమునుండియు విముక్తి శాశ్వతశాంతి. ఉపనిషత్తుల తరువాత ప్రధాన గ్రంథమై భగవద్గీత 4 వ అధ్యాయము 7,8 శ్లోకములలో ధర్మమున క్షీణత కలిగి, అధర్మము వృద్ధియైనపుడు ధర్మసంస్థాపనమ కొరకు అవసరమైనపుడెల్ల నేను భూలోకమున పుట్టుచున్నా అని శ్రీకృష్ణుడు చెప్పిన వాక్యములు భారతీయులచేత న ముంచుకొనబడి తాత్కాలికముగా ధర్మచ్యుతి కలిగిన మహాపురుషులు పుట్టి ధర్మమును పునరుద్ధరింప జేయుదుర నమ్మకమును దృఢముగా కలిగింప జేసినవి. విముక్తి చెంది జీవాత్మలు భగవదుద్దేశ్యమైన ధర్మస్థాపనము కొరకు భూలో కమునం దవతరించి తమ కార్యమును నెరవేర్చి పోదు బ్రహ్మసూత్రములు 3-3-32లో చెప్పబడినటుల రాబోవు పాఠము యొక్క చివరను చూపించియుంటిమి. మహాభా రతము యొక్క యుద్దేశ్యముకూడ ధర్మపక్షావలంబు పాండవులు ప్రథమమున ఎన్నికష్టములు పొందినను భ వంతుని సాయమువలన అధర్మపరులగు కౌరవుల నోడి విజయము పొందినటుల చూపించుటయే యైయున్నది. పిమ్మ చాలకాలమునకు వచ్చిన బౌద్ధమతములో కూడ బుద్ధ వానుడు ధర్మస్థాపనము కొరకు ప్రపంచములో ననేకావ రముల నెత్తుచున్నాడని చెప్పబడియున్నది. ఇందుకొ మోక్షమును పొందిన జీవాత్మలగు బోధిసత్వులు భూలో మునకు వచ్చి పోవుచుందురని చెప్పబడినది. పిమ్మట న రించిన యేసుక్రీస్తు ప్రభువు కూడ తాను పరమేశ్వరుని కా మును, అనగా ధర్మమును భూలోకమున స్థాపింప వచ్చితి చెప్పియున్నాడు.

ధర్మసంస్థాపన మనగ మానవులకును మానవసంఘము కును మానవజాతులకును కలిగెడి కష్టములను అన్యాయము ను తొలగించి వారియొక్క ఐహికాముష్మికమైన అభివృద్ధికి ాటుబడుటయై యున్నది. ప్రస్తుతకాలమున అస్పృశ్యుల స్పృశ్యతను పారదోలుట, స్త్రీల హక్కుల పునరుద్ధరణము, ుతుల కార్మికుల కష్టముల నివారణ, క్షామములు భూకంప ులు మహామారి కలరా మొదలగు వాటివలన బాధితులగు ారి సహాయము కొరకును, అజ్ఞానమును, దరిద్రమును, ్యాధులను పారద్రోలుటకొరకును సాంఘిక సేవానిర్మాణము ʼrganised Social service,) మానవుల కుపయుక్తములగు ్రశోధనలు (Scientific Researches) మానవులలో ాధ్యాత్మిక జ్ఞానవ్యాపకము, ప్రజల సౌఖ్యమును అభివృద్ధిని ుగచేయు రాజ్యపాలనను స్థాపించుట శిష్టరక్షణము దుష్ట ణము, భారత దేశోద్ధరణము, చైనాజాతియొక్క స్వాతంత్రి ను సంరక్షించుటకు దుష్టమైన జపానుతో చైనా జాతీయ యకుడగు చ్యాంగుకేషక్ జరుపుచున్న స్వాతంత్రి పోరా ము, ప్రపంచమును కష్టపెట్టుచున్న యుద్ధములు పోరాట ు మరల జరుగకుండ విశ్వమానవ జాతిలో శాశ్వతమైన ంతి, అన్నిజాతులమధ్యను స్నేహవాత్సల్య సోదరభావములు ల్లునటుల మానవకోటియొక్క పునర్నిర్మాణము, మొద గున వన్నియు ధర్మసంస్థాపనము క్రిందికి వచ్చును. ఈ కాల ు రైళ్ళు, స్టీమరులు, ఆకాశవిమానములు, కేబిల్ ్రములు, రేడియోలు, మొదలగు వాని మూలమున ానవజాతులన్నియు ఏకముగ చేయబడి రెండుకే కష్టసుఖము

లకు లోబడిపబడినవి. ఇట్టి పరిస్థితులలో ప్రతి వ్యక్తియు తన యొక్క స్వంత మోక్షము కొరకు మాత్రము యోచించక మాతృదేశము యొక్కయు మానవకోటియొక్కయు మోక్షమే తన మోక్షమని భావించి కృషిసలుపు టవసరమై యున్నది. ప్రపంచము, దేశము, సుఖముగా నుండనిచో వ్యక్తులకు సుఖ మెట్టుల కలుగును ?

కావున ఏ భారతీయుడైనను ప్రపంచము నావరించి దుఃఖవిముక్తి కొరకును, భారతదేశము నావరించియున్న దైన్యస్థితి పోగొట్టుటకును, పనిచేయకుండ తనయొక్క వ్యక్తి మోక్షము కొరకై ప్రయత్నింతునని యనుకొనుట వట్టిభ్రమ. మానవకోటి యొక్కయు మాతృదేశముయొక్కయు మోక్షమే వ్యక్తి యొక్క మోక్షమని భావింపవలయును. శ్రీరామానుజు వారిని గురించి యొక కథ గలదు. వారిగురువు ఆయన కొక గొప్ప మంత్రము నుపదేశించెను. ఆ మంత్రము నుపాసించుట వలన ఆయనకు మోక్షము లభించును. కాని ఆయన ఆ మంత్రము నితరుల కుపదేశించిన యెడల వారికి మోక్షము గల్గుట నిజమేకాని, ఆయనకు మాత్రము మోక్షమునకు బదులు నరకము కలుగునని గురువుయొక్క ఆజ్ఞ. కాని రామానుజా వారు తాను నరకమునకు పోయినను సరే, తోడిమానవులం దరు మోక్షమునకు పోవలసినదే యని తలచి శ్రీరంగదేవా లయము గాలిగోపురము మీదికి ఎక్కి అనేక వేలమంది జను లకు వినబడునటుల ఆ మంత్రము నుచ్చరించి, యీ మంత్రము మీ రుపాసించినచో మీకు కైవల్యము కలుగునని బిగ్గరగా చెప్పెను. ఇది ఆయనయొక్క గొప్ప త్యాగమును తెలు

చున్నది. అందువలన ఆయనకు మోక్షమే వచ్చెను. ఈ రామానుజులవారే అప్పటికి చాలకాలమునుంచి అంటరానివారుగా చూడబడి, దూరముగా నుంచబడి, మానవ హక్కులను కోల్పోయిన జాతులందరికిని తన భక్తిమార్గమగు ఈశ్వరుని ప్రేమతత్త్వమును బోధించి అస్పృశ్యతను తీసివైచి తక్కిన అన్ని కులములతో పాటు సమాన ప్రతిపత్తిని వారికికూడ కలుగచేసెను. ఇది ధర్మసంస్థాపనమునకు గొప్ప నిదర్శనము.

ఈ ధర్మసంస్థాపన యజ్ఞమును గావించుటలో సమర్పించవలసిన దక్షిణలనుగూర్చి అనగా సాధనములనుగూర్చి రాబోవు అయిదవ పాఠముయొక్క 1వ నెంబరు మంత్రమును చూడుము.

xi

ఆనంద స్వరూపుడు

He is Bliss itself

29. తద్విజ్ఞానేన పరిపశ్యన్తి ధీరా
ఆనన్దరూప మమృతం యద్విభాతి.

ముణ్డక. ద్వి. ద్వి

అమృతమయుడును ఆనందస్వరూపుడు నగు పరమాత్మను పరిపూర్ణమైన జ్ఞానముచేత నుపాసించి ధీరు లగువారు బాగుగ చూచుచున్నారు.

The wise meditate by perfect knowledge and realise **Paramaatma**, who is immortal and Bliss itself.

30. రసో వై సః, రసగ్ం హ్యేవాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతి
కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ
ఆనన్దో న స్యాత్ ఏష హ్యేవానన్దయాతి.

తైత్తిరీయ. బ్రహ్మ, సప్తమ 1.

ఆ పరమాత్మ ఆనందస్వరూపుడే. ఉపాసకుడగు జీవుడు ఆ యానందరసమును పొంది ఆనందము కలవాడగుచున్నాడు. ఏ కారణమువల్ల నైనను సర్వలోకప్రకాశకుడైన, ఆనందరస స్వరూపుడైన పరమాత్మ లేకపోయిన యెడల మరియెవడు ఇటుల (జీవుని) నడపించును? ఎవడిటుల ప్రాణము నిచ్చి యుజ్జీవింపచేయును? ఆ పరమాత్మయే ఆనందింపజేయుచున్నాడు.

Paramaatma is Bliss itself. The Jeevaatma that worships Him gets the Bliss and becomes joyful. If for any reason the Paramaatma, the illuminer of the creation and the embodiment of Bliss, does not exist, who else will guide the individual soul like this and give life to him and inspire him like this? It is Paramaatma that gives Joy to him (individual soul.)

31. ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్
ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే
ఆనన్దేన జాతాని జీవన్తి
ఆనన్దం ప్రయన్త్యభిసంవిశన్తీతి.

తైత్తిరీయ. భృగు. షష్ఠ.

ఆనంద మయుడగువాడు పరమాత్మయే యని తెలుసు కనవలెను. ఆనంద మయుడగు పరమాత్మవలననే కదా ఈ సర్వభూతములు పుట్టుచుండును! అట్లు పుట్టిన భూతకోటియెల్ల ఆ ఆనందమయుని చేతనే జీవించుచున్నది. ఆ ఆనందమయుని యందే లయించి ప్రవేశించుచున్నది.

Understand that Paramaatma is Bliss. All beings are born from Paramaatma who is Bliss itself. Having been born, they remain alive by the Blissful Paramaatma, and on departing they enter into the Blissful.

[సారా — ఈశ్వరుని 'సత్' 'చిత్' 'ఆనందం' అని ఉపనిషత్తులు చెప్పినవి. 'శాశ్వతమైనసత్యము' 'జ్ఞానము'

'ఆనందము' అని చెప్పినవి. ఈ విశ్వమంతయు (ఈశ్వరుని) ఆనందములో జనించి, ఆనందములో వృద్ధిపొంది, జీవించియుండి ఆనందములో లయమగుచున్నదని పై మంత్రము చెప్పుచున్నది. ఆనందము సుఖముకంటె చాల సూక్ష్మమైనది. సుఖము ఇంద్రియలోలత్వమై కల్మషమై క్షణభంగురమై దుఃఖభూయిష్ఠము కావచ్చును. ఆనంద మట్లుగాక కల్మషరహితమై పరిశుద్ధమై శాశ్వతమైయున్నది. మానవుని (జీవుని) స్వభావము కేవల ఆనందమయము. జీవితము సహజముగ ఆనందముతో కూడినది. అందువలననే ప్రతివానికిని ఎల్లప్పుడును కలుగుచున్న జీవించవలెనను కోరిక స్వభావముగ నుండును. సృష్టియొక్క సౌందర్యము, పవిత్రమైన ప్రేమ, జ్ఞానసంపాదనము, మధురగానము, శిల్పము, చిత్రరచన, కవిత్వము మొదలగు లలితకళలు మున్నగునవి మానవునికి ఆనందమును కలుగ జేయుచున్నవి. ఈశ్వరుడు మనకీ వీణాగానములో జీవునకు మధురరీతి యగుటకు ప్రయత్నించవలెనని ఉపనిషత్తులు శాసించుచున్నవి. కాని మానవుడు ఇంద్రియలోలుడై దురాశాపరుడై, దుష్టచింతనగలవాడై, స్వల్పసుఖములను కోరి తాపత్రయములలో చిక్కుకొని ఆనందమును కోల్పోయి దుఃఖమును పొందుచున్నాడు. నిస్వార్థత్యాగములతో కూడిన పవిత్రమైన, ఉత్తమమైన జీవితమువలన, సరియైన జ్ఞానమువలన, ఈశ్వరోపాసన వలన, మానవుడు తన జీవితమును దుఃఖరహితమైన ఆనందమయముగా చేసికొన వలెను. [illegible] మానవుని జన్మ ఆనందమును పొందుటకే యుద్దేశింపబడినది. దుఃఖ పడుటకు కాదు.

నాలుగవ ప్రాకరము

జీవాత్మ

(Individual Soul)

1. నిత్య శ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే.

కఠోపనిషత్. ప్రథమాధ్యాయము, ద్వితీయవల్లి. 18

ఈ జీవాత్మ ఎల్లప్పుడు ఉండునది. శాశ్వతమైనది. సనాతనమైనను క్రొత్తది. శరీరము చంపబడుచున్నను, జీవాత్మ చంపబడదు.

The Individual soul is eternal and permanent. Though ancient, it is always fresh. It cannot be killed though the body (in which it dwells) is killed.

2. తస్మై స హోవాచ
ఇహైవాన్తశ్శరీరే సోమ్య స పురుషో
యస్మిన్నేతాః షోడశకళాః ప్రభవన్తీతి.

ప్రశ్న. షష్ఠ. 2

ఏ పురుషునియందు ఈ షోడశకళలు పుట్టుచున్నవో ఆ పురుషుడు (జీవాత్మ) ఈ శరీరము లోపల నున్నాడు.

The Individual soul who possesses sixteen kalas dwells inside this body.

3. స ప్రాణ మసృజత.

ప్రశ్న. షష్ఠ. 4

జీవుని యనుభవమునకుగాను ప్రాణము సృజింపబడెను.

Life is created for the enjoyment of the soul.

4. ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం
వృక్షం పరిషస్వజాతే తయో రన్యః పిప్పలం
స్వాద్వ త్త్యనశ్న న్నన్యో అభిచాకశీతి.

ముణ్డకోపనిషత్. తృతీయ ముండక. ప్రథమఖండ 1.

సమానమగు ఆధ్యాత్మస్వభావము కలిగినట్టియు, శాశ్వత సఖులైనట్టియు, పక్షిసదృశు లగు నిద్దరు (జీవేశ్వరులు) ఒకే (శరీరము) వృక్షములో నివసించుచున్నారు. వారిద్దరిలో నొక డగు జీవుడు (అజ్ఞానమువలన) రుచిగా కనబడునట్టి సుఖదుఃఖ లక్షణాత్మక మగు కర్మఫలమును తినుచున్నాడు. రెండవవాడగు ఈశ్వరుడు, ఆ కర్మఫలమును అనుభవించక సాక్షిమాత్రుడై చూచుచున్నాడు.

Two birds [The Purusha and the Paramapurusha] of the same spiritual nature who are inseparable friends dwell in the same tree. [the body] One of them [the Purusha] enjoys [in his ignorance], the fruits of the body namely the joys and sorrows thereof ; while the other [Paramapurusha] does not taste the fruits but remains a mere witness.

5. సమానే వృక్షే పురుషో నిమగ్నో
అనీశయా శోచతి ముహ్యమానః
జుష్టం యదా పశ్య త్యన్య
మీశ మస్య మహిమాన మితి వీతశోకః.

ముణ్డ. తృతీయ. ప్రథమ. 2

తనకు సమీపముగా నున్న ఈశ్వరుని మరచినవాడై శరీరమునందలి జీవుడు సంసారములో మునిగి దుఃఖము పొందు చున్నాడు. వేరుగా నుండువానిని ప్రేమస్వరూపుడును అని

పరమేశ్వరుని మహిమను జీవుడు ఎప్పుడు చూచునో ఆ వెంటనే సర్వదుఃఖ విముక్తు డగును.

In this tree [body] the purusha forgets the Paramapurusha who is so near him, gets himself entangled in Samsara and becomes immersed in grief. As soon as he realises the love and glory of the Paramapurusha who is in the same tree [body] he attains freedom from all grief.

[పరా—ఈ మంత్రములవలన జీవుడు ఈశ్వరుని వంటి స్వభావము గలవాడని, ఈశ్వరునికి శాశ్వతసఖుడని చెప్పబడినది. జీవుడు కూడ సహజముగ స్వతంత్రుడు, ఆనందమయుడు; కాని అజ్ఞానమువలన (జీవుడు) మానవుడు ఇంద్రియసుఖములలో నిమగ్నుడై ఈశ్వరుని మరచి స్వాతంత్ర్యమును, ఆనందమును కోల్పోవుచున్నాడు. జ్ఞానమును పొంది ఈశ్వరుని తెలిసికొనగనే మరల స్వాతంత్ర్యమును, ఆనందమును పొందుచున్నాడు.]

6. ఏషహి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా
మంతా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః।

ప్రశ్న. చతుర. ౯.

ఈ జీవాత్మయే చూచువాడు, స్పృశించువాడు, వినువాడు, వాసనచూచువాడు, రుచిచూచువాడు, తలచువాడు, తెలిసికొనువాడు, చేయువాడు, జ్ఞానస్వరూపు డగు పురుషుడు.

It is the Individual soul who is the intelligent Purusha [in the body] that sees, touches, hears, smells, tastes, thinks, understands and acts.

7. ఆత్మానగ్ం రథినం విద్ధి శరీరం రథమేవతు
బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ

కఠ. ప్రథమ. తృతీయవల్లి.

ఈ జీవయాత్ర చేయుటలో శరీరము అను రథముమీద (శరీరమునకు యజమానియగు) జీవాత్మ అను రథికుడు ఎక్కి (ఇంద్రియములను గుఱ్ఱములుగ రథమునకు కట్టి) తన మనస్సనెడి పగ్గముతో వాటిని లాగుచు తన బుద్ధి అనెడి సారథితో రథమును తోలించుచున్నాడు.

Know that the Jeevatma [Individual soul] is the master of the chariot and sits within it and that the body is the chariot. [in the soul's pilgrimage of life] He uses his own intellect as the driver of the chariot and his own mind as the reins [that direct and control the senses which are the horses of the chariot.]

8. జీవాపేతం వావ కిలేదం మ్రియతే
న జీవో మ్రియతే. ఛాందోగ్య. షష్ఠ. ఏకాదశ. ౩

ఈ శరీరము జీవునిచేత విసర్జించబడియే నశించుచున్నది. జీవుడు నశింపడు.

As soon as the Individual Soul leaves this body, this body dies but the Individual Soul will not die.

వ్యా:—సామాన్యముగా మానవుని త్యాగమునుండి వెనుకకు లాగునది మరణముయొక్క భయము, శరీరమునందును శరీరసుఖములయందును గల ప్రీతి ఐయున్నవి. ఈ శరీరము, ఈ శరీరసుఖములు, కొద్ది కాలము మాత్రముండునవి. ఈ కాలము అనంతకాలములో ఇసుకరేణువంటిది. శరీరమునకు మరణము తప్పదు. శరీరములో జీవాత్మ అనునది యొకటి కలదు. అది శరీరము చంపబడినను చచ్చునది కాదు. నేను అనునది జీవాత్మయే. అది ఉత్తమ జన్మలకు పోవుటకును ఊర్ధ్వోన్నతి పొంది శాశ్వత ఆనందము పొందుటకును మనము

సదా ప్రయత్నించవలెను, అను జ్ఞానము కలిగినచో శరీరము నందును, శరీర సుఖములయందును గల అనవసరమైన ప్రీతి పోయి మరణమునకు లక్ష్యపెట్టక ఎట్టి త్యాగములనైన గొప్ప ఆదర్శముల కొరకు చేయుటకు మానవుడు వెనుదీయడు. అతని యొక్క ఆత్మశక్తి విజృంభించి, ధైర్యము కలిగి, ధర్మము కొరకును సత్యము కొరకును, కృషి సల్పుటయే జీవిత పరమావధి యని గ్రహించి అందులో తనను ఆత్మార్పణ గావించు వాడగును.

9. మఘవ న్మర్త్యం వా ఇదగ్ం శరీర మాత్తం మృత్యునా,
తదస్యామృత స్యాశరీరస్యాత్మనోఽధిష్ఠాన మాత్తో వై
సశరీరః ప్రియాప్రియాభ్యాం న హ వై స శరీరస్య సతః
ప్రియాప్రియయో రపహతి రస్త్య శరీరం వావ సన్తం
న ప్రియాప్రియే స్పృశతః. ఛాందోగ్య. అష్టమ. ద్వాదశ. 1.

ఓ ఇంద్రుడా! ఈ శరీరమే మరణము పొందు పదార్థము. మృత్యువుచేత వ్యాపింపబడియే యుండును. ఈ శరీరము అమృతమయుడైనట్టియు శరీరరహితుడైనట్టియు ఈ జీవాత్మకు కర్మవశమున కలుగు సుఖదుఃఖానుభవమునకు స్థానము. శరీర సహితుడైన ఈ జీవాత్మ సుఖదుఃఖములచేత ఆక్రమింపబడి యుండును. శరీరయుక్తుడై యుండగా సుఖదుఃఖములకు నాశనము లేదు. జననమరణములనుండి విముక్తుడైన జీవుని సుఖదుఃఖములు స్పృశింపవు.

O Indra! it is this body that dies and it is surrounded by death. This body is the abode of the Purusha. [Individual soul], who is without form and is blissful, for his enjoyment of pleasures and pains caused by his deeds [Karma past and present]. This purusha encaged in a body is subject to joys and sorrows which do not leave him till he becomes free

om births. [Encagement in the body]. The freed Individual soul is not touched by pleasures and pains.

10. అన్నాద్భూతాని జాయన్తే జాతా న్యన్నేన వర్ధన్తే
అద్యతేఽత్తి చ భూతాని తస్మాదన్నం తదుచ్యత ఇతి
తస్మాద్వా ఏతస్మా దన్నరసమయాత్ అన్యోఽన్తర
ఆత్మా ప్రాణమయః తేనైష పూర్ణః స వా ఏష పురుష
విధ ఏవ తస్య పురుష విధతాం అన్వయం పురుష విధః.

తైత్తిరీయ. బ్రహ్మా. ద్వి. 1.

అన్నమువలన సర్వభూతములు పుట్టుచున్నవి. అట్లు పుట్టిన జీవములన్నియు అన్నము వలననే వృద్ధిపొందుచున్నవి. అన్నము భూతములకు భోగ్య పదార్థమై భుజింపబడుచున్నది. భూతములను మరల లయింపజేసి కొనుచున్నది. గనుక అది అన్నమని చెప్పబడుచున్నది (అన్నమనగ ప్రకృతియని కూడ అర్థము). అట్టి యీ అన్నరసమయమైన (ప్రకృతి పదార్థమైన) దేహముకంటె ఇతరమైన ప్రాణమయము, ఈ దేహమునకు లోపలనున్నది. (అనగా అన్నమయకోశము లోపలిదై, దానిని నడిపించుచున్నది ప్రాణమయకోశము.) ఈ ప్రాణమయము చేత అన్నమయము వ్యాపింపబడియున్నది. ఈ ప్రాణమయము కూడ పురుషాకారము కలదే. అన్నమయముయొక్క (శరీరము యొక్క) పురుషాకారత్వమును అనుసరించి ఈ ప్రాణమయము కూడ పురుషాకారము కలది యగుచున్నది.

Living beings are born from food (matter); those that are born are reared by food. Food is consumed by them and finally they are consumed by matter. Hence it is called "Annam". Verily other than the body called Annamaya, which is formed from the essence of food, there is another inside it which controls it and that is the vital force called

Pranamaya. The body is filled and pervaded by the vital force or life [pranamaya]. That also assumes the form of a person accroding to the form of the body.

11. ప్రాణం దేవా అనుప్రాణన్తి మనుష్యాః పశవశ్చ యే
ప్రాణో హి భూతానా మాయుః
తస్మా త్సర్వాయుష ముచ్యతే, తస్మాద్వా
ఏతస్మా త్ప్రాణమయాత్ అన్యోఽన్తర
ఆత్మా మనోమయః తేనైష పూర్ణః స వా ఏష పురుషవిధ ఏవ
తస్య పురుష విధతామ్ అన్వయం పురుషవిధః.

తైత్తిరీయ, బ్రహ్మ, తృతీయ,

దేవతలుకూడ ప్రాణమువలన జీవించుచున్నారు. మనుష్యులును పశ్వాది జీవజంతువులును ప్రాణమువలన జీవించుచున్నారు. సమస్త భూతములకును ప్రాణమే ఆయువుగనుక ప్రాణము సర్వభూతములకును ఆయువని చెప్పబడుచున్నది. ఇదివరకు చెప్పబడిన ప్రాణమయమునకు లోపల అన్యమైన మనోమయము ఉన్నది. మనోమయముచేత ప్రాణమయము వ్యాపింపబడి యున్నది. నడిపింపబడుచున్నది. ఈ మనోమయముకూడ పురుషాకృతి కలదే. ప్రాణమయముయొక్క పురుషాకారత్వము ననుసరించి మనోమయముకూడ పురుషాకారము కలది యగుచున్నది.

Whatever gods' men, or other living beings exist, all of them depend upon Prana [vital force] for their life. Truly Prana is the life duration of all animate world. On this ground it is regarded as the universal life. Verily other than the Prana, there is another inside it which controls it, and that is the mind called manomaya. The life is filled and pervaded by the mind [mental force]. That also assumes the orm of a pers on according to the form of the life.

12. తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్
అన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః
తేనైషపూర్ణః సవా ఏష పురుషవిధ ఏవ
తస్య పురుషవిధతామ్ అన్వయం పురుషవిధః,

తైత్తిరీయ. బ్రహ్మ. చతుర్థ.

అట్టి ఈ మనోమయకోశము లోపల అన్యమైన జీవాత్మ కలదు. దానికి విజ్ఞానమయు డని పేరు. ఈ విజ్ఞానమయునిచేత మనోమయకోశము వ్యాపింపబడియున్నది. నడిపింపబడుచున్నది. విజ్ఞానమయుడుకూడ పురుషాకృతి గలవాడే. మనోమయము యొక్క పురుషాకృతి ననుసరించి విజ్ఞానమయు డగు జీవాత్మ కూడ పురుషాకారము కలవాడగుచున్నాడు.

Inside the mental plane, other than the mind, exists the individual soul called Vijnanamaya. The mental kosa is pervaded and controlled by the Vijnanamaya [soul]. The soul also assumes the form of a person according as the Manomaya does.

13. విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేఽపిచ
విజ్ఞానం దేవాస్సర్వే । తస్మాద్వా ఏతస్మా
ద్విజ్ఞానమయాత్ అన్యోఽన్తర ఆత్మాఽఽ
నన్దమయః తేనైష పూర్ణః.

తైత్తిరీయ. బ్రహ్మ. పంచమ.

విజ్ఞానమయుడగు జీవాత్మయే యజ్ఞములను కర్మలను చేయుచున్నాడు. దేవతలందరును (మానవులు మొదలగు జీవ జంతువులును) విజ్ఞానమయులగు జీవస్వరూపులే - అట్టి ఈ విజ్ఞానమయునికి లోపల అన్యమైన ఆనందస్వరూపుడగు పర

మాత్మ కలదు. ఆనందమయుడగు పరమాత్మచేత విజ్ఞానమయుడగు జీవుడు వ్యాపింపబడియున్నాడు. ఆనందమయుడగు పరమాత్మకు విశ్వమువలెనే జీవాత్మకూడ శరీర మగుచున్నది.

This Jiva or individual soul who is Vijnanamaya performs all sacrifices and works. All the Devas [men and other living beings] are individual souls. In the Vijnanamaya other than that, the Universal soul who is Bliss itself exists. The [Universal soul] Anandamaya pervades the individual soul [i. e. the individual soul is the body of the Universal soul.]

[మరా:—శరీర శాస్త్రజ్ఞులును ఇతర ప్రకృతి శాస్త్రజ్ఞులును అన్నమయకోశ మగు శరీరమును గూర్చియు, ప్రాణమయకోశ మగు ప్రాణమును గూర్చియు, అనగా బ్రతికియున్న శరీరము చచ్చిన శరీరములను గూర్చియు, ఇటులనే అన్నమని పిలువబడు ఇతర జడపదార్థమును గూర్చియు, దాని యందలి ప్రాణమని చెప్పదగిన భౌతికశక్తిని (Energy) గూర్చియు మాత్రమే పరిశోధనలుచేసి అనేక విషయములు కనుగొనియున్నారు. మూడవకోశమగు మనోమయ కోశమును గూర్చి వారికి బహు తక్కువగా తెలియును. విజ్ఞానమయ కోశమును గూర్చియు, ఆనందమయ కోశమును గూర్చియు, వారి శాస్త్రములలో విచారించనే లేదు. అంతమాత్రముచేత తమయొక్క పరిశోధనలలో చేరనట్టి జీవాత్మ, పరమాత్మ, అనునవి లేవనిగాని ప్రకృతి శాస్త్రములకు వ్యతిరేకమనిగాని చెప్పుట చాల పొరపాటు. ఈ మహాసృష్టినిగూర్చి పూర్తిగా తెలిసికొనవలెనన్న ఈ అయిదుకోశములనుగూర్చి పూర్తిగా తెలిసికొనవలెను. ప్రకృతి శాస్త్రములు కొంతవరకే పరిశో

ధనలు చేయుచున్నవి. వేదాంతము అనగా ఉపనిషత్తులు, ప్రకృతి శాస్త్రజ్ఞానము సంగీకరించుచు దానికి మించి ఆఖరు కోశమగు ఆనందకోశము వరకుపోయి పరమాత్మను కనుగొని పూర్తి అయిన జ్ఞానమును ఇచ్చుచున్నవి.]

14. స యశ్చాయం పురుషే,
యశ్చాసావాదిత్యే స ఏక ఇతి.

తైత్తిరీయ. బ్రహ్మ. అష్ట. 1

మనుజుని జీవాత్మలో ఎట్టి ఆనందస్వరూపుడగు పరమాత్మ కలడో, అట్టి ఆనందస్వరూపుడగు పరమాత్మయే సూర్యునియందును కలడు.

The same Blissful Paramaatma that exists in the human soul also exists in the sun.

15. నైవ స్త్రీ న పుమానేష న చైవాయం నపుంసకః
యద్యచ్ఛరీర మాదత్తే తేన తేన స యుజ్యతే.

శ్వేతాశ్వతర. అ. 5–10

జీవాత్మ స్త్రీ కాదు. పురుషుడు కాదు. నపుంసకము కాదు. ఎట్టి శరీరములో జీవాత్మ నివసించునో ఆ శరీరముతో ఏకత్వము నొందును.

The Individual Soul is neither female nor male nor neuter. Whatever body it assumes, it becomes identified with that.

[వరా:—అనగ జీవాత్మలకు లింగ, వర్ణ, కుల, జాతి భేదము కాని భాగ్యవంతులు, పేదవారు అనుభేదము కాని, మనుష్యులు, దేవతలు, పశుపక్షి వృక్షాదులను భేదముకాని లేవు. వాటి వాటి కర్మలనుబట్టి సుఖదుఃఖములను పొందుటకు

మంచి చెడు జన్మముల నెత్తుచుండును. అన్ని జీవాత్మలును మోక్షము పొందుటకు అర్హత కలవే.]

16. యోని మన్యే ప్రపద్యన్తే
శరీరత్వాయ దేహినః
స్థాణుమన్యేఽనుసంయన్తి
యథాకర్మ యథా శ్రుతమ్. కఠ. ద్వి. ద్వి. 7.

వారివారి కర్మల ననుసరించియు వారివారికి గలిగినజ్ఞానము ననుసరించియు కొందరు జీవాత్మలు శరీరమును పొందుటకొరకు గర్భములయందు ప్రవేశించుచున్నారు. (పునర్జన్మము నెత్తుచున్నారు.) మరికొందరు జీవాత్మలు స్థావరభావమగు మోక్షమును పొందుచున్నారు. (పునర్జన్మమునుండి విముక్తిని పొందుచున్నారు.)

According to their deeds and mental, moral and spiritual condition, some Jeevas (individual souls) after leaving this ·dy enter into the wombs for fresh births (in new bodies) ·ile others become free from the cycle of births and deaths d attain Bliss.

17. పుణ్యేన పుణ్యం లోకం నయతి
పాపేన పాపం. ప్రశ్న. తృ. 7

జీవాత్మ పుణ్యకార్యములుచేసి మంచి జన్మలను, పాపకార్యములు చేసి హీనజన్మలను పొందుచున్నది.

The individual soul attains happier and higher births by meritorious acts and lower and miserable births by sinful deeds.

18. రమణీయచరణాః యత్తే రమణీయాం యోని మాప

...రన్ ......కపూయచరణాః యత్తే కపూయాం యోని
మాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా.

ఛాందోగ్య పంచమ ప్రపాఠకము, దశమఖండము 7.

అట్టివారు పుణ్యకర్ములు చేసినవారైన యెడల మంచి యోనులలో పుట్టుదురు. (మంచి జన్మలు పొందుదురు.) వారు పాపకర్మ గలవారైన యెడల శునకసూకరములవంటి నీచ యోనులయందు పుట్టుదురు (నీచజన్మ లెత్తుదురు.)

If they have done good acts, they are born in good -mbs i.e., take to good births. If they have done evil deeds, -ey are born in miserable wombs i. e., take to miserable -rths like dogs and pigs.

19. స్థూలాని సూక్ష్మాణి బహూని చైవ
రూపాణి దేహీ స్వగుణైర్వృణోతి
క్రియాగుణై రాత్మగుణైశ్చ తేషాం
సంయోగహేతు రపరోఽపి దృష్టః.

శ్వేతాశ్వతర అ. 5.12.

జీవ గుణములనుబట్టి కార్యములనుబట్టి మనఃస్థితినిబట్టి జీవాత్మ అనేక స్థూల సూక్ష్మరూపములైన శరీరములను పొందుచున్నది. ఈ కలయికకు కారణము మాత్రము మరియొక చోట కానవగును. (ఈశ్వరునియొక్క జ్ఞానమువలన)

The individual soul (embodied self) takes to many forms, -oss and subtle, based on the qualities belonging to himself, -his actions and to his mental condition. The cause of their -mbination is found to be still another (Paramapurusha).

20. తస్యైతస్య హృదయస్యాగ్రం ప్రద్యోతతే; తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి - చక్షుష్టో వా,

మూర్ధ్నో వా, అన్యేభ్యో వా శరీర దేశేభ్యః, తముత్క్రా
మన్తం ప్రాణోఽనూత్క్రామతి; ప్రాణ మనూత్క్రామన్త
సర్వే ప్రాణా అనూత్క్రామన్తి; సవిజ్ఞానో భవతి, సవిజ్ఞా
మేవాన్వవక్రామతి, తం విద్యాకర్మణీ సమన్వారభేతే పూ
ప్రజ్ఞాచ.

బృహదారణ్యక 4-4

తేజోవంతమైన హృదయాగ్రమునుండి జీవాత్మ క
మునొక్క కంటినుండిగాని, శిరస్సునుండిగాని, శరీరముయొక్క
ఇతర భాగమునుండిగాని, బయటికి వెడలిపోవును. జీవా
శరీరమును విడచి వెళ్ళునప్పుడు దానితోకూడ ముఖ్యప్రాణ
ఇతర ప్రాణములు పోవును. అప్పుడు జీవాత్మ అహం
మమకారములతో వెళ్ళును. ఆ అహంకార మమకారము
అనుకూలమైన నూతన శరీరములో జీవాత్మ ప్రవేశించు
జ్ఞానము, కర్మ, వెనుకటి అనుభవము జీవునితో కూడ పో

The individual soul departs from that brightened
through the eye or head or through any other part of the b
When it departs, the vital force follows; when the vital f
departs, all the other pranas follow. Then the individual s
has particular consciousness and goes to the body whic
related to that consciousness. It is followed by knowle
work and past experience.

21. అజామేకాం లోహిత శుక్ల కృష్ణాం
బహ్వీః ప్రజాం సృజమానాం సరూపాః
అజో హ్యేకో జుషమాణోఽనుశేతే
జహాత్యేనాం భుక్త భోగా మజోఽన్యః.

శ్వేతాశ్వతర

ఒక స్త్రీ కలదు. ఆమె ఎరుపు తెలుపు నలుపు మొదలయిన వివిధరంగుల మోహన స్వరూపము కలిగి తనవంటి పిల్లలనే లెక్క లేనంతమందిని కనుచున్నది. ఆమె కూడ అనాదియైనది. ఆమెయే ప్రకృతి, లేక మాయ. ఆమె ప్రక్కన ఆమెయొక్క మోహజాలములో పడి, ఒక అనాది పురుషుడు బద్ధుడై పడియున్నాడు. ఈయన బద్ధుడైన జీవాత్మ. మరియొక అనాది పురుషుడు ఆమె అనేకులచే ననుభవింపబడుటను చూచి వదలివేసినాడు. ఈయన ముక్త జీవుడు.

There is a single Female (Prakriti or Maya) of red white and black colours who is unoriginated and produces numerous offsprings resembling herself. By her side lies one unborn Male (the individual soul in bondage) being attached to her, while another Male (the freed individual soul) also un-originated, forsakes her seeing her enjoyed by many.

22. అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్
జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః.

శ్వేతాశ్వతర, అ. 1-8.

జీవాత్మ పరమాత్మను తెలిసికొననంతకాలము అశ్వరములైన ప్రాపంచిక సుఖదుఃఖములకు బద్ధుడై యుండును. చావు పుట్టుకల చక్రములో పడి కొట్టుకొనుచుండును. ఎప్పుడైతే జీవాత్మ పరమాత్మను తెలిసికొనునో, అప్పుడు ఈ సంకెళ్ళన్నింటి నుండి విముక్తి చెంది, శాశ్వతానందమును పొందును.

As long as the Individual Soul does not realise the Lord (the Supreme Soul) it gets bound to wordly ephemeral pleasures and sorrows and is subject to the cycle of births and

deaths. When it realises Him, it becomes free from all fetters and enjoys eternal Bliss.

23. ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరా త్సముత్థాయ
పరంజ్యోతి రుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యతే.

ఛాందోగ్య. అష్టమ ప్రపాఠకం. ద్వాదశ. 3

విముక్తుడైన జీవుడు శరీరమునుండి వెడలిన పిమ్మట పరమాత్మను బొంది స్వస్వరూపముతో గూడినవా డగుచున్నాడు.

The freed Individual soul as soon as he leaves this body attains the Supreme soul and shines in his original blissful nature.

[సూ:—యావదధికార మవస్థితి రాధికారికాణాం.

బ్రహ్మసూత్రములు 3—3—32.

ఈ పరిపూర్ణత్వమును చెంది విముక్తులైన జీవాత్మలు భగవన్నియమితమైన ధర్మసంస్థాపనకార్యమును నెరవేర్చు నిమిత్తము - ఆ మహాకార్యము పూర్తియగువరకును, పునర్జన్మము నెత్తవచ్చును. (బౌద్ధమతములో బోధిసత్త్వులను గూర్చి గూడ నిట్లనే చెప్పబడియున్నది.)]

అ యి ద వ హా ర ము

ప ర మా త్మ ను పొం దు ట

(Realisation of God)

1. అథ యత్తపో దాన మార్జవ
మహింసా సత్యవచన మితి
తా అస్య దక్షిణాః

ఛాందోగ్య. కృ. సప్తదశ. 4.

తపస్సు, త్యాగము, అందరియందును సమభావము, అహింస, సత్యము, అనునవియే ఈ యజ్ఞమునకు దక్షిణలు.

Tapas (concentrated meditation) self-sacrifice, treating all alike, non-voilence and truth are the only offerings in this Yagna.

[వ్యా:— అహింసా వ్రతములో దౌర్జన్యరాహిత్యము, సర్వభూతములయందును ప్రేమ, సర్వమానవ సోదరత్వము ఇమిడియున్నవి. భగవంతుని పేరే సత్యమనియు, సత్యమే ధర్మమనియు, పై 3 పాఠములో చదివియున్నాము. గావున సత్యములో ఈశ్వరారాధనము, ధర్మపవిత్రత ఇమిడియున్నవి. పరమాత్మను పొందుటకొరకు చేయబడు త్యాగమయమైన జీవితమే ఈ మహాయజ్ఞము. ఇంద్రాదిదేవతల అనుగ్రహమును పొంది స్వల్పసుఖములను సంపాదించుటకై, పశ్వాదులను చంపి యజ్ఞయాగాదులను గావించుట హీనమైనదని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. (ముండక. ప్ర. ద్వి. 7) ఉపనిషత్తుల ప్రకారము యజ్ఞమనగా త్యాగము. పరమాత్మయొక్క ప్రీత్యర్థము మాతృదేశము యొక్కయు, మానవకోటి యొక్కయు

సేవలో సంపూర్ణ త్యాగము గావించు జీవితమును నడపుట, ధర్మస్వరూపుడగు పరమేశ్వరునియొక్క యుద్దేశ్యమైన ధర్మ సంస్థాపన కార్యములో ఆత్మార్పణము గావించుట, ఈ మహా యజ్ఞము. ఈ మహాయజ్ఞమునకు దక్షిణలు అనగా సాధనములు ఈ సుప్రసిద్ధ మంత్రములో జెప్పబడియున్నవి. ఈ దక్షిణలు సమర్పించి అనగా ఈ సాధనములను ఉపయోగించి ఈ మహాయజ్ఞమును గావింపవలె ననునదియే, భరతవర్షము నాడును నేడును మానవకోటికి ఇచ్చుచున్న సందేశము. ఈ మంత్రములోని ధర్మములను నడిచిన కాలమున మహాత్మా గాంధి తన జీవితధర్మముగను తాను తలపెట్టిన యుద్యమము కన్నిటికిని సాధనములుగను అవలంబించియున్నాడు. ఈ మహా యజ్ఞమైన ధర్మసంస్థాపనను గూర్చి పై 4 వ పాఠముయొక్క 28 నెంబరు మంత్రముక్రింద వ్రాయబడిన వ్రాతను చూడుము.]

2. హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయ దృష్టయే.

ఈశావాస్య. 15

సత్యముయొక్క ముఖము బంగారు పాత్రచే మూయబడినది. ఓ ప్రభువా! సత్యధర్మములకే బద్ధకంకణుడైన నేను సత్యమును ధర్మమును బాగుగా చూచుటకుగాను నా కొరకు ఆ పాత్రను తీసివేసి దానిని తెరచుము.

The face of Truth is covered by a golden lid. O Lord, the opener, I pray, remove the lid and open it for me who is devoted to truth and Dharma so that I may behold it.

[వ్రా:—పరమాత్మకు సత్యమని పేరనియు, ధర్మము

ఈయన యొక్క స్వరూపమనియు, ధర్మమనగా సత్యమే ననియు పైమూడవ పాఠములో చదివియున్నాము.]

3\. సత్యేన లభ్యస్తపసా హ్యేష ఆత్మా
సమ్యగ్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యం
ముండక. తృ. ప్ర. 5.

ఆపరమాత్మ సత్యము చేతను తపస్సు చేతను, సరియైన యదార్థ జ్ఞానము చేతను, బ్రహ్మచర్యము చేతను ఎల్లప్పుడు లభ్యుడు.

God is always attainable by Truth, Thapas (concentrated meditation) true knowledge of God and a disciplined life of absolute purity.

4\. తేషామేవైష బ్రహ్మలోకో యేషాం తపో బ్రహ్మచర్యం
యేషు సత్యం ప్రతిష్ఠితమ్. ప్రశ్న. ప్రథమ. 15.

ఎవరికి తపస్సు, బ్రహ్మచర్యము గలవో, ఎవరియందు సత్యము స్థిరముగా నిలిచియున్నదో, అట్టివారికే పరమపదము కలుగును.

Whosoever performs Thapas (Concentrated meditation and Brahmacharya (a disciplined life of absolute purity) and in whomsoever truth is firmly planted, they alone attain eternal Bliss.

5\. తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయా
ఽఽత్మాన మన్విష్యా. ప్రశ్న. ప్రథమ. 10.

తపస్సుచేతను, బ్రహ్మచర్యముచేతను, శ్రద్ధచేతను జ్ఞానము చేతను పరమాత్మను ఉపాసించవలెను.

One should worship God by Thapas (concentrated meditation) Brahmacharya (a disciplined life of absolute purity,) devotion and true knowledge.

6. అథ యద్యజ్ఞ ఇత్యాచక్షతే బ్రహ్మచర్యమేవ
తద్బ్రహ్మచర్యేణ హ్యేవ యో జ్ఞాతా తం విన్దతే.

ఛాందోగ్య. అష్టమ. పంచ 1.

దేనిని యజ్ఞ మని (త్యాగమయమైన జీవిత మని) చెప్పెదరో, అది బ్రహ్మచర్యము వలననే సాధ్యమైనది. బ్రహ్మచర్యముచేత ఎవడైతే పరమాత్మను తెలిసికొనునో వాడు ఆ పరమాత్మను పొందును.

What is called yagna (a life of sacrifice) can only be possible by the observance of Brahmacharya. Whosoever realises God by Brahmacharya, he attains Him.

[వరా:—పై నె 1 రు మంత్రమువలెనే, ఈ నె 6 రు మంత్రముకూడ త్యాగమయమైన జీవితమునే యజ్ఞమని చెప్పుచున్నది. ఆ మంత్రములో ఆ యజ్ఞమునకు సమర్పించవలసిన దక్షిణలను గూర్చి చెప్పినది. ఈ మంత్రములో నా యజ్ఞమునకు కావలసిన (నిష్ఠ) జీవిత శిక్షణమును గూర్చి చెప్పబడుచున్నది. దానిని బాగుగా జరుపుటకు బ్రహ్మచర్యవ్రతానుష్ఠాన మావశ్యకము. సృష్టిని చేయుటలో ఈశ్వరోద్దేశ్యమైన ధర్మ సంస్థాపన కొరకు, త్యాగమయమైన జీవితమును నడుపుట యజ్ఞము. మాతృదేశము యొక్కయు, మానవజాతియొక్కయు కష్టనివారణ కొరకు కృషి సలుపుట, ధర్మస్థాపనమై యున్నది.

బ్రహ్మచర్యవ్రతము విద్యార్థిదశయగు బ్రహ్మచర్యాశ్రమములో ప్రారంభమై పిమ్మట మానవుని యావజ్జీవితము

వందును అనుష్ఠించబడు ధర్మమైయున్నది. బ్రహ్మచర్యాశ్రమము, గృహస్థాశ్రమము, వానప్రస్థ, సన్యాసాశ్రమములు అన్నియు మోక్షమునకు సాధనములేనని ఛాందోగ్యోపనిషత్తు, ద్వితీయ ప్రపాఠక, త్రయోవింశ ఖండ, నె 1 వ మంత్రములో చెప్పబడియున్నది. గార్గి యను ఆమె, యావజ్జీవము బ్రహ్మచారిణిగనే యుండి జీవన్ముక్తురాలయ్యెను. జనకమహారాజు గృహస్థాశ్రమమును, రాజ్యమును, వదలకుండగనే జీవన్ముక్తుడయ్యెను. యాజ్ఞవల్క్యుడు కొంత కాలము నకు సంసారమును త్యజించి, సన్యాసాశ్రమమును స్వీకరించి ముక్తి నొందెను. జీవన్ముక్తి అనగా ఈ జీవితములోనే మోక్షదశ ననుభవించుట. తర్వాత తక్కిన ఆశ్రమముల నవలంబించినను, అవలంబించకున్నను, ప్రతి బాలుడును బాలికయు బ్రహ్మచర్యాశ్రమము నవలంబింపక తప్పదు. ఈ బ్రహ్మచర్యాశ్రమ విద్యావిధానము ప్రాచీనకాలమున భరత వర్షమును గొప్ప విద్వత్వంతమైన తేజోవంతమైన ధర్మ భూయిష్ఠమైన, ధనధాన్య సమృద్ధికి కళకళ లాడుచుండిన ఐహికాముష్మిక ప్రదమైన అత్యుత్కృష్టమైన గొప్ప నాగరికత గల జాతిగ గావించిన జాతీయ ప్రతిష్ఠాపనము.

ప్రతిబాలునికిని, బాలికకును కూడ సాధారణముగా ఎనిమిదవ సంవత్సరమున (కొన్నివేళల అయిదవ సంవత్సరములోకూడ) ఉపనయన సంస్కారమును చేసి గాయత్రీ మంత్రము నుపదేశముచేసి విద్యాభ్యాసమును ప్రారంభింతురు. ఆ వెంటనే, బాలుడు గురుకులాశ్రమమునకుబోయి అచటనే నివసించుచు ౨౫ లేక ౨౮ సంవత్సరములు వెళ్ళువరకును ఆచా

ర్యులవద్ద విద్య నభ్యసింపవలెను. ఇంటియందుండరాదు. ఆడ పిల్లలకు 16 లేక, 18 సంవత్సరములు వెళ్ళువరకును వివాహ మగువరకును బ్రహ్మచర్యాశ్రమ పద్ధతినే విద్యగరపుచుండిరి. ఆడపిల్లలకును, మగపిల్లలకును, గురుకులాశ్రమములు వేరు వేరుగ నుండెను. ఆడపిల్లలకు ప్రత్యేక గురుకులాశ్రమములు లేనిచోట్ల తమ గృహములయందే విద్య నభ్యసించుచు, బ్రహ్మ చర్యాశ్రమమును నడుపు చుండిరి. తల్లి తండ్రులే ఆమెకు కావలసిన శిక్షణము నిచ్చిరి. వారికి స్నేహితుండైన లేక స్నేహితురాలైన మరియొక గురువుయొక్క సహాయము ఆమెకు లభించును. ప్రతి విద్యార్థియు, విద్యార్థినియు తెల్ల వారుఝామున నిద్రనుండి లేవవలెను. కాలకృత్యములు దీర్చు కొని స్నాన మాచరించి, నిష్ఠగా కూర్చొని, గాయత్రీ మంత్ర మును సూర్యోదయమగువరకును ఉపాసించవలెను. హోమము చేయవలెను. ప్రాణాయామముకూడ నాచరించవలెను. ప్రాణాయామము ఆరోగ్యమునకు బుద్ధివికాసమునకు చాల సహాయకారి. ఇటులనే సాయంత్రము కూర్చొని సూర్యాస్త మయమయి నక్షత్రములు కనుపడువరకును, గాయత్రీ మంత్ర మును ఉపాసించవలెను. ప్రాణాయామమును కూడ చేయ వలెను. గాయత్రీ మంత్రము మిగుల నుత్కృష్టమైనది. దాని ప్రాశస్త్యమును వర్ణించుచు నవీనభారత సంస్కర్తయగు శ్రీ రాజా రామమోహనరాయులవారు కూడ ప్రత్యేకముగ వ్రాసినారు. గాయత్రీ మంత్ర మిది.

ఓం, భూ ర్భువ స్సువః, తత్, సవితుః, వరేణ్యం
భర్గో, దేవస్య,ధీమహీ, ధియో, యోనః ప్రచోదయాత్ ఓం।

దీనియర్థమేమనగా "సర్వలోకములకు ప్రభువు, జ్ఞాన స్వరూపుడు, తేజస్సునకు స్థానము, సమస్త లోకములకు ఆశ్రయుడు, పాపరహితుడు, మంగళకరుడు నగు పరమాత్మను మే ముపాసించుచున్నాము. ఆయన మా బుద్ధిని వికసింపజేసి మాకు జ్ఞానమును ప్రసాదించి మమ్ముల నడిపించును గాక."

ఇది ప్రాచీన భారతవర్షములో ప్రతి బాలుడును బాలికయు పిమ్మట గృహస్థాశ్రమములో ప్రతి పురుషుడు, స్త్రీ కూడ నుపాసించుచుండిన మహామంత్రము. ఇందులో నాకు అన్న వస్త్రముల నిమ్ము నాకు పశువుల నిమ్ము నాకు ధనమునిమ్ము నా శత్రువులను నాశము చేయుము నాకు పుత్రుల నిమ్ము అను మొదలగు స్వల్పకోరికలు లేవు. "నాకు జ్ఞానమును ప్రసాదించి నన్ను ధర్మమార్గమున నడిపించుము" అను ఉత్తమమైన కోరికమాత్రమే కలదు. ఇదియే భారతీయ జాతీయ ప్రార్థన. మానవకోటియొక్క నైతికాభివృద్ధిలో (Moral evolution) గొప్ప పై మెట్టు.

బ్రహ్మచర్యాశ్రమ మనుష్ఠించబడు ఆశ్రమము ఏ గ్రామమునకును మూడుమైళ్ళకంటె సమీపమున నుండరాదు. ఇంక నెక్కువదూరమున నుండవచ్చును. ఇవి (Residential Universities) విద్యార్థులు, ఆచార్యులు, కాపురముండి విద్యాభ్యాసము నొందు విశ్వవిద్యాలయములు. ఇచట విద్యార్థులను సమస్త విద్యాపారంగతులను చేయవలెననియే ఆశయము. ప్రతివిద్యార్థి పదునెనిమిది సంవత్సరముల కాలమువరకు రోజుకు ఇరువదినాలుగు గంటలు ఆశ్రమములోనుండి విద్య నభ్యసించినపుడు ఎన్ని విద్యలనైన సంపాదించగలడు. విద్యార్థి

దశలో తన శరీరమును సుఖపెట్టుకొనవలెనని కోరగూడదు. ఉదయముననే చన్నీళ్ళస్నానము చేయవలెను. ప్రాణాయామము, పిమ్మట శరీరపరిశ్రమ చేయవలెను. అడవికిపోయి సమిధలు తెచ్చుకొనవలెను. చాపమీద పరుండవలెనే కాని మెత్తని పక్కమీద పరుండరాదు. వేదదీక్షను స్వీకరించిన బ్రాహ్మణులయొక్క పిల్లలయినను, రాజకుమారులైనను, ధనవంతులయిన వర్తకుల బాలురయినను, పారిశ్రామికుల వ్యవసాయకుల, కార్మికుల పిల్లలయినను ఒకేచోటనివసించి,ఒకే విధమైన శరీరమునకు సుఖమునుకోరని జీవితమును గడపవలెను. ఈవిద్య అంతయూ ఉచితముగ నివ్వబడుచుండెను. వివిధ విషయములను బోధించుటకు పెక్కుమంది ఆచార్యులుండిరి. సాధారణముగా ప్రతి ఆచార్యుడును చాల విద్యలలో నిపుణుడుగనే యుండెను. విద్య ముగించి ప్రధానాచార్యునొద్ద (Certificate) శిక్షణ జయప్రదముగా ముగించినటుల పత్రమును పొంది, గృహమున కేగునప్పుడు ప్రతి విద్యార్థి తన కుటుంబ శక్తికొలది గురుదక్షిణను సమర్పించి పోవుచుండెను.

ఆశ్రమములో ప్రతి విద్యార్థి అత్యంతమైన నైతిక శిక్షణమును పొందెను. స్త్రీలతో కలిసి మెలసి యుండరాదు. వారితో నవ్వులాటలు, కేళింతలు సరససల్లాపములు కూడదు. అందరు స్త్రీలను తల్లులవలె బహుమర్యాదగాను, పవిత్రముగాను చూడవలెను. కామోద్రేకము వలన ఇంద్రియము పడిపోయినచో అంతవరకు జరిపిన బ్రహ్మచర్యవ్రత మంతయు వ్యర్థమగును. మరల బ్రహ్మచర్యవ్రతమును ప్రారంభించవలెను. మాంసాహారము కూడదు. ప్రస్తుత నవనాగరికులగు విద్యార్థు

లుపయోగించుచున్నట్టుల చుట్టలు, బీడీలు, సిగరెట్లు, నస్యము మొదలగు వాటిని ఆ కాలపు విద్యార్థులు ఎరుగనే ఎరుగరు. అప్పటి విద్యార్థి హృదయ పారిశుద్ధ్యము కలిగి జితేంద్రియుడై భక్తి జ్ఞాన వైరాగ్యముల నభ్యసించి, గొప్ప ఆధ్యాత్మిక సంపన్నుడయ్యేను. విద్యార్థికి త్యాగము, సేవ ఈ రెండు జీవితపరమావధిగ నేర్పబడెను. విద్యా విధానవిషయములో, (1) వేదాధ్యయనము — దీనితో నిరుక్తము, శిక్ష, వ్యాకరణము, ఛందస్సు (కవిత్వము) అను భాషావిషయిక జ్ఞానము; (2) వేదాంతశాస్త్రము — ఉపనిషత్తులు మొదలగునవి, తర్కశాస్త్రము (Logic) మానసికశాస్త్రము (Psychology) (3) ఆయుర్వేదము — శరీరశాస్త్రము, జంతు, వృక్ష, ప్రకృతి శాస్త్రములు (4) జ్యోతిశ్శాస్త్రము, గణితశాస్త్రము, రేఖా గణితము, భూగోళశాస్త్రము, భూగర్భశాస్త్రము (5) ధనుర్వేదము — సైనిక శిక్షణము (6) శిల్పవేదము — ఇంజనీయరింగు, శిల్పము, చిత్తరువులు, (7) అర్థశాస్త్రము — ఆర్థిక రాజకీయశాస్త్రము, ప్రభుత్వవిధానము (8) ధర్మశాస్త్రము — నీతి చట్టములు (Law) సాంఘికశాస్త్రము (Sociology) కుటుంబమునకు సంఘమునకు దేశమునకు విధులు మొదలగునవి. (9) గాంధర్వవేదము — సామవేదము మొదలగు సంగీత శాస్త్రము. (10) వృత్తివిద్యలు — వ్యవసాయము, తోటలు వేయుట, పరిశ్రమలు, చేతిపనులు, వర్తకవ్యాపార విద్యలు.

ఈ విద్యలన్నియు ఆ ఆశ్రమములలో నేర్పబడుచుండెనియు విద్యార్థి ఆశ్రమమును వదలివచ్చుటకు ముందుగా

కామశాస్త్రము (Sexual Sceince) అనగా భార్యతో ధర్మముగాను, సౌఖ్యముగాను ఎటుల ప్రవర్తింపవలెనో, మంచి పుత్రులను పుత్రికలను కని యెటుల పెంచవలెనో, దానినికూడ నేర్పి పంపిరనియు, శ్రీ దయానంద సరస్వతి స్వాములవారు తమ సత్యార్థప్రకాశికలో వ్రాసియున్నారు. మనుస్మృతిలో కూడ నిటులనే చెప్పబడినది. అయితే విద్యార్థులకును, విద్యార్థినులకును విద్యావిధానములో కొంత భేదముండెను. అంతేగాక, ప్రతి విద్యార్థికి జీవితములో పనివిద్యలు ప్రవృత్తివిద్యలు ఎక్కువ అవసరములో వాటి నెక్కువ నేర్పుచుండిరి. ధర్మము, సత్యము, తపస్సు, ఇంద్రియ నిగ్రహము హృదయపారిశుద్ధ్యములతో బాటు "మానుషంచ స్వాధ్యాయ ప్రవచనేచ" అనగా ఐహికవిద్యలను సంఘమునకు దేశమునకు మానవజాతికి చేయవలసిన సేవావిద్యలను కూడ నేర్చుకొని ఆచరించుచు ఇతరులకు బోధింపుము అనియు, "ప్రజాచ, ప్రజనశ్చ ప్రజాతిశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ" అనగ ధర్మపత్నికి, మంచి పిల్లలను కనుటకు పెంచుటకు, కుటుంబ సుఖమునకు, సంబంధించిన ధర్మములను కూడ నేర్చుకొని ఆచరించుము, ఇతరులకు బోధింపుము" అనియు తైత్తిరీయోపనిషత్తు, శిక్షావల్లి, అనువాకము, నవమ మంత్రములో శాసించబడినది.

ఇంకొక ముఖ్యమైన విషయమునుగూర్చి చెప్పి ఈ బ్రహ్మచర్యాశ్రమమును గూర్చిన షరాను ముగించెదను. ఉపనిషత్తుల కాలము తరువాత చాల శతాబ్దములవరకును ఈ శిక్షణమంతయు పురుషులతో బాటు స్త్రీలకును (బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్ర విభేదములు లేకుండా ఆర్యధర్మము

క్రింద చేరిన యావత్తు భారతజాతికిని యివ్వబడినది. యజుర్వేదము 26-2 వ మంత్రములో స్పష్టముగా "బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులందరును, స్త్రీలును, అందరు మానవులును వేదముల నభ్యసించి యితరులకు బోధించవలెను" అని స్పష్టముగా నున్నది. ఇటులనే అథర్వణవేదము 11-16-3, 18మంత్రములలో బాలురు బ్రహ్మచర్య విధానమును అనుష్ఠించి, విద్యలు నేర్చుకొని, పిమ్మట స్త్రీల తను ఇచ్చవచ్చిన మంచి ఆడపిల్లలను వివాహమాడవలెనో, అటులనే బాలికలుగూడ బ్రహ్మచర్య విధాన ప్రకారము వేదములను ఇతర విద్యలను అభ్యసించి పిమ్మట తమ ఇచ్చవచ్చిన యోగ్యులైన విద్యావంతులైన పురుషులను వివాహమాడవలెను అని చెప్పబడినది. శ్రౌత సూత్రములలో భార్య యజ్ఞకాలమున మంత్రములను చెప్పవలెను అని యున్నది. ఈ పై మంత్రములను శ్రీ దయానంద సరస్వతీ స్వాములవారు తమ సత్యార్థప్రకాశికలో వ్రాసియున్నారు. దుర్మార్గులైన రావణాసురుడును లంకలోని రాక్షసులును, వేద పారాయణము చేయుచుండిరని వాల్మీకి రామాయణములో చెప్పబడియున్నది.

కాని చాల శతాబ్దములకు పిమ్మట చాలమంది వేదాధ్యయనము చేయుటను మానివేసినారు. అటుల వేదాధ్యయనము చేయనివారి నందరిని శూద్రులుగ చేసినారు. పిమ్మట శూద్రులు స్త్రీలు వేదములు చదువుట కధికారము లేదని వ్రాసినారు. కాని వేదాంత విజ్ఞానముపొందుటకును, మోక్షము పొందుటకును, శూద్రత్వము స్త్రీత్వము అడ్డురాదనియే వ్రాసి

నారు. స్త్రీలకును శూద్రులకును వేదములలోని జ్ఞానము నిచ్చుటకే శ్రీ మహాభారతము, శ్రీమద్భాగవతము పుట్టిన వన్నారు. శ్రీమహాభారతమునకు పంచమ వేదమని పేరుపెట్టినారు. వేదవిద్యయందు శ్రద్ధగల శూద్రులు ద్విజులగుట, ద్విజులు శూద్రులుగ చేయబడుట జరుగుచుండెను. పుట్టుకను బట్టిగాక గుణకర్మలను బట్టియే వర్ణవ్యవస్థ జరుగుచుండెడిదని శ్రీమద్భాగవతములో వ్రాయబడినది. అప్పటి కాలమునకు స్త్రీలు శూద్రులు వేదము చదువుటలేదు. కాని వేదాంత విజ్ఞానమును శౌనకాది మహాఋషులకు కలుగచేయుటకు శ్రీమద్భాగవతము మొదలగు పురాణములను చెప్పినవారు శూద్రుడగు సూతమహర్షియే. శ్రీమద్భాగవత సప్తమస్కంధములో ధర్మరాజునకు నారదుడు ఈ క్రిందివి సర్వవర్ణముల ధర్మములై యున్నవని బోధించెను:—

"సకల వర్ణంబుల జనులకు సత్యంబును, (Truth) దయయును, (Love) నుపవాసాది తపంబును, (Thapas) శౌచంబును, సైరణయు, సదసద్వివేకంబును, మనోనియమంబును, బహిరింద్రియ జయంబును, (Self control) హింసలేమియు, (Nonviolence) బ్రహ్మచర్యంబును, (Brahmacharya) దానంబును, (Self sacrifice) యథోచిత జపంబును, సంతోషంబును, మార్దవంబును సమదర్శనంబును (Human equality) మహాజన సేవయు, (Service to country and humanity) గ్రామ్యంబులయిన కోరికలు మానుటయు, నిష్ఫలక్రియలు విడుచుటయు, మితభాషిత్వంబును, దేహంబుగాని తన్ను వెదకి కొనుటయు, నన్నోదకంబులు ప్రాణులకుం బంచియిచ్చుటయు,

ప్రాణులందు దేవతాబుద్ధియు నాత్మబుద్ధిం జేయుటయు, (…ve all as part of God and as one's own self) శ్రీనారాయణ చరణ స్మరణ కీర్తన శ్రవణ సేవార్చన నమస్కార దాస్యాత్మ సమర్పణ సఖ్యంబు లనియెడి త్రింశల్లక్షణంబులు కలుగవలయు.”

దీనినిబట్టి బ్రహ్మచర్యము, మానవసేవ, దేశసేవ, ఆత్మ సమర్పణము, తపస్సు, త్యాగము, అందరియందును సమభావము, అహింస, సత్యము, భక్తి, జ్ఞాన, వైరాగ్యములు మొదలగు సద్ధర్మము లన్నిటిని అందరు మానవులును అనుష్ఠించి మోక్షమును పొందుట విధియని స్పష్టపడుచున్నది.

కాలక్రమేణ నైతిక పతనము కలిగినది. ఇటీవల దేశములో ప్రసరించిన పాశ్చాత్య నాగరికతా ప్రచండ వాయువుచే బ్రహ్మచర్యము సాంతముగను ఆధ్యాత్మిక జీవితము …కనుకొట్టుకపోయినది. హిందూసంఘములోని బ్రాహ్మణుని చెప్పుకొనెడివారలలో కూడ వేదము చదువుకొన్న వారి వేళ్లమీద లెక్కించవచ్చును. ఆ వేదపండితులు కూడ …ను చదువుకోరు. వారి కుమాళ్ళు వేదము చదువరు. దీనిబట్టి మనుస్మృతి ప్రకారము అందరు శూద్రులే అయి ఎవరికిని ద్విజత్వములేదు. అందరు సమానులైనారు. నాడు ఆధ్యాత్మిక నైతికోన్నతిలో అందరు సమానులు. ఆధ్యాత్మిక నైతిక పతనములో అందరు సమానులు మిగుల శోచనీయమగు స్థితిలో నున్నాము.

ప్రస్తుత కాలమున మరల ఉత్కృష్టమైన బ్రహ్మ …శ్రమ పద్ధతిని మన భారతీయ యువకులకును, యువతుల

కనుక విద్యగరపుట ఎట్లు? మరల మన జాతిని ఉన్నతస్థితి
తెచ్చుట ఎట్లు? అనునదియే ప్రస్తుత ప్రధాన జాతీయ విద్యా
సమస్య. శ్రీ దయానంద సరస్వతీ స్వాములవారు వర్ణభేదము
లేకుండ బాలురకు వేరుగను, బాలికలకు వేరుగను, గురుకుల
ఆశ్రమములను స్థాపించి బ్రహ్మచర్యాశ్రమ పద్ధతినే విద్య
గరపుటకు ఏర్పాటు చేసినారు. శ్రీ వివేకానంద స్వామివా
"మరల గురుకులవాసమున మన బాలురను, బాలికల
విద్యాభ్యాసము చేసి బ్రహ్మచర్యాశ్రమమును సత్పురుల అత్య
వసరమై యున్నది. విద్యావిధానములో ప్రస్తుత కాల
అవసరమైన మార్పులను చేసికొనవచ్చును. ప్రస్తుత పాశ్చా
ప్రకృతిశాస్త్ర విజ్ఞానమును కూడ మనము తీసికొనవలె
ఇంగ్లీషుభాషను కూడ మన పిల్లలకు నేర్పవచ్చును. ఇప్పు
విశ్వవిద్యాలయములలో గుమాస్తాలుగ పనిచేయు విద్య
మాత్రమిచ్చుచున్నారు. దానివలన ప్రయోజనమేమియు
లేదు. భోజన సంపాదనకు అవసరమైన వృత్తి విద్యలనుక
మనము నేర్పవలెను. దేశములోని అందరి జనులలోను
యైన విద్యావ్యాపకము చేయవలెను. విద్యార్థుల యొక్క
విద్యార్థినుల యొక్కయు శారీరక మానసిక పటిమ
పాటు నైతిక ఆధ్యాత్మిక తేజస్సునుకూడ కలుగచేయవలె
అప్పుడే భారతజాతి ప్రపంచములోని స్వతంత్ర జాతుల
ఉత్తమ స్థానమును పొందగలదు." అని చెప్పియునా
ఇకముందు మనము స్థాపించెడి జాతీయ విద్యావిధాన
సమస్త వర్ణముల వారికిని హిందూ, మహమ్మదీయ, క్రై
భేదములేక అందరు భారతీయులకును వినియోగపడునదై యు

లెను. భారతజాతిఅంతయు స్పైకి తేవవలెను. కావున మన (సూ)నాయకులును, విద్యావంతులును, జాతీయ విద్యాశాలల నిర్వాహకులును ఎట్టుల బ్రహ్మచర్యమును భారతీయ యువకులలో స్థాపింపవలెనో మిగుల ఆతురతతోను, శ్రద్ధతోను (ఆ)లోచించవలసి యున్నది.]

7\. అహం వృక్షస్యరేరివా ఊర్ధ్వపవిత్రో వాజినీవ
స్వమృతమస్మి. తైత్తిరీయ. శిక్ష. దశమ.

నాయొక్క అహం అనెడి (అహంకారమనెడి) వృక్షము నశింపచేయువాడను అగుదునుగాక! నేను మిక్కిలి పవిత్రుడనై భోక్తయగు పరమాత్మకు అనుభవనీయ మగువాడను అగుదును గాక! (నేను మిక్కిలి పవిత్రుడనై ధర్మస్వరూపుడగు పరమాత్మ సృష్టిచేయుటలోగల ఉద్దేశ్యమగు ధర్మసంస్థాపన (య)జ్ఞములో సమిధను అగుదునుగాక! అనగ భగవంతునికి పూర్ణముగ ఆత్మార్పణము గావించెదను గాక!)

May I destroy the tree of my own Aham (self-importance) May I become absolutely pure and renounce myself completely in the cause of God (which is the establishment of Dharma) May I become a worthy instrument in His hands and a worthy offering for that great yagr (sacrifice).

[సూ రా:—ఈ గొప్పమంత్రమున కిది శ్రీ రామానుజాచార్యులవారు (విశిష్టాద్వైత స్థాపకులు) గావించిన అర్థము.]

8\. యస్త్వవిజ్ఞానవా న్భవత్యమనస్క స్సదాఽశుచిః
నస తత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి.
కఠ. ఉ. తృ. 7.

ఎవడు ఎల్లప్పుడు అశుచియై స్వాధీనపడని మనస్సు కలవాడగునో వాడు జ్ఞానహీను డగును. వాడు ఆ పరమపద మును పొందడు. దుఃఖపూరితమైన సంసారమునే పొందును.

Whosoever is always impure and has no control over his mind, he becomes devoid of true knowledge. He cannot attain Bliss. He is only immersed in grief.

9. యస్తు విజ్ఞానవాన్భవతి, సమనస్కః సదా శుచిః
సతు తత్పద మాప్నోతి, యస్మాద్భూయో నజాయతే
కఠ. ప్ర. తృ. 8.

ఎవడైతే యెల్లప్పుడు పవిత్రుడై వశ్యపడిన మనస్సు కలవాడగునో వాడు జ్ఞానవంతుడగును. ఏది కలిగినయెడల పునర్జన్మము లుండవో అట్టి పరమపదమును వాడు పొందుచున్నాడు.

Whosoever is always pure and self-controlled he alone can attain true knowledge. He can attain that blissful state in which there will be no briths and deaths.

[సారాం:—మనఃపారిశుద్ధ్యము, ఇంద్రియ నిగ్రహము, ఈశ్వరునిచేరు ఆధ్యాత్మిక జీవితమునకు ప్రథమ అవశ్యకము లని ఉపనిషత్తులు చెప్పుచున్నవి.]

10. పరాచః కామా ననుయన్తి బాలా
స్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్ - కఠ. ద్వి. ప్ర. 2
న సాంపరాయః ప్రతిభాతి బాలం
ప్రమాద్యన్తం విత్తమోహేన మూఢమ్
అయం లోకో నాస్తి పర ఇతి మానీ
పునః పున ర్వశ మాపద్యతే మే. - కఠ. ప్ర. ద్వి. 6.

అల్పజ్ఞులు విషయ కామోపభోగములలో నిమగ్నులై అంతటను వ్యాపించియున్న మృత్యుపాశమును పొందుచున్నారు. ధనమోహముయొక్క వలలోపడిన మూఢుడగు అవివేకికి శ్రేయస్సాధనమగు ఉత్తమమార్గము మనస్సునకెక్కదు. అతడు ఈ కనపడుచున్నదే లోకము, ఇంతకన్న మరియొకటిలేదు, అని తలచుచున్నాడు. మరల మరల నా అధీనమును (నరకమును) పొందుచున్నాడు. అని యమధర్మరాజు నచికేతునితో చెప్పెను.

Yama said to Nachiketa:—

(Unwise) Ignorant people are immersed in sensual pleasures and attain chains of Death which is pervading all round. The stupid and ignorant man who is greedy for wealth (whose object in life is only the acquisition of wealth) cannot think of the noble path that leads to Bliss. To him this world is everything and he cannot conceive of anything beyond the pleasures of this world. So he comes again and again under my control i. e to hell.

11. సర్వే వేదా యత్పద మామనన్తి
తపాగ్ంసి సర్వాణి చ యద్వదన్తి
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి
తత్తేపదగ్ం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్.

కఠ. ప్ర. ద్వి. 15.

సమస్త వేదములు ఎవనిని గమ్యస్థానమని చెప్పుచున్నవో సర్వతపస్సులును ఎవ్వనిగూర్చి చేయబడుచున్నవో బ్రహ్మచర్యవ్రతము లన్నియు ఎవనిని కోరి ఆచరించబడుచున్నవో, ఆ గమ్యస్థానమును గూర్చి నీకు సంగ్రహముగా చెప్పుచున్నాను. ఆపరమాత్మకు "ఓం" అని పేరు.

The goal which all Vedas proclaim, whom all Tapas leads to and desiring whom all Brahmacharya is observed—I tell briefly to you that He is "Om".

12. ప్రణవో ధనుశ్శరో హ్యాత్మా
బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే.

ముండక. ద్వి. ద్వి. 4

ఓమిత్యేవం ధ్యాయథాత్మానం
స్వస్తి వః పారాయ తమసః పరస్తాత్.

ముండక. ద్వి. ద్వి. 6.

(ప్రణవము) ఓంకారము ధనుస్సు, జీవుడే బాణము, పరబ్రహ్మమే లక్ష్యము, అని చెప్పబడుచున్నది.

అంధకారమున కావలి యొడ్డున నున్న గమ్యస్థానమును చేరుటకు గాను పరమాత్మను "ఓం" అని ధ్యానముచేయుడు. మీకు సమస్త శుభములు కలుగును.

[Pranava] "Om" is said to be the bow, Jeevaatma [individual soul] is called the arrow and Paramaatma the target.

In order to reach the goal which is on the further shore beyond darkness, meditate on God as "Om". All blessings will be showered on you.

[మరా:—ప్రణవము యొక్క ప్రాధాన్యము మాండూక్యోపనిషత్తులో ప్రత్యేకముగా చెప్పబడినది. ఓం అనునది అకారము, ఉకారము, మకారము, ఈ మూటిని ఏకముచేయు నాదరూపమగు అర్ధమాత్ర, అను నాలుగు పాదములుగలది. "అ" కారము మేలుకొనియున్న జాగ్రదవస్థలో నున్న మానవునికి (జీవాత్మకు) జ్ఞానమునొసంగువాడు, జాగ్రదవస్థకు ప్రభువు. "ఉ" కారము స్వప్నావస్థకు ప్రభువు. జీవునికి

స్వప్నావస్థకు సంబంధించిన జ్ఞానము నొసంగువాడు. "మ" కారము సుషుప్త్యవస్థలో జీవునికి పరమానందము నొసంగు వాడు. "నాదరూపము" సుషుప్తి కానిది, మేల్కొన్నదికానిది, స్వప్నము లేనిదిఅగు (తురీయ) యోగావస్థలో (అత్యంత మైన మనోనిగ్రహముచేసి కేవలము ఈశ్వరునిమీద మనను నిల్పుటవలన ప్రపంచమును తన శరీరమును మరచిపోవుచుండెడి యోగసమాధిలో) జీవునికి పరమానందము నొసంగువాడు, నగు పరమాత్మయొక్క నాలుగు స్వరూపములు కలిసి "ఓం" అను ప్రణవము అయిన దని ఆ యుపనిషత్తు వర్ణించుచున్నది. అట్టి పరమాత్మ "ప్రపంచోపశమం శాన్తం శివ మద్వైతం" అని చెప్పబడినది అతడే తెలియబడవలసినవాడు. అతనిని వాసుదేవుడని పిలుతురు. సుషుప్త్యవస్థలో జీవుడు తాత్కాలిక ముగా పరబ్రహ్మములో నైక్యముచెంది ఆయనలో విశ్రమిం చుచు బ్రహ్మానందమును అనుభవించుచుండునని బృహదారణ్య కోపనిషత్తులో చెప్పబడియున్నది.]

13. సహోవాచ నవా అరే పత్యుః కామాయ పతిః
ప్రియో భవతి, ఆత్మనస్తు కామాయ
పతిః ప్రియో భవతి; నవా అరే జాయాయై
కామాయ జాయా ప్రియా భవతి, ఆత్మనస్తు
కామాయ జాయాప్రియా భవతి; నవాఅరే
పుత్రాణాం కామాయ పుత్రాః ప్రియా
భవన్తి ఆత్మనస్తుకామాయపుత్రాః ప్రియాభవన్తి;
..........నవా అరే భూతానాం

> కామాయ భూతాని ప్రియాణి భవన్తి, ఆత్మ
> నస్తు కామాయ భూతాని ప్రియాణి భవన్తి;
> ....ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోత
> వ్యో, మంతవ్యో నిధిధ్యాసితవ్యో మైత్రేయి
> ఆత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాత
> ఇదం సర్వం విదితమ్.
>
> బృహదారణ్యక. 4-5-6.

యాజ్ఞవల్క్యుడు తన భార్యయగు మైత్రేయితో నిటుల చెప్పెను. ప్రియురాలా! భార్య భర్తను ప్రేమించుట భర్త కొరకు కాదు. భర్త భార్యను ప్రేమించుట భార్యకొరకు కాదు. తమ ఆత్మతృప్తికై ప్రేమించుచున్నారు. పుత్రులను తల్లిదండ్రులు ప్రేమించుట పుత్రుల కొరకుగాదు. తమ యొక్క ఆత్మతృప్తికొరకై ప్రేమించుచున్నారు. మనము భూతములను ప్రేమించుట వాటి కొరకుగాదు. మన ఆత్మతృప్తికొరకై ప్రేమించుచున్నాము. (మానవుని హృదయములో ప్రేమ అను సద్గుణము నాటబడియున్నది. దానికి దయ అనికూడ పేరు. ఇతడు తన దారాపుత్రాదులను పొరుగువారిని ప్రేమించుట మూలముగా నా సద్గుణములను వృద్ధి చేసికొననియెడల క్రతికపతనము నొందుచున్నాడు. కుటుంబముయొక్కయు, ఇరుగు పొరుగు వారియొక్కయు, ప్రేమ, లోకమును విశ్వమును ప్రేమించుటను నేర్చుకొనుటకు ముఖ్యమైనమెట్టు. భగవంతుడు ప్రేమస్వరూపుడు గనుక ఆయనను పొందుటకు మాత్రృదేశమును మానవకోటిని సమస్తభూతములను విశ్వమును ప్రేమించుట అవసరమైయున్నది.) నాప్రియురాలైన మైత్రేయి! పరమాత్మను గూర్చి వినవలెను. ధ్యానమనన

ములను చేయవలెను. వినుటవలనను ధ్యానమననముల వలనను ఆయనను తెలిసికొనినపుడు పైన చెప్పబడిన దంతయు పూర్తిగా తెలియును.

Yaagnavalkya said to his wife Maitreyi :—It is not for the sake of the husband, my dear, that he is loved, but for the sake of one's own soul, that he is loved. It is not for the sake of the wife, my dear, that she is loved, but for the sake of one's own soul that she is loved. It is not for the sake of sons, my dear, that they are loved but for the sake of one's own soul that they are loved. It is not for the sake of beings that they are loved but for the sake of one's own soul that they are loved. [If man does not develop the divine virtue of love that is implanted in him by loving his wife, children and neighbours, he becomes degraded. Domestic and neighbourly love is a step in the direction of developing universal love which is necessary for the realisation of God who is love itself]. The supreme self, my dear Maitreyi, should be realised, should be heard of, reflected and meditated upon. When the self is being realised, reflected and meditated upon, all this is known.

[వ్రా:—ఏకాదశోపనిషత్తులలో కెల్ల బృహదారణ్యకోపనిషత్తు గొప్పదని శ్రీ శంకరాచార్యులవారు దాని ప్రత్యేక వ్యాఖ్యానమును వ్రాసినారు. అసలు స్వభావములో జీవేశ్వరుల యేకత్వమునుగూర్చి అది ప్రధానముగ చెప్పినది. కొన్నిశతాబ్దములకు పిమ్మట "నేను నాతండ్రి యొకటే" అని ఏసుక్రీస్తు ప్రభువు చెప్పినాడు. యాజ్ఞవల్క్య మహర్షి మహావిద్యాంసురాలగు తన భార్యయైన మైత్రేయికిని జీవన్ముక్తుడైన జనక మహారాజునకును జేసిన అద్వైత తత్త్వ బోధయే ఈ ఉపనిషత్తులో ప్రధానభాగము నాక్రమించుచున్నది.]

14. ప్రియ మిత్యేన దుపాసీత.

బృహదారణ్యక, 4-1-3

ఆయనను 'ప్రేమ' యని (ప్రేమస్వరూపుడుగా) ఉపాసించవలెను.

God should be warshipped as 'Love'.

15. తదేత త్ప్రేయః పుత్రాత్, ప్రేయో విత్తాత్,
ప్రేయోఽన్యస్మా త్సర్వస్మాత్ అన్తరతరం
యదయమాత్మా సయోఽన్యమాత్మనః
ప్రియం బ్రువాణం బ్రూయాత్
ప్రియం రోత్స్యతీతి ఈశ్వరోహ తథైవస్యాత్
ఆత్మాన మేవ ప్రియ ముపాసీత,
స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే
నహాస్యప్రియింప్రమాయుకం భవతి.

బృహదారణ్యక. 2-4-8

పరమాత్మ మనకు పుత్రునికన్న ప్రియమైనవాడు. ధనముకన్న ప్రియమైనవాడు. ఇతరమైన దేనికంటెను ప్రియమైనవాడు. మన హృదయములోపల నున్నాడు. పరమాత్మకంటె దేనినైనను ప్రియముగా నెంచువానితో అన్నిటికంటె పరమాత్మనే ప్రియముగా నెంచువాడు "నీవు ప్రియముగా నెంచునది నాశమగును, అనగా మరణించును'' అని చెప్పినచో అటుల చెప్పుట కతనికి అర్హత కలదు. నిజముగా నటుల జరుగును. పరమాత్మనే మిక్కిలి ప్రియతమమైనవానిగా ఉపాసించవలెను. పరమాత్మనే ప్రియమైనవానిగా నుపాసించువానికి ఇతర ప్రియమైనవేమియు మరణించునవి కావు.

The Parabrahma is dearer than a son, dearer than wealth, dearer than everything else and is innermost. Should a person holding Brahman as dearer say to one, calling anything else dearer than Brahman, "what you hold dearer will die" he is certainly competent to say so, it will indeed come true. One should meditate upon Brahman alone as dear. Of him who meditates upon Brahman alone as dear the, dear ones are not mortal.

[తా:— భక్తుడు భగవంతుని తనకు తండ్రి యనియు తల్లియనియు ప్రేమించును. శ్రీ రామకృష్ణపరమహంస భగవంతుని తల్లియని యుపాసించి యున్నాడు. ఏసుక్రీస్తు ప్రభువు భగవంతుని తండ్రిగ నుపాసించినాడు. భగవంతుని ప్రేమించుటయనగా ఆయనను శుష్క-స్తోత్రము చేయుటగాదు. ప్రతిదినము భగవంతుని ధ్యానించుట వలనను ఆయనయొక్క కల్యాణగుణములను వర్ణించి మననము చేయుటవలనను ఆ కల్యాణగుణములలో కొన్నియైనను మానవులలో నలవడుటకును మానవులలో హృదయపారిశుద్ధ్యము వృద్ధిచెందుటకును మనశ్శాంతి, మనోధైర్యము ఆనందము కలుగుటకును తోడ్పడగలదు. కాని చేయవలసినపని యేమనగా ఆయనకు ప్రియమైన మానవకోటిని మాతృదేశములోని ప్రజలను ప్రేమించి వారి కష్టములనే తమవిగా నెంచి తన్నివారణకై వారికి సేవ చేయవలయును. ద్వేషమునకు హృదయమున నెచ్చటను తావుండగూడదు. ధర్మసంస్థాపన కార్యమును చేయుటలో ధర్మమునకు వ్యతిరేకపక్షమున నున్నవారితో పోట్లాడవలసివచ్చినను వారిని ద్వేషించకుండగనే పోరాడవలెను. వారు అధర్మమును విడిచి మంచి మార్గమునకు రావలెననియే అనుక్షణము కోరికయై యుండవలెను. వ్యతిరేకించునది ప్రతిఘటిం

చునది అధర్మము మాత్రమే. మానవులమీద ద్వేషముండ కూడదు. నీకు అపకారము చేసినవారిని సయితము ప్రేమింపుము అని ఉపనిషన్మతము.]

16. తదమృత మభయం.

ఛాందోగ్య - అష్ట-తృతీయ. 4

ఏష ఉ ఏవవామనీ రేష హి సర్వాణి వామాని
నయతి సర్వాణి వామాని నయతి య ఏవం వేద.

ఛాందోగ్య - చతుర్థ, పంచదశ. 3

ఏత ద్విదు రమృతా స్తే భవన్తి. అథేతరే దుఃఖమే వాపి యన్తి.

బృహదారణ్యక. 4-4-14.

ఈ పరమాత్మయే అమృతము. సమస్త భయములను పోగొట్టునది. (ఈ పరమాత్మ నుపాసించువారికి దుఃఖ ముండదు. ఆనందమే కలుగును. దేనిని గూర్చి గాని భయముండదు. మంచిధైర్యము కలుగును. ధైర్యముతో ధర్మపక్షమున పోరాడగలరు.)

ఈ పరమపురుషుడు (ఆశ్రితులకు) భక్తులకు శ్రేయస్సు కలుగచేయువాడు. వీడేకదా సమస్త కళ్యాణములను పొందించువాడు. దీని నిట్లు తెలిసికొనువాడు సమస్త శోభనములను పొందును. (పరమేశ్వరుడు తనతో కూడ నున్నాడు. తనకు సర్వావిధములను సహాయము చేయును. తన జీవితావసరములను సమకూర్చును. తనను మంచిమార్గమున నడపును. కష్టములు లేకుండ చేయును. కష్టము లొకవేళ వచ్చినను అవి అన్నియు తన మేలుకొరకే అను విశ్వాసముతోను ధైర్యముతోను

...క్తుడు తన విధ్యుక్త ధర్మములను నెరవేర్చ గలడు.) పరమే ...ని తెలిసికొన్నవారు అమృతత్వమును పొందుదురు. ఇత ...కు (పరమాత్మను తెలిసికొననివారికి) దుఃఖమే కలుగును.

Paramaatma is Bliss and gives protection from fear. ...ere will be no grief to the devotee. He will only have ... He will have no fear about anything. He will be very ...rageous. He can fight with great courage for the right ...use).

It is this great God that causes good to the devotees. ...is He that showers all blessings on them. He who realises ...is will get all blessings. (The devotee can discharge his ...ties with courage under the faith that God is with him and ...s him in all ways, that he will supply him with all the ...essities of life and guide him in a proper path, that by the ...ace of God he will be free from all difficulties, and that even ...difficulties come they will be only for his good).

Those who realise Parabrahma attain eternal Bliss. Those ...o don't realise Him get only misery.

17. జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వ, స్తతస్తుతం పశ్యతే నిష్కలం ధ్యాయమానః.

ముణ్డక. తృ. ప్ర. 8.

నిరవయవమైన సర్వేశ్వరుని ధ్యానించువాడు, పర ...త్మ యొక్క అనుగ్రహముచేత పరిశుద్ధమైన అంతఃకర ...ము కలవాడై పిమ్మట ఆ పరమాత్మను చూచుచున్నాడు.

He who meditates upon God will become purified and ...ains mental purity by His grace. Then he will realise God ...lly.

[వరా:—ఇది పాపాత్ములకు మంచిమార్గమునకు రా ...సిన పని పిలుపు. పాపములు కలవాటుపడినవారు నిరాశ ...చదనక్కరలేదు. వారు పశ్చాత్తప్తులై ఈశ్వరధ్యానమును

అభ్యసించినచో ఈశ్వరుని అనుగ్రహమువలన క్రిమముః
పరిశుద్ధులై పాపచింత లన్నియు నశించి మనఃపారిశుద్ధ్యమ
నొందుదురు. పిమ్మట మంచి భక్తులై, జ్ఞానులై, కర్మయో
గులై ఈశ్వరుని పొందుదురు. దుర్గుణముల కలవడినవా
బాగుపడి ఉత్తమమార్గమునకు వచ్చి పరిశుద్ధులై బ్రహ్మజ్ఞా
మును పొందవలయు ననియే ఈశ్వరోద్దేశ్యము. బాగుపడ
యునని ప్రయత్నించువారికి ఈశ్వరసహాయము కలుగును

18. మహాన్తం విభు మాత్మానం
మత్వా ధీరో న శోచతి.

కఠ. ద్వి. వ్రి.

ఉత్కృష్టుడును సర్వవ్యాపియును అగు పరమేశ్వ
ధ్యానించి జ్ఞానియైనవాడు దుఃఖరహితు డగుచున్నాడు.

The wise man becomes free from all grief by meditati
upon the great all-pervading God.

19. యుఞ్జతే మన ఉత యుఞ్జతే ధియో
విప్రావిప్రస్య మహతో విపశ్చితః
విహోత్రాదధే వయునా విదేక
ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః

శ్వేతాశ్వతర ఉప

జ్ఞానులగువారు తమ ఇంద్రియములను బిగబట్టి మ
స్సును బుద్ధిని లోబరచుకొని ధ్యానమును సమాధిని అభ్యా
సము చేతురు. సర్వవ్యాపియై అనంతుడై సర్వజ్ఞుడై స్వయం
ప్రకాశుడై తమ హృదయములలోనున్న పరమాత్మయొక్క
మహిమ ఉత్కృష్టమైనది. (ఆ మహిమ వారు చూతురు.)

(The wise restrain their senses and control their minds intellect and practise meditation and concentration. It is the glory of the all-pervading, Infinite, all-knowing illuminous Paramaatma who resides in their hearts. They realise that glory).

తాం యోగమితి మన్యన్తే స్థిరా మిన్ద్రియధారణామ్
అప్రమత్తస్తదా భవతి యోగోహి ప్రభవాప్యయౌ.
కఠ. ద్వి. తృ 11

నిశ్చలమైన ఇంద్రియధారణమును యోగమని తలం... అది కలిగినప్పుడు మనుజుడు ప్రమాదములేనివాఁ డగు ...ఁడు. యోగము మనసు నిలకడలేనప్పుడు పోవును.

Firm control of the senses and fixing the mind on Para...ma is known as Yoga. Then the Yogi becomes free from vagaries of mind. Yoga will be lost by want of steadiness of mind or inefficient control of the mind.

సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ
యోవేద నిహితం గుహాయాం
పరమే వ్యోమన్ సోఽశ్నుతే సర్వాన్కామా
న్సహ బ్రహ్మణా విపశ్చితేతి.
తైత్తిరీయ. బ్రహ్మవల్లి. ప్రథమ. 1

ఆ పరమాత్మ ఎట్టి మార్పును చెందని శాశ్వతసత్యము, ...నము, అనన్తమునై యున్నది. ఏయుపాసకుడు ఆ పరమ... తన హృదయగుహయందుకూడ నున్నట్లుల చూచు... ఆ యుపాసకుడు సర్వజ్ఞుడైన పరమేశ్వరుని సహా... గలన సమస్తమైన ఉత్తమ కోరికలను అనుభవించు... మరియు పరమేశ్వరుని చేరుచున్నాడు.

Paramaatma is Truth, Intelligence and Infinitude. That ...e who sees Him also in the cavity of his own heart

realises all his noble desires by the help of the Omniscient Lord and also attains Him;

22. సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి
శాన్త ఉపాసీత.

ఛాందోగ్యం. తృతీయ. చతుర్దశ 1.

ఈ విశ్వమంతయు పరమాత్మలోనుండి వచ్చినది, పరమాత్మవలన పోషింపబడుచున్నది, తిరిగి లయమై పరమాత్మలోకి చేరును, పరమాత్మ దీని యంతటిలో వ్యాపించియున్నాడు. ఇది యావత్తు బ్రహ్మాత్మకమే, అని శాంతమనస్కుడై ఇంద్రియనిగ్రహము కలిగి భక్తు డుపాసింపవలెను.

The devotee with control of passion and in a perfectly calm mind should practice meditation that this whole universe has come out of God, is maintained by Him and will finally be dissolved again into Him and that God is pervading the whole universe and that everything has God as its soul.

23. యస్మిన్ సర్వాణి భూతాని
ఆత్మైవాభూ ద్విజానతః
తత్ర కో మోహః కః శోక
ఏకత్వ మనుపశ్యతః. ఈశావాస్య. 7.

విశ్వముయొక్క ఏకత్వమును గ్రహించి సర్వభూతములను తన ఆత్మవలెనే చూచుకొనువారికి భ్రమ యెక్కడిది! దుఃఖ మెక్కడిది?

What delusion, what sorrow is there for the wise man, who sees the unity in existence and perceives all beings as his own self.

24. యస్తు సర్వాణి భూతాని
ఆత్మన్యేవానుపశ్యతి

సర్వభూతేషు చాత్మానం
తతో నవిజుగుప్సతే. ఈశావాస్య. 6.

ఎవరైతే పరమాత్మయందే సమస్తభూతములను జూచు
న్నాడో, సమస్తభూతములయందును పరమాత్మను జూచు
న్నాడో అట్టివాడు ఏ భూతమును తనకన్న తక్కువగా
డడు.

He, who sees all beings in Paramaatma and Paramaatma in all beings will not look down upon anything with contempt as inferior to himself.

[మరా:—జీవన్ముక్తుడైన పురుషుడు తనను యావత్తు
ప్రపంచముతో ఐక్యపరచుకొనును అను ఆదర్శమును బోధించు
శ్రీమద్భాగవతములో నొక చక్కని కథ యివ్వబడినది.
వేదవ్యాసులవారి కుమారుడగు శుకమహర్షి చిన్న
నునుండియు బ్రహ్మజ్ఞానియై జితేంద్రియుడై కామేచ్ఛ
తిగా లేక యావజ్జీవము బ్రహ్మచారిగనే యుండెను. ఆయన
మము సంతటితోను తనను ఐక్యతచేసికొనిన జీవన్ముక్తుడు.
దినము ఆయనను వెదకుటకై వేదవ్యాసులవారు బయలు
'ఓహో కుమార' యని పిలువగానే చుట్టునున్న వృక్షము
యు శుకమహర్షితో తన్మయత్వమును చెందినవియై 'ఓ'
ని బదులుచెప్పినవి. శ్రీమద్భాగవతము ప్రథమస్కంధ
లో బమ్మెర పోతన్నగారు యిటుల వ్రాసిరి:—

'ముడై యెవ్వడు ముక్తకర్మచయుడై సన్న్యాసియై యొంటిబో
మహాభీతి నోహో కుమార! యనుచున్ వ్యాసుండు చీరంగ వృ
ములున్ దన్మయతన్ ప్రతిధ్వనులు చక్కంజేసె మున్నట్టిభూ
మయున్ మ్రొక్కెద బాదరాయణి తపోధన్యాగ్రణిన్ ధీమణిన్ "

ఈ శుకమహర్షియే శ్రీమద్భాగవతమునంతను పరీక్షిన్మహారాజునకు బోధించిన మహాజ్ఞాని. ఇట్టి ఆదర్శములను ఉపనిషత్తులు బోధించుచుండ మానవులలో ఎక్కువ తక్కువ భేదము లెట్లుల నుండగలవు? అట్టి భేదభావమును, అందువలన కలిగెడి అహంకారభావమును రూపుమాపి సర్వమానవ సమానత్వమును స్థాపించవలసియున్నది.]

25. విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ
వీర్యవత్తరం భవతీతి ఖలు.

ఛాందోగ్య. ౧, ౧. 10.

తెలివితోడను శ్రద్ధతోడను బ్రహ్మజ్ఞానముతోడను చేయబడు ఏ మంచికార్యమైనను లేక సేవయైనను వీర్యవత్తరమగును.

Any good deed or service performed with intelligence, devotion and true knowledge of God will be productive of great results.

26. కుర్వన్నేవేహ కర్మాణి
జిజీవిషే చ్ఛతగ్ం సమాః
ఏవం త్వయి నాన్యథేతో౽స్తి
నకర్మ లిప్యతే నరే.

ఈశావాస్య. 2.

ఈజగత్తునందు మంచికర్మలను చేయుటకొరకే, అనగా సంఘమునకును, దేశమునకును, మానవజాతికిని, సర్వభూతములకును సేవాధర్మమును నిర్వర్తించుటకొరకే, మానవుని ఆయుఃపరిమాణమగు నూరు సంవత్సరములు పూర్తిగ జీవించియుండవలెనని నీవు కోరదగియున్నది. అటుల గానిచో నది

వ్యర్థమగును. ఈ సేవాధర్మము నీయందుంచబడినది. ఇంతకన్న మార్గాంతరము నీకు లేదు. నీవు ఫలాపేక్ష రహితముగా భగవదర్పణముగా నీ విధియని తలచి సేవాధర్మమును నిర్వహించిన యెడల నీవు చేసిన కర్మలన్నియును నిన్ను పునర్జన్మమునకై బంధించునవిగాక నీకు జనన మరణ చక్రమునుండి విముక్తి శాశ్వతానందము కలుగును.

It will be proper on your part to desire to live for the full one hundred years which is the span of human life only for the purpose of performing good deeds, that is for the purpose of doing service to society, country, humanity and all living beings. Otherwise, the life you lead will be a useless one. This duty of service is placed on you. There is no other Path for you. Then the works you do as offerings to God, without attachement to the fruits thereof in a selfless manne,rand as a matter of duty, will not bind you down to the next birth but will free you from the cycle of births and deaths and make you attain eternal bliss.

[వ్యా:— ఈ మహామంత్రము మానవుని జీవిత పరమావధిని శాసించుచున్నది. ఇది సర్వమానవుల ధర్మము. ఇదియే భగవద్గీతలో విస్తరించి చెప్పబడిన నిష్కామకర్మ. త్యాగము (Renunciation) సేవ(Service) భారతజాతికి ఆదర్శము లని శ్రీ వివేకానందస్వాములవారు చెప్పియున్నారు ఈశ్వర సేవ అనగ మాతృదేశమునకును సర్వమానవకోటికిని సర్వభూతములకును సేవ చేయుటయే అయియున్నది.]

27. వేదాహమేతం పురుషం మహాంతం
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్
తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి
నాన్యః పన్థా విద్యతేఽయనాయ. శ్వేతాశ్వతర ౩-౮

శ్వేతాశ్వతరమహాఋషి ఇట్లు ప్రకటించినాడు. అంధకారమును దాటి తేజస్సునకు స్థానమై స్వయంప్రకాశమానముగ నున్న పరమపురుషుని నేను పొందినాను. ఆయనను పొందుటవలననే ఏ పురుషుడైనను మృత్యువును దాటగలడు. ఈ దుఃఖభూయిష్ఠమైన జననమరణ చక్రమునుండి తరించుటకు ఆయనను పొందుటతప్ప వేరు మార్గములేదు.

The Maharshi Swetaaswatara has declared thus :--

I have realised the Paramapurusha, the self illuminous and omniscient who is beyond all darkness and ignorance. Any person who wants to conquer death can only do so by attaining Him. In order to become free from the cycle of births and deaths which are full of sorrow there is no other way except attaining Him.

[వ్యా:—మోక్షమనగా పరమాత్మను పొంది శాశ్వతానందమును అనుభవించుట యని మనము తెలిసికొని యున్నాము. మోక్షమును పొందిన జీవాత్మ పరమాత్మ యనెడి వీణయొక్క వివిధ శ్రుతులలో నొక శ్రుతియై పరమాత్మతో కలసియే తన మధురగానమును వినిపించునని బృహదారణ్యకోపనిషత్తు 4-5-10 లో యాజ్ఞవల్క్యుడు తన భార్య యగు మైత్రేయితో చెప్పెను. అప్పుడు పరమేశ్వరుని గానించుచున్న కార్యములో భాగస్వామి యగును. కాన పరమాత్మయొక్క ఇచ్ఛాప్రకారము ముక్తులైన జీవాత్మలు అనేకలోకములలో సంచరించుచు ధర్మసంస్థాపనవిధుల నిర్వర్తించుచు తమ వ్యక్తిత్వమును కలిగియే యుందురు. (శ్రుతి తైత్తిరీయ; ఛాందోగ్య) ఇట్టివారిని అవతారపురుషు లని పిలచెదరు. శ్వేతాశ్వతరునియొక్క యుద్దేశ్యము మోక్షమునొందుటకే. శ్వే

రునివలె అయినగాని ఈశ్వరునిలో చేరుటకు జీవాత్మకు అర్హత కలుగనేరదు, మోక్షము కలుగదు, ఆహీరయొక్క మధుర శ్రోతలలో నొకశ్రుతిగాకపోయినచో మధురగానమునివ్వక అపశబ్దము పలుకును సుస్వరశ్రుతియైనప్పుడే దానిని వీణలో భాగముగా తీసికొనెదరు. గావున ఈశ్వరారాధనమువలన జీవాత్మ పరమాత్మవలె కావలెను అపరిపూర్ణుడైన మానవుడు పరిపూర్ణుడైన ఈశ్వరునివలె నగుటకే ఈశ్వరారాధనము సాధనమైయున్నది. పరిమితమైన స్థితినుండి అనంతమైన స్థితిని పొందుట (from finite to infinitude) ఆశ్చర్యయుక్తమైన అపరిపూర్ణత్వమునుండి పరిపూర్ణత్వమును పొందుట-(from imperfect to perfect) మానవత్వమునుండి ఈశ్వరత్వమును పొందుట (from human to divine) ఇదియే మానవజీవితము యొక్క పరమార్థము. "Be ye perfect as your Father in Heaven is" 'నా పరమతండ్రియగు భగవంతునివలె మీరుకూడ పరిపూర్ణత్వమును పొందుడు' అని యేసుక్రీస్తు ప్రభువు కూడ చెప్పియున్నాడు. ఈశ్వరారాధనమునందు (1) స్తో. సె. 25,24 శ్లో మంలలో చెప్పబడినట్లుగ యావత్తు విశ్వము పరమేశ్వరునున్నది, యావత్తు విశ్వములో పరమేశ్వరు డున్నాడను జ్ఞానము. అందువలన సర్వమానవులను సమస్త భూతములు తనవలెనే చూచుకొనుట, వారి కష్టములను తనవిగనే భావించి వారికొరకై కృషిసలుపుట. (2) స్తో. సె. 13, 14, 1 మంత్రములలో చెప్పబడినట్లు పరమేశ్వరుడు ప్రేమస్వరూపుడని యుపాసించి ఆత్మదేశమును సర్వమానవులను భూతములను ప్రేమించి వారి కష్టములు నివారణకై

పడుట. (3) పై న 19, 20 వ మంత్రములలో చెప్పబడినటుల యోగసమాధిలో పరమాత్మ మీద యావత్తు మనస్సును ధారణముచేసి ఆయనను తన హృదయములో దర్శించుచుండుట. యోగసమాధి చాలించగనే అత్యంతమైన తేజస్సుతో ఆత్మశక్తితో దేశోద్ధరణమునకు ప్రపంచోద్ధరణమునకు పూనుకొనుట. (4) పై 25, 26 వ మంత్రములలో చెప్పబడినటుల సేవాతత్పరతను పొంది సంఘోద్ధరణ దేశోద్ధరణ లోకోద్ధరణ కార్యములలో నిమగ్నుడగుట. (5) పై న 7 వ మంత్రములో చెప్పబడినటుల పరమాత్మయొక్క ధర్మసంస్థాపనయజ్ఞము నందు సమిధయై ఆత్మార్పణము గావించుట. అందుకు కావలసిన వైరాగ్యము త్యాగము - ఇవన్నియు ఈశ్వరారాధనముయొక్క భాగములై యున్నవి. శ్రీ వివేకానంద స్వాములవారు చెప్పినటుల జ్ఞానయోగము, భక్తియోగము, రాజయోగము, కర్మయోగములు, మరికొందరు చెప్పినటుల భక్తి జ్ఞాన వైరాగ్యములు శ్వరారాధనముయొక్క వివిధభాగములై యున్నవి. పర శ్వరునివలె నగుట యనగా నే మూడవపాఠములో చెప్పబడిన మేశ్వరుని గుణములగు ఆత్మశక్తి, పరిశుద్ధత, సత్యము, ర్మము, విజ్ఞానము, ఆనందములను పరిపూర్ణముగా పొందుట. ఇందుకు బ్రహ్మచర్యము గొప్ప సాధనము. పైవిధముగా శ్రద్ధతోను విశ్వాసముతోను ఈశ్వరారాధనము చేయ యత్నించినకొలదియు మానవుడు పైమెట్టు ఎక్కి ఈశ్వర సహాయముచే పరిపూర్ణత్వమును పొందును. శ్రీమధుసూదన సరస్వతీలవారు చెప్పినటుల భ్రమరము ఒక కీటకమును తెచ్చి తన

వలెనే చేసినటుల ప్రేమస్వరూపుఁడైన పరమాత్మ నిజమైన భక్తునికి చేయూతనిచ్చి, పైకెత్తి తన వలెనే అగునట్లు చేయును.]

28-(1) పరమం సామ్యముపైతి. ము. తృ. ప్రథమ ౩.

సముక్తజీవుఁడు పరమేశ్వరునితో సమానుడగును.

The liberated soul attains equality with God.

(2) స యథా వీణాయై వాద్యమానాయై
న బాహ్యాన్ శబ్దాన్ శక్నుయాద్
గ్రహణాయ వీణాయైతు గ్రహణేన
వీణావాదస్య వా-శబ్దో గృహీతః

బృహదారణ్యక 4-5-10

వీణాగానము చేయునప్పుడు దాని వివిధప్రత్యేకశ్రుతులను వేరువేరుగ తెలిసికొనజాలము. అవన్నియు ఆ వీణాగానములో కలిసిపోవును. వీణయొక్క వివిధ వాయిద్యములు మొత్తపుగానములో చేరిపోవును. (ఇటులనే ముక్తుడైన జీవాత్మ ఈశ్వరు డనెడి వీణాగానములో నొక శ్రుతి యగుచున్నాడు.

As when a Veena is played on, one cannot distingui[sh] its various particular notes, but they are included in t[he] general note of the Veena or in the general sound produced b[y] different kinds of playing (so the liberated soul becomes a note in the harmonious music of the Veena, namely God.)

(౩) సః స్వరాట్ భవతి
తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి.

ఛాందోగ్య. సప్తమ. పంచవిం.

ముక్తజీవుఁడు ఈశ్వరత్వమును పొందుచున్నాడు.

స్వతంత్రుడై పరమాత్మయొక్క యుద్దేశ్యమైన ధర్మ

కొరకు ముక్తజీవుడు సమస్త లోకములలోను సంచరించు చున్నాడు.

The liberated soul attains the perfection of Godhood. He moves about, with absolute freedom, in all the worlds for the purpose of establishing Dharma (righteousness.)

అద్వైతానుసంధానము

[వ్యా:—జీవుడు పరమాత్మయను మండుచున్న అగ్ని నుండి వచ్చిన విస్ఫులింగమువలె మరల నా యగ్ని లోనే చేరునని యు వెనుకటి ఏడవ శ్లోకము నందలి మంత్రములో చెప్పబడినది. ఈ మంత్రములో ఈశ్వరుని వలె అయిన జీవాత్మ మరల ఈశ్వరుని పొందుచున్నాడనియు, ఈశ్వరత్వమును పొందుచున్నాడనియు చెప్పబడినది. పరిత్యక్తముగ వచ్చిన విస్ఫులింగము మరల మండుచున్న అగ్నిలో భాగమైనది. ఇట్టి స్థితిలోనికి (జీవుడు) మానవుడు వచ్చుటకు ఉపాసనలో చెప్పబడిన విధముగా ఉపాసనాసాధనను చేయవలెను. అనగా మానవుడు ఈ పాఠములో చెప్పబడిన విధముగా జితేంద్రియుడై వ్యాకరణ చిత్తశుద్ధిని పొంది పాపరహితుడై ఇందులో చెప్పబడిన శిక్షణములను పొంది ఉపాసనలను గావించి అత్యంతమైన శ్రద్ధను సాధనచేయుచు జీవి పరమస్థానమునకు కలిగిఉండవలెను. స్థానమునకుని ఈశ్వరునియొక్క సమస్త సద్గుణములలో పరిపూర్ణత్వమును పొంది జ్ఞానానందస్వరూపుడుగ కావలెను. ఇట్టి స్థితిలోనికి వచ్చినవాడే 'అహం బ్రహ్మాస్మి' 'శివోహం' 'నేనే పరబ్రహ్మము' అని పలుకుటకు, చెప్పుటకు అర్హతకల వాడగుచున్నాడు. ఇట్టి స్థితిని పొందినవాడు జీవన్ముక్తుడు. ఇందుకొరకు మానవుడు సర్వదా శ్రమించవలెను. "బ్రహ్మ

శాంతి, యుక్తి, గృహస్థుం డెవ్వడేనియు, చిత్తంబు పరిపక్వంబు గాక అద్వైతానుసంధానంబు చేసినయెడల మూఢుండగును'' అని శ్రీమద్భాగవతము సప్తమస్కంధములో నారదుడు ధర్మరాజునకు చెప్పినదానిలో కలదు. ప్రపంచములో పుట్టిన సర్వోత్తమ ఆధ్యాత్మిక, నైతిక మేధావి (Great spiritual and moral genius) యగు శ్రీ శంకరాచార్యులవారి అద్వైత తత్వమును, 'మాయ' (భ్రాంతి) సిద్ధాంతమును, కర్మసిద్ధాంతమును, తెలియని అపార్థములచే అనేకమందిమూఢులు పాడుచేసి "సర్వము మాయ, పాపపుణ్యములు భ్రాంతి, అని ఇది ఒకచో నుంచివచ్చె అంతా బ్రహ్మమే, అంతా ప్రారబ్ధకర్మమే, మనము చేయవలసిన దేమియు లేదు" అనుమాటలను ప్రయోగించుచు, ప్రజలను నిరుత్సాహులుగను అనీతిపరులుగను గావించి ఉత్కృష్టమైన వేదాంతమునకు గౌరవమును చెడగొట్టుచున్నారు. అట్టి వారిని మూఢులని స్వార్థపరులని మోసగాండ్రని ప్రజలు గ్రహించవలెను.]

ఉ ప ని ష త్తు లు

మానవధర్మములు (Duties of Man)

1. యః ఛందసా మృషభో విశ్వరూపః
స మేంద్రో మేధయా స్పృణోతు
శరీరం మే విచర్షణమ్
జిహ్వా మే మధుమత్తమా, కర్ణాభ్యాం భూరి విశ్రువమ్.

తైత్తిరీయ. శిక్ష. అను. 4,

వేదమంత్రము లెవనిని పరమపురుషుడని తెలుపుచున్నవో, ఎవరు భక్తుల న్యాయమైన కోరికలను దీర్చునో, అట్టి పరమాత్మ నాకు బుద్ధిబలమును ప్రసాదించునుగాక.

నా శరీరము బలారోగ్యములు గలదియై ప్రకాశించునుగాక; నా నాలుక మధురవాక్కులుగా నుండునుగాక; నా చెవులెల్లప్పుడును యోగ్యమైన వాటినే వినుచుండునుగాక.

May He who is the most excellent in the sacred hymns and He who is the Supreme Lord that fulfils all the proper desires of the devotees grant me intellectual vigour.

May my body shine in health and strength, may my speech be sweet and gentle, may my ears always listen to good things.

[తా:—శరీరమును దృఢముగాను ఆరోగ్యముగను ఉంచుకొనవలసినదని, బుద్ధిబలమును బాగుగా వృద్ధిచేసికొని జ్ఞానమును సంపాదించవలెనని, ఇంద్రియనిగ్రహము కలిగి యోగ్యమైన ప్రవర్తన కలిగియుండవలెనని, చెడుసంగతులు వినకుండ ఎల్లప్పుడును యోగ్యమైన వాటిని, ఉపయోగమైన వాటినే వినుచుండవలెనని, ఇతరులతో చేయు సంభాషణ మృదువుగా నుండుటే బహుమర్యాదకరమైనదిగ నుండవలెనని ఉపనిషత్తులు పదేపదే చెప్పుచున్నవి. శరీరమునకు ఆరోగ్యమును బలమును ఆయుర్వృద్ధిని కలుగజేయుటకు మిగుల ముఖ్యమైనవి (ఉపస్తంభములు) మంచి ఆహారము, సరియైన నిద్ర, బ్రహ్మచర్యములని చరకసంహిత సూత్రస్థానము ఏకాదశాధ్యాయమునందు చెప్పబడినది. (త్రయ ఉపస్తంభా ఇతి ఆహారః స్వప్నో బ్రహ్మచర్యమితి.)]

2. మాతృదేవో భవ; పితృదేవో భవ;
ఆచార్యదేవో భవ; అతిథిదేవో భవ;

తైత్తిరీయ, శిక్ష. ఏకాదశ. 2

తల్లిని, తండ్రిని, గురువును, అతిథిని దైవమువలె గౌరవించవలెను.

Treat your mother, father, preceptor, and guest (like God) with the utmost respect.

3. యాన్యనవద్యాని కర్మాణి; తాని సేవితవ్యాని; నో ఇతరాణి;

తైత్తిరీయశిక్ష, ఏకాదశ 4

ఏపనులు నింద్యములుకావో ఆ పనులు చేయదగినవి. ఇతరములు ఆచరింపదగినవి కావు.

Those acts which are irreproachable alone are to be performed and not others.

4. అన్నం న పరిచక్షీత; తద్వ్రతమ్;

తైత్తిరీయ భృగు. అష్ట.

అన్నం బహుకుర్వీత; తద్వ్రతమ్;

తైత్తిరీయ భృగు. నవమ

అన్నమును పారవేయకూడదు. అది వ్రతముగా భావించవలెను.

అన్నమును వృద్ధిచేసి బహుజనోపయుక్తముగా చేయుము, ఇది వ్రతముగా భావించవలెను.

You should not throw away food. This should be observed as a pious rule.

You should increase the production of food and make it available to many. That should be observed as a pious rule

5\. న కంచన వసతౌ ప్రత్యాచక్షీత; తద్వ్రతమ్;
తస్మాద్యయా కయా చ విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్
తైత్తిరీయ. భృగు. దశమ.

స్వగృహమునకు వచ్చిన యే అతిథినిగాని నిరాకరించ కూడదు. అది నియమముగా భావించవలెను. అందువలన బహుజనోపయుక్తమగుటకై ఏదో ఒక (న్యాయమైన) పద్ధతి చేత సమృద్ధిగా అన్నము సంపాదించవలెను.

You should not reject any person who seeks hospitality at your house. This should be observed as a pious rule. Therefore you should provide food plentifully by all (proper) means to be used for the benefit of many.

[మహా:— [illegible] ధన సంపాదనల యుద్దేశము మన చుట్టునున్న సంఘములో ఏ ఒకడును తిండిలేక మలమల మాడకూడదు. భోజనము లేక వస్త్రహీనుడు కాకూడదు. అన్నము లేక చావకూడదు. ఇది మన భారతీయ సంస్కృతి యొక్క పునాదులలో నొకటి.]

6\. ఈశావాస్యమిదం సర్వం
యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథా
మా గృధః కస్యస్విద్ధనమ్. ఈశావాస్య 1.

ఈ మంత్రోపనిషత్ [illegible] దానికి సదృశముగ [illegible] ప్రభువు [illegible] ఉపనిషత్ [illegible] వ్యాఖ్యానించబడి యున్నది. ఉపనిషత్తుయొక్క ప్రతి చిన్న భాగము కూడ అనుసరించి వ్యాఖ్యానించబడి యున్నది. (కావున జగత్తులో ప్రతి వస్తువు ఈశ్వరుడే. నీ స్వార్థమునకని ఏ వస్తువును [illegible].) కావున నీవు లభిం

స్తిని త్యాగబుద్ధితో మాత్రము అనుభవించవలెను. (నీ కెంతవరకు అవసరమో అంత మాత్రమే అనుభ మిగిలిన దానిని పరోపకారమునకై వినియోగించుము.) తరు చెందిన దానికొరకై ఎన్నడును ఆశించకుము.

he whole changing universe is pervaded by Iswara who Lord and Controller and every small part of it is property Him. (Therefore everything in the universe belongs The property that is in your possession also belongs .) Therefore you should only enjoy in a spirit of ifice. (Enjoy only to the extent that is absolutely ary for you. Use the rest for the good of others.) Never hat which belongs to another.

[ప్రా:—ఈ మంత్రము యొక్క యుద్దేశ్యము 'సర్వ భూతానోభవన్తు' అయియున్నది. మానవులు తోడిమాన మానవసంఘములు తోడి మానవసంఘములను, మాన తులు తోడిమానవజాతులను, అనగా దొంగిలి వారి స్వత్వ ఆ ఆస్తిని, సంపదను అపహరించుటకు యత్నించకూడదని ఈ మంత్రము శాసించుచున్నది. అట్లు అపహరించవలె కోరికను విడిచి పెట్టినయెడల సర్వమానవులును, మానవ ములును, మానవజాతులును సుఖవంతు లగుదురు. లోక శాంతి, ప్రేమ, సోదరత్వము వర్ధిల్లును. ఇంతేగాక వారికి తమకు లభించిన ఆస్తికి తాము (ట్రస్టీలమని) ధర్మ మని మాత్రమే యని తలచి తమ అవసరములకు సినది పోగా మిగిలిన దానిని దేశమునకు మానవజాతికి యము చేయుట కుపయోగించవలెనని కూడ యీ ము చెప్పుచున్నది.]

7 స్తేనో హిరణ్యస్య సురాం పిబగ్ంశ్చ గురోస్తల్ప
మావసన్ బ్రహ్మహాచైతే పతన్తి
చత్వారః పంచమశ్చాచరగ్ంస్తైరితి.

ఛాందోగ్యపంచమ. ౧౦-౯

బంగారము దొంగిలించినవాడు, సురాపానము చే
వాడు, గురుభార్యతో వ్యభిచారము చేయువాడు, బ్రహ్మ
యైన వానిని హత్యచేయువాడు, ఈ నలుగురును మహా
కులు. వారితో సహవాసము చేయువాడు కూడ అయి
పాతకుడు. ఈ అయిదుగురికి పంచమహాపాతకులని పేరు.

He who steals gold, he who drinks toddy and liquor, who commits adultery with his preceptor's wife and he who kills a good and holy person—these four are the great sinners. He who associates with any of these four is the sinner. These are called the "Five great sinners."

ప్రశా:—ఇందులో నాలుగు చెడు పనులు బ
గొప్ప పాపకృత్యములని చెప్పబడినవి. సురాపానము చే
వాడు వివేకము పొంతము నశించి ఎట్టి యితర పాపకృత్య
లను చేయుటకు వెనుదీయడు. గనుక ఇది మహాపాతకము. తన
విద్యనిచ్చిన గురువుయొక్క భార్య తనకు తల్లివంటిది. అ
వంటి గురుపత్నితోను సంగమము చేసినవాని ఇంద్రియ
గ్రహమునకు మితములేదు. పాపమునకు అతడు పూర్తిగ దా
డై పోయినాడు- గనుక ఇది యెంతయు మహాపాతకము. బ్ర
జ్ఞాని యెవనికిని అపకారము చేయక ఇతరుల ఉపకార
చేయుటయందే కాలము గడుపు పుణ్యాత్ముని చంపినవా
ఎవనిని హింసించుటకును హత్యచేయుటకును సందేహించ
వానిని పాపమునకు మేరలేదు, గనుక ఇదికూడ మహాపా

మునటి మహాపాతకమైన దొంగతనములో బంగార
మాత్రము చేస్తుటలో చాల అర్థము కలదు. ఒకమాన
డి లేక మలమలమాడుచు దగ్గరగా కనుపడిన అన్నమును
మ. తర భోజ్యములనుగాని దొంగిలించి తిన్నచో బియ్యమును
ంచి పస్తునుకొనియున్న తన దారాపుత్రులకు పెట్టి
వానిని నేరముగ ఎంచక శిక్షించక విడిచిపెట్టవలెనని
హస్తే త్రింబుల(జొచ్చి ఉదరపూరణ మాత్రంబు దొంగిలిం
వాని దండింపక విడిచిపెట్టవలెనని నారదుడు ధర్మరాజున
శించినట్లు శ్రీమహాభాగవతము సప్తమస్కంధములో
ది. అటులగాక బంగారమును దొంగిలించుచున్న వాడు
దాచుకొని కొంత ఆస్తిగ మార్చుకోవలెనని యుద్దే
శము. బంగారముయొక్క దొంగతనమనగా ఇతరుల
అపహరించుటయై యున్నది. ఇదికూడదని పైన చెప్ప
నే 6 వ (ఈశావాస్య మిదగ్ం సర్వం) అను మంత్ర
శాసించబడి యున్నది.

తదేతదేవైషా దైవీ వాగనువదతి స్తన
యిత్నుర్ "ద" "ద" "ద" ఇతి
దామ్యత దత్త దయధ్వమితి తదేతత్త్రయం శిక్షేత్
దమం దానం దయామితి.

బృహదారణ్యక 5-2-3

"ద" "ద" "ద" అని మూడు మార్లు ఈశ్వరవాణి
ములోనుండి పలికినది. అనగ "ఇంద్రియనిగ్రహముకలిగి
డుము. త్యాగముచేయుము. దయకలిగి యుండుము" అని;
ప్రతి వారును దానము అనగా త్యాగము, దమము:

అనగా ఇంద్రియ నిగ్రహము, దయ అనగా ప్రేమ, అనువా
సద్గుణములను బాగుగా అభ్యసింపవలెను.

That very thing is repeated by the heavenly voice t cloud as 'Da,' 'Da,' 'Da,' control yourself; 'Give and be compassion'. Therefore, every one should practice the three virtues, self control, self sacrifice and love.

9. శ్రద్ధయా దేయం; అశ్రద్ధయాఽదేయం;
శ్రియా దేయం; హ్రియా దేయం;
భియా దేయం; సంవిదా దేయం;

తైత్తిరీయ శిక్ష, ఏకాదశ

దానము చేయునపుడు శ్రద్ధగా చేయవలెను. అశ్రద్ధ చేయ కూడదు. సంతోషముగాను, అణకువతోను భయభక్తితోను, సంకల్ప పూర్వకముగాను దానము చేయవలెను.

Gifts must be made with diligence but never in a carel manner. When you make a gift you must do it with pleasu humility, fear and willingness.

10. అథ యత్తపో దాన మార్జవ మహింసా
సత్యవచన మితి తా అస్య దక్షిణాః.

ఛాందోగ్య శ్రుతిః సప్తదశ

తపస్సు, త్యాగము, అందరియందును సమభావము అహింస, సత్యము, అనునవియే ఈ యజ్ఞ [illegible] దక్షిణలు.

Tapas (concentrated meditation), self sacrifice, treati **all alike**, non-violence and truth are the only offerings in th **yagna** (sacrifice.)

[వరాః—[illegible] [illegible] పాఠము!
మంత్రములో చెప్పబడిన వరాను చూడుము.]

11. సత్యమేవ జయతే, నానృతం.

సత్యమే జయించును. అసత్యము జయించదు.

ముణ్డక తృ. ఖ. 6

Truth alone will triumph. Untruth will never succeed.

12. సత్యంవద, ధర్మంచర. తైత్తిరీయ శిక్ష. ఏకాదశ 1.

సత్యము పలుకుము. ధర్మముగా ప్రవర్తించుము.

Be truthful; Let your conduct be righteous.

13. తచ్ఛ్రేయోరూప మత్యసృజత ధర్మం తస్మా
ద్ధర్మాత్పరం నాస్తి అథో అబలీయాన్
బలీయాంస మాశంసతే ధర్మేణ
యో వై సధర్మః సత్యం వై తత్.

బృహదారణ్యక 1-4-14.

ధర్మము అను ఉత్కృష్టమైన రూపమును ఆయన (పరమాత్మ) దాల్చెను. ధర్మము కన్న గొప్పది వేరేలేదు. సపక్షమున ధర్మముగల బలహీనుడు ఎంతటి బలవంతునైన జయించగలడు. ధర్మమే సత్యము.

He (Paramaatma) projected that excellent form of His, amely Dharma (righteousness and justice). There is nothing gher than Dharma. Even a weak man can defeat a ghty person with the weapon of Dharma. Dharma is truth.

14. సత్యాన్న ప్రమదితవ్యం. ధర్మాన్న ప్రమదితవ్యం.
కుశలాన్న ప్రమదితవ్యం. భూత్యై న ప్రమదితవ్యం.

తైత్తిరీయ. శిక్ష. ఏకాదశ. 2.

సత్యమునుండి తప్పిపోకుము. ధర్మనిర్వహణము నుండి ప్రక్కకుపోకుము. యోగ్యమైన కార్యములనుండి తప్పిపోకుము. గొప్పదైన కార్యములనుండి తప్పిపోకుము.

Do not swerve from truth. Do not swerve from duty. Do not swerve from righteous conduct. Do not swerve from doing good to others.

15. ఋతంచ స్వాధ్యాయ ప్రవచనేచ
సత్యంచ స్వాధ్యాయ ప్రవచనేచ
తపశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
దమశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
అగ్నయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
అగ్నిహోత్రంచ స్వాధ్యాయప్రవచనేచ
అతిథయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
మానుషంచ స్వాధ్యాయ ప్రవచనేచ
ప్రజాచ స్వాధ్యాయ ప్రవచనేచ
ప్రజనశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
ప్రజాతిశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ

తైత్తిరీయ, శిక్ష. నవమ 1.

ధర్మమునుగూర్చి బాగుగ దెలిసికొని ఆచరించుచు
ఇతరులకు బోధించవలెను.

సత్యమును గూర్చి ,,
తపస్సును గూర్చి ,,
ఇంద్రియ నిగ్రహమును గూర్చి ,,
మనః పారిశుద్ధ్యమును గూర్చి ,,
కొన్ని మంచిసమయములందు ప్రత్యేకముగ
చేయుఅగ్నిహోత్రమును గూర్చి ,,
నిత్యాగ్నిహోత్రమును గూర్చి ,,
అతిథిని గౌరవించుటను గూర్చి ,,

సిరిసంపదలకు, ప్రపంచ వ్యవహారములకు
కావలసిన విద్యలను గూర్చి ఇతరులకు బోధించవలెను
పిల్లల పెంపకమును గూర్చి ,,
ధర్మపత్నికి సంబంధించిన ధర్మములనుగూర్చి ,,
కుటుంబధర్మములను గూర్చి ,,

You should learn properly and act up to it, and preach to others about Dharma
,, Truth
,, Thapas
,, Self control
,, Mental purity
,, Performing oblutions in fire on auspicious occasions
,, Performing oblutions in fire every-day
,, Hospitality
,, Sciences necessary for prosperity and worldly affairs
,, Bringing up childern
,, Your duties to your wife,
,, Your duties as a house-holder.

[వివరణ:—1. ఇంద్రాదిదేవతల ప్రీత్యర్థము గాక పరబ్రహ్మము నపేక్షించి అగ్నిహోత్రములో హోమము చేయుట కూడ నొక ఆరాధనావిధానముగా ముణ్డకోపనిషత్తు (ప్రి. ద్వి. 1) లో చెప్పబడియున్నది. సాధారణముగ ఉక్త కాల్పన మానసికముగనే చేయుట ఉపనిషత్తులలో చెప్పబడియున్నది. ఏకాదశోపనిషత్తులలో నెచటను నిట్టి విధానము చెప్పబడియుండలేదు. ఛాందోగ్యోపనిషత్తు ప్రకాశించుచుండ ములో కూడ గృహస్థాశ్రమమునందు అగ్నిహోత్రములో

పరమాత్మ నుద్దేశించి హోమము చేయుటను గూర్చి చెప్పబడినది.

2. మానవులకు ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థములను కలుగజేయు నుద్దేశించిన మహామంత్రమిది. "మానుషం చ" అని చెప్పుటలో ధనసంపాదనకు కావలసిన వ్యవసాయము, వర్తకము, పరిశ్రమలు మొదలగు వృత్తివిద్యలు వైద్య, శిల్ప, ఇంజనీయరింగు, ప్రకృతి శాస్త్రములు, జ్యోతిష రాజకీయార్థిక శాస్త్రములు, పరిపాలనా విధానము, సైనిక శిక్షణము, శస్త్రశాస్త్రము మొదలగు సైన్య పాఠముయొక్క 6 వ మంత్రము క్రింది నరాలో బ్రహ్మచర్యాశ్రమములో చదువు విద్యలన్నియు ఇమిడియున్నవి. గృహస్థాశ్రమములో అవసరమైనవాటి నన్నిటిని ఎక్కువగా నేర్చుకొనుచు అనుష్ఠించుచు ఇతరులకు బోధించుచుండవలెనని చెప్పబడినది. వీటి వలన గృహస్థు మంచిజ్ఞానసంపాదనను చేసి జ్ఞానవ్యాపకము చేయును ద్రవ్య మార్జించి చక్కగా కుటుంబనిర్వాహణము చేయును. భోగము, త్యాగము రెండును అతని ధర్మములు. తాను సంపన్నుడై జాతీయ ధనమును పెంపొందింపజేయును. తాను ధార్మికుడై దేశములోని ధార్మికబుద్ధిని వృద్ధిచేయును. ఇద్దరుగృహ పరిశ్రమలవలన స్త్రీలుకూడ కుటుంబ ఆదాయమును వృద్ధిచేసిరి. భారత జాతీయ జీవనమునకు పునాది సంస్థ (Social Unit) కుటుంబమైయున్నది గాని వ్యక్తి కాదు. అందువల్ల వివాహము పవిత్ర ధర్మమైయున్నది. గాని కంట్రాక్టు కాదు. కుటుంబములోని భార్యాభర్త లిరువురును ప్రేమకలిగి సుఖముగా నుండవలెను. ఒకరినొకరు ఇంద్రియలోలత్వమునకును,

స్వార్థపరత్వమునకును కేవలము ధనకాంక్షకును లొంగక ఉభయులును, విద్యావంతులై, జ్ఞానవంతులై, జితేంద్రియులై, త్యాగశీలురై, దేశసేవానిరతులై, ధర్మాచరణమునందు పరస్పర సహాయులై, మోక్షాసక్తులై యుండవలెను. భోగముతో పాటు త్యాగము కలిగియుండవలెను. నీ ఆస్తిని త్యాగబుద్ధితో అనుభవింపుము, ఇతరులదానికొరకు ఆశింపకు మని చెప్పబడి యున్నది. సంతానముకొరకు మాత్రమే సంభోగము చేయవలెనుగాని కామేచ్ఛను తృప్తిపొందించుకొనకూడదను ఆదర్శము విధిగా చెప్పబడినది. ఇటుల చేయుటకూడ బ్రహ్మచర్యవ్రతమనియే చెప్పబడుచున్నది. మంచి పుత్రులను పుత్రికలను కని బాగుగా పెంచి దేశమునకు సేవ చేయవలెను. భార్యాభర్తలెంత యోగ్యులైన వారి పుత్రులును, పుత్రికలును అంత యోగ్యులగుదురు. కావుననే ఈ మంత్రములో భర్తపత్నితో ఎటుల కాపురము చెయ్యవలెనో, సంతానము నెటుల కని పెంచవలెనో, కుటుంబము నెటుల వృద్ధిచేసికొనవలెనో, ఇంటికి వచ్చిన అతిథుల నెటుల గౌరవించవలెనో, (ప్రజాచ. ప్రజనశ్చ. ప్రజాతిశ్చ, అతిథయశ్చ, స్వాధ్యాయ ప్రవచనేచ) తెలిసికొని ఆచరించుచు ఇతరులకు బోధ చేయవలెను అని శాసించబడినది. ఇతర ఆశ్రమములకంటె కూడ గృహస్థాశ్రమము చాల ముఖ్యమైనది. ఆదర్శప్రాయమైన గృహస్థు ఆ కాలములో జనకమహారాజు. బ్రహ్మచర్యాశ్రమమునుండి నరాసరిగాను, గృహస్థాశ్రమమును పొందియు, సన్యాసాశ్రమమును స్వీకరించి మానవజాతిని దేశసేవలోను మానవసేవలోను కాలమునెల్ల వినియోగించు పోషించుట గృహస్థుయొక్క ధర్మము. నేటి రాష్ట్రీయవిద్యాలయములను (residential universities) స్థాపించి నడుపుచున్న ఉపాధ్యాయులు

పోషించువిధికూడ పరిత్యాగముతోపాటు గృహస్థులమీద నున్నది. [సమస్తమైన జాతీయప్రతిష్ఠాపనలను త్యాగశీలురను గృహస్థులు పోషించవలసి యున్నది.]

16. ఉత్తిష్ఠత జాగ్రత
ప్రాప్య వరాన్నిబోధత.

కఠ. ప్ర. శ్రు. 14

లేవండి, మేలుకోండి, సరియైన బోధను పొంది గమ్య స్థానమును చేరండి.

Arise, awake, being properly enlightened, attain the goal.

శాంతి మంత్రము

ఓమ్ ఆప్యాయన్తు మమాఙ్గాని, వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్ర
మథో బల మిన్ద్రియాణి చ సర్వాణి, సర్వం బ్రహ్మౌపనిషదం
మాఽహం బ్రహ్మ నిరాకుర్యాం, మా మా బ్రహ్మ నిరాకరో
దనిరాకరణమ, స్త్వనిరాకరణం మేఽస్తు
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మా, స్తే మయి సన్తు తే మయి సన్తు

కేనోపనిషత్, శాంతి మంత్రము.

ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

నా అంగములు వాక్కు ప్రాణము కన్నులు చెవులు అభివృద్ధిముగ నా యొక్క అన్ని ఇంద్రియములు బలము, నా వ్యక్తిత్వనిర్మాణమునకుగాను శక్తిమంతములై యుండును గాక. సర్వమును ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడినట్లు బ్రహ్మాత్మకమే. నేను ఈశ్వరుని వదలిపెట్టను. ఆయన నన్ను త్యజించను. నేను ఈశ్వరుని, ఈశ్వరుడు నన్ను వదలిపెట్టకుండెదము

గాక. పరమాత్మనిరతులకు ఉపనిషత్తులలో ఏ ధర్మములు (సుగుణములు) చెప్పబడియున్నవో అవి నాయందుండునుగాక, అవి నాయందుండునుగాక.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః.

May my limbs, speech, life, eyes and ears and similarly all my senses and vitality increase in strength and make me fully fit to discharge my Dharma properly. All is Parabrahma as described in the Upanishads. I shall never give up God. He will never forsake me. May both of us (God and my self) not be separated from one another. May all the virtues prescribed by the Upanishads for seekers after God reside in me. May they reside in me.

Om; Peace; Peace; Peace:

అనుబంధము 1

స్త్రీల ఉన్నత స్థితి

ఉపనిషత్తుల కాలమున స్త్రీలకు సర్వవిధములను పురుషులతో పాటు సమానమగు హక్కు, భాధ్యతలు గౌరవప్రతిపత్తి ప్రసరించుచుండెను. ఆసంగతిని ఋజువు చేయుటకు ఈ క్రింది మంత్రములను ఇవ్వడమైనది.

1. స వై నైవ రేమే; తస్మాదేకాకీ న రమతే; స
ద్వితీయమైచ్ఛత్! స హైతావానాస
యథా స్త్రీపుమాంసౌ సంపరిష్వక్తౌ
స ఇమమేవాత్మానం ద్వేధాపాత
యత్ తతః పతిశ్చ పత్నీ చాభవతామ్
తస్మాదిదమర్ధబృగలమివ స్వ ఇతిహా
స్మాహ యాజ్ఞవల్క్యః తస్మాదయమా
కాశః స్త్రియా పూర్యత ఏవ; తాం సమ
భవత్ తతో మనుష్యా అజాయన్త.

బృహదారణ్యక. 1-4-3

"(ప్రథమ) పురుషుడు సుఖముగా నుండలేదు. ఒంటరిగా నుండువారికి సుఖములేదు. తనకు సహచారిణి కావలెనని కోరెను. శరీరమును పెద్దదిగచేసి భార్యాభర్తలు కౌగిలించుకొని యొకటిగానున్నటుల సృష్టించుకొనెను. అంతట ఆ పెద్ద శరీరమును రెండు సమభాగములుగా విభజించెను. అందులో

నుండి భార్యాభర్త లిరువు రుద్భవిల్లిరి. కాబట్టి ఈశరీరము (పురుషుని శరీరము) తనలో సగభాగమే. రెండు సమచెక్కలుగా చీల్చబడిన బఠాణిగింజయొక్క ఒక చెక్కవలె సగభాగమై యున్నది. మిగిలిన సగభాగము (వివాహమాడి) భార్యను తెచ్చుకొన్నప్పుడే పూర్తియగును. అప్పుడాయన ఆమెతో కలిసిపోయి ఏకమగుచుండెను. వారిద్దరి సంయోగమునుండి మానవులు జన్మించిరి, అని యాజ్ఞవల్క్యమహర్షి చెప్పెను.” ఈ మంత్రమువలన పురుషుడు స్త్రీ ఒకే శరీరములోని సగభాగములనియు సమానహక్కు బాధ్యతలు కలవారనియు తేలుచున్నది. భారతవర్షముయొక్క ఆదర్శము అర్ధనారీశ్వరుడగు ఈశ్వరుడు. ఆయన తన భార్యయగు పార్వతిని (శక్తిని) సగభాగముగ చేసికొనియున్నాడు. ఉపనిషత్తులు గృహస్థాశ్రమమును ప్రశంసించుచున్నవి. వివాహము కాకముందు పురుషుడు సుఖముగా నుండడు, తనలో సగముగానే యుండును. ఈ కొరతను తీసివేసి తాను పూర్తియగుటకుగాను వివాహమాడి భార్యను తెచ్చుకొనును, అని శ్రీ శంకరాచార్యులవారే తమ భాష్యములో వ్రాసినారు. “నీ భార్యయందును పిల్లలయందును ప్రేమ నీ యాత్మోన్నతికి తోడ్పడును. నీలో ప్రేమ అను సద్గుణము వృద్ధియై దేశమును మానవకోటిని, సర్వవిశ్వమును ప్రేమించుటకు దారి తీయును.” అని బృహదారణ్యకోపనిషత్తు చెప్పినది. సుఖమైనట్టియు శాంతియుతమైనట్టియు ప్రేమపూరితమైనట్టియు ఆత్మోన్నతికి తోడ్పడునట్టియు కుటుంబము భారతజాతీయ జీవనమునకు ప్రథమపునాది (Unit) గా చేయబడినది. అందువల్లనే ఖద్దరుకును గృహపరిశ్రమలకును

మనదేశములో స్త్రీస్వాతంత్ర్యము పాశ్చాత్యములో ప్రోత్సహించబడుచున్నది. అంతేకాని కమ్యూనిస్టు సోవియట్ రష్యాలోవలె భారతజాతీయ జీవనమునకు పునాది వ్యక్తి (Individual) కాదు. అందువల్ల భారతవర్షములో వివాహము మతధర్మమై యున్నది. భార్యా భర్తలసంబంధము పవిత్రము. ఎప్పుడు పడితే అప్పుడు త్రెంచు కొనవచ్చుకాదు. వారి సంతానమునకు వారసత్వహక్కు గలదు. సోవియటురష్యాలో వివాహము ఒక పురుషుని మధ్యను ఒక స్త్రీ మధ్యను కంట్రాక్టు అయియున్నది. ఎప్పుడుపడితే అప్పుడు ఏ కారణము చెప్పకుండగనే వారిలో నెవరైన కోరుకొనినయెడల ఆ కంట్రాక్టును రద్దుపరచుకొనవచ్చును. అది స్వేచ్ఛ అని వారనెదరు. సాంఘిక అరాజకమని మన మనెదము. వారికి పుట్టిన సంతానమునకు వారసత్వపు హక్కు లేదు. కావున అచట వివాహపు కంట్రాక్టుకూడ ప్రభుత్వ రిజిస్టరులో నమోదు చేయించుకొనకుండగనే స్త్రీ పురుషులు కలసి కాపురముచేసి పిల్లలను కనుటకూడ దోషముగా నెంచబడుటలేదు. ఇట్టి దానిని భారతవర్షము అంగీకరింపజాలదు. మనదేశములో గృహస్థాశ్రమములో కూడ భార్యా భర్త లిరువురును బ్రహ్మచర్యవిధులను నిర్వర్తించుచు ధర్మ సంస్థాపనా యజ్ఞములో భాగస్వాములై మంచిసంతానమును కని చక్కగా పెంచి దేశమున కిచ్చి కృతార్థులు కావలెను. సంతానము కొరకే భార్యతో సంభోగము చేయవలెను కాని ఆమెను పురుషుడు తన ఇంద్రియ లోలత్వమునకును తనివితీరని కామేచ్ఛను తీర్చుకొనుటకును పనిముట్టుగా చేసికొనరాదని బ్రహ్మచర్యవిధులను గృహస్థాశ్రమములో కూడ ఉపని

వత్తులు విధించినవి. అమృతముకొరకు సముద్రమథనము చేయుటలో ముందుగా హాలాహలము (ఘోరవిషము) పుట్టి లోకములను దహించుచుండెను. దేవతలు దానవులు అందరు ఆ హాలాహలమును మ్రింగి లోకములను రక్షించవలెనని శివుని ప్రార్థించిరి. శివుడు ఈ ధర్మ సంస్థాపనా కార్యము చేయుటకై యీ ఘోరవిషమును మ్రింగుదునా యని తన సగభాగమగు పార్వతియొక్క అనుమతిని అడిగెను. ఆమె ఇట్టి మహాయజ్ఞము నందు తనభర్త కీర్తిరూపమువచ్చినను సరేనని యెంచి ఆ విషమును మ్రింగి లోకములను రక్షించుట ధర్మమని ఆయనకు గట్టిగా ప్రోత్సాహమిచ్చినది. "మ్రింగెడువాడు విభుండని, మ్రింగెడిదియు గరళమనుచు, మేలని ప్రజకున్, మ్రింగుమనె సర్వమంగళ" అని పోతన్నగారు శ్రీమద్భాగవతములో వ్రాసినారు. ఆయన దానిని మ్రింగెను. ఈ విషము తన కడుపు లోనికి పోయినచో అక్కడ నున్న లోకములు కాలిపోవునని యెంచి దానిని తన కంఠమునందే యుంచుకొనెను. ఆయనకు గరళకంఠుడని పేరువచ్చినది. ఇంతకన్న భార్యా భర్తల ఆదర్శప్రాయమైన ధర్మసంస్థాపనకొరకు త్యాగము ఏమి యుండగలదు? సర్వమానవులకు త్యాగముయొక్క యుత్కృష్టతను తెలుపుటకు గాను ఈ కథ శ్రీమద్భాగవతముయొక్క అష్టమస్కంధమునందు చెప్పబడినది.

ఇంకొకటి యేమనగా తన మిగిలిన సగభాగమును ఒక భార్యను వివాహమాడి పూర్తిచేసికొని యుండగా ఒక పురుషుడు తనకొక భార్య యుండగా రెండవభార్యను తెచ్చుకొనుట [illegible] సంకేతమే. "ఒక పత్ని,

ఒకమాట, ఒక బాణము" అని త్యాగరాయలవారు స్తోత్రము చేసిన ఏకపత్నీవ్రతుడును, సత్యసంధుడును, మహా శూరుడును అగు శ్రీరామచంద్రమూర్తి భారతదేశమునకు పరమపూజ్యుడయిన ఆదర్శమూర్తి. కాని కొన్ని కఠిన పరిస్థితులలో ననగా విడిచివేయుట, క్రౌర్యము, వ్యభిచారము లను దుర్గుణములు కలుగుటవలన వివాహముయొక్క మత ధర్మము నాశనమైనపుడు మాత్రము, అందువలన బాధపడు చున్న పురుషునకైనను స్త్రీకైనను వివాహ విచ్ఛేదపు హక్కు కలుగజేయుచు శాసనము గావించుట సమంజసమై యున్నది. ఈ హక్కు ప్రాచీనభారతదేశములో నుండినటుల పరాశర స్మృతి చదివిన తెలియగలదు. దానిని తీసివేసి స్త్రీకి అన్యాయముచేసి, పురుషుడు తానుమాత్రము పెక్కుమంది భార్యలను వివాహమాడసాగెను. భార్య బ్రతికియుండగ పైకారణములచే న్యాయాధిపతివద్ద వివాహవిచ్ఛేదపు తీర్పు పొందనిది పురుషుడు రెండవభార్యను వివాహమాడు చెడు ఆచారమును నిషేధించుచు వెంటనే శాసనము గావింపబడవలెను. ఉపనిషత్తులకు చాలకాలమునకు స్త్రీ అస్వతంత్రురాలను సిద్ధాంతము స్వార్థపరులగు పురుషులచే వ్యాపింప చేయబడి స్త్రీలకుగల సమాన ప్రతిపత్తి చాలవరకు తగ్గినది. స్త్రీలకు వేదము చదువుటకు అధికారమును తీసివేసినారు. ఆస్తియందు గల హక్కులను చాలగ తగ్గించినారు. ఇపుడు మరల స్త్రీలకు పురుషులతో రాచకీయ సాంఘిక మత విషయము లందును ఆస్తిహక్కుల యందును సమాన ప్రతిపత్తి కలుగవలెను. అటుల కలుగజేయుటకు దేశములో ఉపనిషద్ధర్మముల వ్యాప

...ము ఎంతయో తోడ్పడగలదు. ఉపనిషత్తుల ప్రకారము స్త్రీలు పురుషులు కూడ జీవాత్మలే గనుక సమానులు. సమాన స్వాతంత్ర్యము గలవారు.

2. మాతృదేవో భవ; పితృదేవో భవ; ఆచార్యదేవో భవ; అతిథిదేవో భవ;

తైత్తిరీయ శిక్షా-ఏకాదశ 2

ఈ మంత్రములో తండ్రి కంటెను, ఆచార్యుని కంటెను, ముందుగా తల్లిని దేవతవలె పూజించి గౌరవించవలెనని చెప్పుచున్నారు.

3. (అ) సయ ఇచ్ఛేత్పుత్రోమే శుక్లోజాయేత, వేద మనుబ్రువీత సర్వమాయు రియాదితి, క్షీరౌదనం పాచయిత్వా సర్పిష్మన్త మశ్నీయాతామ్; ఈశ్వరౌ జనయితవై.

బృహదారణ్యక 6. 4-14.

ఎవరైతే తనకు అంగపుష్టియు పూర్ణాయువు కలిగినట్టియు మంచి పండితుడైనట్టియు కుమారుడు కావలెనని కోరునో అతను తన భార్యతో పాలతో వండిన అన్నములో మంచి నెయ్యి కలిపి భుజించవలెను. అటువంటి కుమారుడు వారికి కలుగును.

He, who wishes that his son should be born fair, a scholar, and attain a full term of life should have rice cooked in milk and he and his wife should eat it with clarified butter. Then they will be able to produce such a son.

(ఆ) అథ య ఇచ్ఛేద్దుహితా మే పండితా జాయేత సర్వమాయురియాదితి, తిలౌదనం పాచయిత్వా సర్పిష్మన్తమశ్నీయాతామ్; ఈశ్వరౌ జనయితవై.

బృహదారణ్యక 6-4-17.

అటులనే తనకు మంచిపండితురాలైనట్టియు సంపూర్ణ మగు ఆయుర్దాయము కలుగునట్టియు కూతురు కావలెనని కోరువాడు నువ్వులతో వండిన అన్నమును మంచి వెన్నను కలిపి తన భార్యతోసహా భుజించవలెను. అప్పుడు వారికట్టి కుమార్తె కలుగును.

He who wishes that a daughter should be born to him who would be a scholar and attain a full term of life should have rice cooked with seasamum and he and his wife should eat it with clarified butter. Then they would be able to produce such a daughter.

ఈ రెండు మంత్రములవల్ల అప్పటివారు పండితులగు కుమారులనేగాక పండితురాండ్రగు కుమార్తెలనుగూడ కన వలెనని ఎంత ఆతురత చూపుచుండిరో విదితమగుచున్నది. సంఘమునందు, గృహమునందు కుమారులకు కుమార్తెలకు సమానవిద్య, సమానగౌరవము కలిగియున్నవనుట నిర్వివాదాంశము.

4. గార్గి:—

ఈమె వచక్ను అను విద్వాంసుని కూతురు. బ్రహ్మ వాదిని. బ్రహ్మజ్ఞాని. అతిగొప్ప విద్వాంసురాలు. ఉపనిషత్తు లలో కెల్ల ముఖ్యమైనదని శ్రీ శంకరాచార్యులవారిచే ఎంచ బడిన బృహదారణ్యకోపనిషత్తులో చాల భాగము జనకమహా రాజుయొక్క దర్బారులో జరిగిన పండిత సమావేశములందు యాజ్ఞవల్క్యఋషి పరబ్రహ్మతత్త్వమును గూర్చి చేసిన వాదోపవాదములతో నిండియున్నది. జనకమహారాజు వెయ్యి గోవుల పందెము పెట్టెను. యాజ్ఞవల్క్యఋషి నోడించవలెనని అనేకమంది పండితులాసభలో అనేక ప్రశ్నలను వేసినను,

వాటి కన్నిటికి సరియైన జవాబులు ఆయన చెప్పి సభాపూజ్యుడయ్యెను. ఆ సమయముననే గార్గి కూడ లేచి కొన్ని ప్రశ్నలు యాజ్ఞవల్క్యుని వేసెను.

ఆమె ఇట్లుల చెప్పెను. "పూజ్యులగు పండితులారా! నేను యాజ్ఞవల్క్యుని రెండు ప్రశ్నలు అడుగబోవుచున్నాను. ఆయన వాటికి సరియైన జవాబులు చెప్పినచో, పరబ్రహ్మమును గూర్చి నిర్వచించుటలో మీ లెవరును ఆయనను ఓడించలేరు. అడుగుదునా" అనెను.

"ఓ గార్గీ! అడుగుము" అని సభికులు చెప్పిరి. ఆమె యాజ్ఞవల్క్యుని జూచి, యాజ్ఞవల్క్యా! నేను నిన్ను రెండు కఠినమైన ప్రశ్నలు అడిగెదను. వాటికి ప్రత్యుత్తర మిమ్ము" అనెను.

"అట్లనే అడుగుము, జవాబు చెప్పెదను" అని యాజ్ఞవల్క్యుడు బదులు చెప్పెను.

అందుమీద ఆమె కొన్ని చిక్కులైన కఠినమైన ప్రశ్నలను పరమాత్మ తత్వమును గూర్చి వేసెను.

వాటి కన్నింటికి యాజ్ఞవల్క్యుడు చక్కని జవాబు చెప్పెను.

అందుమీద ఆమె పండితులవంక జూచి "పూజ్యులగు బ్రహ్మజ్ఞానులారా! మీ రాయనకు (యాజ్ఞవల్క్యునకు) నమస్కారము చేసి వదలివేసినచో, మీ కన్నిటికి మంచిది. ఎప్పటికిని పరమాత్మ తత్త్వమును గూర్చి వాదించుటలో మీ లెవరును ఆయనను గెలువజాలరు" అని చెప్పెను. ఆమె అంతటితో మౌనము వహించెను.

బృహదారణ్యక 3-8-1 మొదలు 12 వరకుగల మంత్రములు.

యాజ్ఞవల్క్యుడు ఆసభలో గెలిచి వెయ్యిగోవుల బహుమానమును జనకమహారాజునుండి పొందెను.

5. మైత్రేయి—

యాజ్ఞవల్క్య ఋషియొక్క భార్య మైత్రేయి, గొప్ప విద్వాంసురాలు. పరబ్రహ్మతత్వమును గూర్చి బ్రహ్మజ్ఞానియు జీవన్ముక్తుడునగు తన భర్త (యాజ్ఞవల్క్యుని)తో చర్చలు సలుపుచుండెను.

బృహదారణ్యక, 4-5-1.

ఒక దినమున గృహస్థాశ్రమమును విడిచివేసి అడవులకు పోయి తపస్సు చేయవలెనని యాజ్ఞవల్క్యుడు సంకల్పించి, తన భార్యయైన మైత్రేయిని పిలిచి "నేనీ ఆశ్రమమును వదలివేసి, వానప్రస్థ - సన్యాస ఆశ్రమమును అవలంబించ దలచినాను. నాకు గల ఆస్తిని తీసికొనుము. నేను నీతో ఇదివరకు గల సంబంధమును వదలుకొనుచున్నాను." అని చెప్పెను. ఇందుమీద మైత్రేయి ధనముతో కూడిన ప్రపంచమంతయు నాకు లభించినను నాకేమి లాభము? అందువలన నాకు శాశ్వతానందము కలుగు మోక్షము లభించునా? అని అడిగెను. "నిజమే ధనమువలన ఎవరికిని పరమపదము లభించదు. నీవు కూడ అందరి ధనవంతులతోపాటు ప్రాపంచిక వస్తువులను బాగుగా కలిగియుందువు." అని ఆయన బదులు చెప్పెను. "అట్లైనచో నీ ఆస్తి నాకక్కరలేదు. నాకు శాశ్వత ఆనందము కలుగచేయుగల పరమపదమునకు మార్గము

చూపి పొందు." అని ఆమె చెప్పెను. "ప్రియురాలా! నీవు ఇదివరకే నాకత్యంత ప్రియురాలవు. ఇపుడు నీవు కోరినది నా కెంతో సంతోషమును కలుగజేసినది. అయితే శ్రద్ధగా కూర్చొనుము. నేను నీకు పరమాత్మను గూర్చి బోధించెదను. నేను నీకు చెప్పుచున్నదానిని నీవు జాగ్రత్తగా మననము చేయుము." అని ఆయన చెప్పెను. ఆమెను కూర్చొనబెట్టి ఆమెకు ఉత్కృష్టమైన బ్రహ్మజ్ఞానము నుపదేశించెను. ఆమె అనేక సందేహము లడిగెను. వాటి కన్నింటికిని తగిన ప్రత్యుత్తరము లిచ్చి ఆమెకు సందేహములను నివృత్తి చేసెను. ఆమెకు ఆయన చేసిన బోధలు బృహదారణ్యకోపనిషత్తు 4 అధ్యాయములోని 5 వ భాగమునందున్నవి. ఆమెకు సందేహములేని బ్రహ్మజ్ఞానమును కలుగచేసి ఆయన వనములకు తపస్సుకు వెళ్ళెను. ఆయన జీవన్ముక్తుడు. ఆమె కూడ జీవన్ముక్తురా లయ్యెను.

మైత్రేయికి యాజ్ఞవల్క్యుడు చేసిన ఉపదేశములకు శ్రీ శంకరాచార్యులవారు తమ ఉపనిషద్భాష్యమునందు చాల ప్రాముఖ్యము నిచ్చియున్నారు.

అనుబంధము 2

చాతుర్వర్ణ్యములు

బృహదారణ్యకోపనిషత్తు పుట్టునాటికి చాతుర్వర్ణ్యములు ఏర్పడినవి. అది జీవన్ముక్తుడైన జనకమహారాజు కాలము. మహాభారతమునందలి అరణ్యపర్వముయొక్క చతుర్థాశ్వాసములో చెప్పబడిన కసాయివృత్తివలన జీవించుచు, జీవన్ముక్తుడై, కౌశికుడను బ్రాహ్మణునికి బ్రహ్మజ్ఞానమును ఉపదేశము చేసిన, ధర్మవ్యాధుని కథ కూడ జనకమహారాజుయొక్క కాలమునకు, ఆయన రాజధానికి, సంబంధించినదే. బ్రహ్మజ్ఞానమునకు, జీవన్ముక్తికి, మోక్షమునకు, వర్ణములతో పనిలేదని ఆ కథవలన స్పష్టపడుచున్నది. అప్పుడు వర్ణములు కేవల వృత్తుల విభజనకు సంబంధించియుండెను. అన్నివృత్తులకు సమానగౌరవముండెను. అన్ని వృత్తులవల్లను సుఖముగా కుటుంబపోషణము జరుగుచుండెను. అనవసరమైన పోటీని తీసివేయుటకై వర్ణవిభజన ఏర్పరచబడి వంశపారంపర్యమైన వృత్తియొక్క అవలంబనము ప్రోత్సహించబడినది.

బృహదారణ్యకోపనిషత్తు 1. అధ్యాయమునందు 4వ బ్రాహ్మణములో వర్ణములను గూర్చి ఇట్లు చెప్పబడినది:—

“ప్రప్రథమమున ఇన్ని వర్ణములులేవు. అంతయు పర బ్రహ్మమయమే గనుక వారందరును బ్రాహ్మణులనియే పిలువబడిరి. పరబ్రహ్మమునకు పని జరుగుటకు ఇది సరిగా కన

పడక, తనలో నుండియే క్షత్రియత్వమును సృష్టించెను. దేవతలలో అగ్ని బ్రాహ్మణుడుగనే యున్నాడు. దేవతలలో ఇంద్రుడు, వరుణుడు, చంద్రుడు, రుద్రుడు, పర్జన్యుడు, యముడు, మృత్యువు, ఈశాన, వీరు క్షత్రియులుగ నేర్పడిరి. మానవులలో కూడ క్షత్రియులకన్న ఎవరును అధికులు లేరు. రాజసూయ యాగములో క్షత్రియుని, పైన కూర్చొనబెట్టి తాను క్రింద కూర్చొని, బ్రాహ్మణుడు క్షత్రియుని పూజించును. కాని బ్రాహ్మణుని క్షత్రియుడు అగౌరవముగ చూడరాదు.

ఇంతటితో పరబ్రహ్మమునకు తృప్తికలుగలేదు. అంతట తనలో నుండియే వైశ్యుని సృష్టించెను. వసువులు, రుద్రులు, ఆదిత్యులు, విశ్వేదేవతలు, మరుత్తులు దేవతలలో వైశ్యులు ద్రవ్యమును సంపాదించుటయే పనిగా గలవారు కావలసివచ్చినందున మానవులలో కూడ వైశ్యులేర్పడిరి.

ఇంతటితోను పనిపూర్తిగాక పరబ్రహ్మము తనలో నుండియే శూద్రులను సృష్టించెను. పూషాను అని శూద్రునకు పేరు. అందరిని పోషించుభూమి (ధరిత్రి) పూషాను అయియున్నది. పూషానులనగ అందరిని పోషించువారని అర్థము.

ఈ విధముగా పరబ్రహ్మయే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగువర్ణము లాయెను. ఇదియు చాలక పరబ్రహ్మము సర్వోత్కృష్టమైన దగు ధర్మమును సృష్టించెను. ధర్మమువల్ల ప్రజలనుపాలించుచు క్షత్రియుడనబడుచున్నాడు. ధర్మముకన్న ఎక్కువదైన దేమియు లేదు. ధర్మముద్వారా బలహీనుడు బలవంతుని జయించగలడు. ధర్మమే సత్యము.”

బృహదారణ్యక. అ 1. బ్రా 4. మంత్రములు 11 నుండి 15 వరకు.

ఇందువలన వృత్తి విభజనకై బృహదారణ్యక ఉపనిషత్తు నాటికి చాతుర్వర్ణ్యము ఏర్పడెనని తెలియగలదు. అన్నియు పరబ్రహ్మముయొక్క భాగములగుటచే ఎక్కువ తక్కువ భావములు మాత్రము లేకుండెను. వేదము చదువుటకేగాక యితరులకు వేదమును చెప్పుటకును బ్రహ్మచర్యాశ్రమ శిక్షావిధానమును పొందుటకును బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులతోపాటు శూద్రులకు కూడ సమాన అధికారముండెనని పైన ౬ వ పాఠము న ౬ వ మంత్రము క్రింద వ్రాసిన వరాలో చూపి యుంటిని. చాతుర్వర్ణ్యములు గుణకర్మలవల్లనే ఏర్పడినవి కాని పుట్టుకవల్ల కావని, తరువాత చాలకాలమునకు వచ్చిన భగవద్గీతలో కూడ చెప్పబడి యున్నది. “జాతి (పుట్టుక) మాత్రంబున పురుషునికి వర్ణంబు నిర్దేశింపంబనిలేదు. శమ దమాది వర్ణలక్షణ వ్యవహారంబుల గనవలెను” అని శ్రీమద్భాగవత సప్తమస్కంధములో నారదుడు ధర్మరాజునకు చెప్పినటుల గలదు. కాని అటుపిమ్మట గతించిన వేలసంవత్సరములలో అప్పటి సాంఘిక,ఆర్థిక,వృత్తి కట్టుబాట్లు శిథిలములై పోయినవి. పరదేశములనుండి పారిశ్రామిక సరకులు దిగి అన్ని స్వదేశ వృత్తులను నశింపజేసిన కాలములో ఏ వృత్తి వల్లను కడుపునిండ భోజనము దొరుకుటలేదు. వర్ణవివక్షత కేవలము పుట్టుకను బట్టి ఎంచుకొన బడుచున్నది. ఎక్కువ తక్కువల భావము, అహంకారములు పెరిగినవి. స్త్రీలు శూద్రులు వేదము చదువకూడదన్నారు, కానిద్విజులలోకూడ నెవరును చదువుటలేదు. వేదము చదవని ద్విజులు శూద్రులగుదురని మనుస్మృతిలో వ్రాయబడినది. గావున అందరును శూద్రులేయైనారు.

కాని పుట్టుకవల్ల మాత్రము ద్విజులు ఎక్కువవారమని అనుకొనుచున్నారు. ఇది అక్రమము. వర్ణవ్యవస్థలో అరాజకము కలిగినది. ఇంతేగాక వర్ణములు అనేక విధములుగ నందలకు వందలుగ చీలినవి. దేశమునకెట్టి లాభము కలుగ చేయకపోగ మిగుల అరిష్టదాయకములుగ నున్నవి. వీటినన్నిటిని ఐక్యపరచి గుణకర్మ విభాగమును బట్టి మరల చాతుర్వర్ణములుగ సంఘమును విభజించుట దుస్సాధ్యమైనపని. మన దేశములో వర్ణములను నమ్మని నూతన మతములు, సంస్కరణ మతములు అనేకము వచ్చినవి. మనమందరము మానవసమానత్వమును, ప్రజాపాలనను రాజకీయముగను ఆర్థికముగను కోరుచున్నాము. వంశపారంపర్యముగ ఒకే వృత్తిని అవలంబించవలెనని ఎవరిని నిర్బంధించజాలము. నవీన ప్రపంచ పరిస్థితులలో వృత్తులయొక్క ఆర్థిక విలువలు పాతకాలమునుండి నేడు పూర్తిగా మారినవి. కావున వర్ణవిభక్తతను వెంటనే పూర్తిగ దీసివేయుటకంటె మార్గాంతరము లేదు. వర్ణభేదములు పోయినంత మాత్రమున ఆశ్రమములు పోగూడదు. వర్ణములు కేవలము సాంఘికమైనవి. వృత్తులకు సంబంధించినవి. ఆశ్రమములట్టుల గాక ఆధ్యాత్మిక జీవనమునకు సంబంధించి శాశ్వతముగు విలువగలవి. సర్వవర్ణముల వారును ఆశ్రమధర్మములను అనుష్ఠించుటవలన చాల లాభము కలుగగలదు. వాటిని నిలువబెట్టుట చాల అవసరము. సర్వ వర్ణముల వారి ధర్మములు శ్రీమహాభాగవతము సప్తమస్కంధములో చెప్పబడిన దానిని పై క పారము నె రే ప మంత్రము క్రింద వ్రాసిన పద్యాలలో ఉదహరించితిమి. వాటిని అందరును శ్రద్ధగా అనుష్ఠించుట ముఖ్యమైయున్నది.

"మానవుడు తన సహజ స్వభావమును, తన ప్రకృతిని అనగా తనజాతిని కార్యరూపమున కనపర్చుటకే, ప్రథమమున జాతి పుట్టెను. ఆ విధమున కొన్ని వేల సంవత్సరము లుండెను. నవీన గ్రంథములలో కూడ జాతులమధ్య భోజన ప్రతిభోజనములు నిషేధింప బడలేదు. ప్రాతగ్రంథములలో వేటిలో గూడ అంతర్జాతీయ వివాహములు నిషేధింపబడి యుండలేదు. వర్ణవ్యవస్థ చాలగ నుపయోగపడినది. కాని ప్రస్తుతపు కుల భేదములు నిజమైన వర్ణవ్యవస్థకావు. నిజమైన వర్ణవ్యవస్థ పోయి ఉత్తమకులములు, తక్కువ కులములు అని అహంకార పూరితమైన భేదములు కలుగుటవలన భరతవర్షము పతనమైనది. ఈ కులభేదములను కొట్టివేయుడు. పూర్వపు జాతియొక్క పద్ధతిని అనగా వ్యక్తులయొక్క సహజమైన వ్యక్తిత్వమును పునరుద్ధరించుడు'' అని శ్రీ వివేకానందస్వామివారు భరతవర్షములో పనిచేయు మార్గము, అను ఉపన్యాసములో (A plan of Work for India) చెప్పి యున్నారు.

ఉపనిషత్తులు చాతుర్వర్ణ్యములనుగూర్చి మాత్రమే చెప్పినవిగాని పంచమ వర్ణమున్నట్టుల నెచ్చటను చెప్పియుండ దు. పిమ్మట అనేక శతాబ్దములకు హిందుదేశములో పంచమ వర్ణ మనునది యేర్పడి వారిని అంటరానివారిగా నెంచి దూరముగానుంచు చెడు ఆచారము నేర్పడినది. అంటరాని తనమును పోగొట్టవలెనని బుద్ధభగవానుడును శ్రీ రామానుజుల వారును ప్రయత్నము చేసియుండిరి. శ్రీ స్వామిదయానంద సరస్వతి, శ్రీ రాజారామమోహనరాయలు కూడ ప్రయత్నించిరి. శ్రీ వివేకానందస్వాములవారు అస్పృశ్యతాపిశాచ

మును బహు కఠినముగా ఖండించియున్నారు. మహాత్మాగాంధి అస్పృశ్యతను రూపుమాపుటకు సర్వప్రయత్నములను చేయుచున్నారు. ఆయన వలెనే నితర భారతీయనాయకులు కూడ తమ రాజకీయ కార్యక్రమములో అస్పృశ్యతా నివారణము నొక భాగముగ చేర్చుకొనియున్నారు. ఈ దురాచారము అతిత్వరితముగనే హిందూదేశమునుండి పూర్తిగ తొలగిపోగల సూచనలు కన్పట్టుచున్నవి. దానిని తక్షణము రూపుమాపుట ప్రతిభారతీయుని కర్తవ్యమై యున్నది.

"మన ప్రార్థనలలో ప్రతిదినము భగవంతుడు మన అందరియొక్క తండ్రియని అంగీకరించు మన జీవితము యొక్క ప్రవర్తనములో ప్రతి మానవుని మన సోదరునిగ భావించనిచో నేమిలాభము? భరతవర్షమా! నీవ్యక్తిత్వమును కోల్పోయి ఇతరులను నీచముగా అనుకరించుట వలనను ఇతరుల మీద ఆధారపడుట వలనను, మరల నాగరికత యొక్కయు గొప్పదనము యొక్కయు ఉన్నతమైన శిఖరములను ఎక్కలేవు. ఓ భారతీయుడా! నీ స్త్రీత్వముయొక్క ఆదర్శములు సీతా సావిత్రి దమయంతులై యున్నారని మరువకుము. నీవు పూజసేయు భగవంతుడు అష్టైశ్వర్యము లుండియు వాటినన్నిటిని త్యజించి బూడిద పూసికొనిన త్యాగులలోకెల్ల త్యాగియు ఉమాసాధువునగు పరమశివుడని మరచిపోకుము. నీ వివాహము, నీ ధనము, నీ ప్రాణము, నీయొక్క యింద్రియలోలత్వమును తృప్తిపరచుట కొరకును నీ స్వంతసుఖము కొరకును కాదని మరచిపోకుము. పరమాత్మయొక్క యజ్ఞవాటికయందు ఒక సమిథగా త్యాగము చేయుటకే నీవు

పుట్టినావని మరచిపోకుము. తక్కువ జాతులని యెంచబడు వారు, అజ్ఞానులైనవారు, పేదవారు, నిరక్షరకుక్షులు, చెప్పులు కుట్టువారు, పాకీవారు, నీయొక్క రక్తములో రక్తము, నీమాంసములో మాంసము, నీకు సోదరులని మరచిపోకుము. ధీరుడా! ధైర్యము నవలంబింపుము. నీవు భారతీయుడవని గర్వపడుము. నేను భారతీయుడను, ప్రతి భారతీయుడు నా సోదరుడు అని గర్వముతో ప్రకటించుము. అజ్ఞానుడైన భారతీయుడు, పేదవాడైన భారతీయుడు, చింపిరిగుడ్డలలో నున్న భారతీయుడు, బ్రాహ్మణ భారతీయుడు, పంచముడగు భారతీయుడు నా సోదరుడు అని చెప్పుము" అని శ్రీ స్వామి వివేకానందులవారు (Modern India) నవీన భరత వర్షమను వ్యాసములో నుద్బోధన చేసియున్నారు. హిందువులు ముసల్మానులు క్రైస్తవులు పారసీలు సిక్కులు అందరును నా సోదరులని చెప్పుము.

ఓం తత్సత్.